




తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త








epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం
: fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 278 పేజీలు : 10+4 వెల : 6.50







సోమవారం కేదార్‌నాథ్‌లోని శంకరాచార్యుని మహా విగ్రహం వద్ద అభివాదం చేస్తున్న రాహుల్

# రేవంత్, సంజయ్, ఎర్రబెల్లి నామినేషన్లు

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నిర్వహించారు. బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. మంత్రి స్వగ్రామం వేల్పూర్‌లోని పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం భీంగల్ ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందించారు. బోధన్ నియోజకవర్గం నుంచి బీజెపి అభ్యర్థి వడ్డి మోహన్‌రెడ్డి రెండు సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆర్మూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మేక గంగాధర్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఎస్పీ అభ్యర్థిగా శేఖర్ నాయక్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించక పోయినప్పటికీ... తనకే టికెట్ వస్తుందని బాలరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా అలిగే ప్రవీణ్ నామినేషన్ దాఖలు చేశారు. మంథని నుంచి బీజెపి అభ్యర్థిగా చందుపట్ల సునీల్‌రెడ్డి నామినేషన్ వేశారు. భద్రాచలం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా తెల్లం వెంకట్రావ్ ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.



కొడంగల్‌లో నామినేషన్ వేస్తున్న రేవంత్

హైదరాబాద్ యాకత్‌పురా అసెంబ్లీ స్థానం నుంచి ఎంఐఎం అభ్యర్థిగా జాఫర్ హుస్సేన్ మెహ్రాజ్... సైదాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. కార్వాన్ నియోజకవర్గం నుంచి ఎంఐఎం అభ్యర్థిగా... సిట్టింగ్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ నామినేషన్ వేశారు. టోలిచౌకి వద్ద ఉన్న దర్గాలో ప్రార్థనల అనంతరం పార్టీ కార్యకర్తలతో భారీ ర్యాలీగా వచ్చి లంగర్‌హౌజ్ రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తరఫున ఆయన సతీమణి ముకుందమ్మ నామినేషన్ వేశారు. ఇదిలా ఉండగా మూడో రోజు నామినేషన్ల పర్వం జోరుగా కొనసాగింది. ఈ మేరకు సోమవారం(6వ తేదీ) 211 మంది నామినేషన్లు దాఖలు చేశారు. 5న నామినేషన్లు స్వీకరించలేదు. 4వ తేదీన 140 నామినేషన్లు దాఖలయ్యాయి. 3వ తేదీన 100 నామినేషన్లు దాఖలయ్యాయి. దీంతో ఇప్పటి వరకు 451 నామినేషన్లు దాఖలయ్యాయి.

## వారం - వర్జ్యం

తేది: 07-11-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
దశమి పూర్తి, మఖ సా.4.23
వ.రా.1.22-3.10, దు.ఉ.8.25-9.11
2) రా.10.35-11.26
శుభసమయం ఉ.7.30-8.10
స్వాతి కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ప్రభుత్వపరమైన పనులు సానుకూల పడతాయి. మీ ప్రతిభా పాటవాలు వెలుగు చూస్తాయి.

**వృషభం:** ఆర్థిక మార్గాలు మెరుగ్గా ఉంటాయి. రాజకీయపరమైన చర్చలు సాగిస్తారు. క్రయవిక్రయాలు.

**మిథునం:** గతంలో ఆత్మీయులతో ఏర్పడినటువంటి తగాదాలు నేడు సమసిపోతాయి.

**కర్కాటకం:** విలువైన ఆస్తుల భద్రత విషయమై విశేషమైన జాగ్రత్తలు పాటించాలి.

**సింహం:** ఉన్నత స్థానంలోని వారు మీ నుండి సలహాలను స్వీకరిస్తారు. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది.

**కన్య:** వ్యాపారస్తులకు అనుకూలం. ఆర్థిక విషయ వ్యవహారాల్లో తగు జాగ్రత్తలు అవసరం.

**తుల:** వృత్తి, ఉద్యోగాల పరంగా ఉపకరించే సంఘటనలు చోటు చేసుకుంటాయి.

**వృశ్చికం:** రహస్య సంప్రదింపులు జరుపుతారు. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిచ్చి లాభపడతారు.

**ధనుస్సు:** చాలా వరకు మీ ఆందోళనకు అనుగుణంగానే నేడు కాలం గడుస్తుంది. ధనలాభం.

**మకరం:** మీ మాటల చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకోగలుగుతారు. సందర్భోచితంగా వ్యవహరిస్తారు.

**కుంభం:** ఉల్లాసభరితంగా కాలం గడుపుతారు. కారణంలేని చికాకులు చోటు చేసుకుంటాయి.

**మీనం:** వాహనం కొనుగోలు చేసే సూచనలు గోచరిస్తున్నాయి. ఆత్మీయ వర్గానికి సహాయపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కాంగ్రెస్‌ను విసిరేద్దాం

జోగులాంబ గద్వాల నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన సభలో మాట్లాడుతూ పాలమూరు జిల్లా అంటే గతంలో పాలుగారిన జిల్లా అని, సమైక్య రాష్ట్రంలో ఈ జిల్లాను అధోగతి పట్టించారని పాలమూరును నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీ అని ఫైర్ అయ్యారు. సీఎంలు దత్తత తీసుకున్నా పాలమూరు గతి మారలేదని, వలసల ఏడ్పు వలసపోయి చాలా బాధలు అనుభవించామని గుర్తు చేశారు. మరి ఆనాడు ఏ పార్టీ అయినా పట్టించుకున్నదా..ఇక్కడ గంజి కేంద్రాలు, అంబలి కేంద్రాలు పెట్టించే గతి పట్టించింది ఏ పార్టో ఆలోచించాలని సీఎం ప్రజలను కోరారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టి, 50ఏండ్ల గోస పెట్టిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. తెలంగాణను ఆంధ్రప్రదేశ్‌లో కలిపి సమైక్య పాలకులు, మన ప్రాజెక్టులను రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బచావత్ ట్రిబ్యునల్ 1974లో నది నీళ్ల పంపిణీ చేస్తే ఆనాడు తెలంగాణ ప్రాంత మంత్రులు పాలమూరుకు నీళ్లిస్తా అని ఒక్క మాట మాట్లాడలేదన్నారు. బచావత్ ట్రిబ్యునల్ రిఫర్ చేసినా పాలమూరుకు గత పాలకవర్గాలు ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మాణానికి ముందుకు రాలేదన్నారు.

ఈ ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌లో కలువకపోతే బాగుపడుతుండే అని, ఈ ప్రాంతం నుంచి కొరెడు నీళ్లు కావాలని కూడా ఎవరు అడుగుతలేరని మాకే బాధ అయితుండని, 17టీఎంసీలతో జూరాల ప్రాజెక్టుకు మంజూరు చేసింది. దాన్ని కూడా గత పాలకులు కట్టలే ముట్టలే అని దుయ్యబట్టారు. తర్వాత తెలంగాణ బిడ్డ అంజయ్య ముఖ్యమంత్రి అయ్యాక శంకుస్థాపన చేస్తే ప్రాజుక్టుకు అడుగులు పడ్డాయన్నారు. కర్ణాటకు చెల్లించాల్సిన నష్టపరిహారం డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేయడంతో 9టీఎంసీలకే పరిమితం అయ్యిందన్నారు. 2001లో గులాబీ జెండా ఎగిరేవరకు ప్రాజెక్టుకు పూర్తి కాలేదని, జూరాల నుంచి రైతులకు నీళ్లివ్వలేదన్నారు.

గద్వాల చరిత్ర చాలా గొప్పదన్నారు. కృష్ణా, తుంగభద్ర నదుల నడుమ ఉన్న నడిగడ్డ ప్రాంతాన్ని కరువు సీమగా ఆగం చేసిన పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. ఆర్డీఎస్ కాలువను ఆగం చేసింది ఎవరో, ఉమ్మడి రాష్ట్రంలో ఇక్కడి మంత్రులు ఎలా పని చేశారో ప్రజలకు తెలుసన్నారు. గద్వాలను గబ్బు పట్టించిన గబ్బు నాయళ్లు ఎవరో ప్రజలకు తెలుసని అదికాంగ్రెస్ నాయకులే అని పేర్కొన్నారు. వాల్మీకి బోయలు మన వద్ద అధికంగా ఉంటారని, ఆంధ్రాలో వాల్మీకి బోయలు ఎస్సీ జాబితాలో ఉంటే మన వద్ద మాత్రం బీసీలుగా ఉంటున్నారని చెప్పారు. వాల్మీకీలను మన వద్ద బీసీలో చేర్చింది కాంగ్రెస్ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి అని గుర్తు చేశారు. వాల్మీకి బోయలను ఎస్సీల్లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మాణం చేస్తే మోడీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. 2004లో తెలంగాణ ఇస్తామని చెప్పి పొత్తు పెట్టుకొని మళ్లీ కాంగ్రెస్ ధోకా చేసిందన్నారు. వైఎస్ రాజశేఖర్ ఎట్లా చేప్తే అట్లా ఆటాడారు ఆ నాడు..కానీ కేసీఆర్ మొండి పట్టుతో కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చేడో ఏదో తేలాలని నిర్ణయించుకొని ఆమరణ దీక్ష చేపడితే 14ఏండ్ల పోరాటం అనంతరం వందలాది విద్యార్థుల ప్రాణత్యాగం వల్ల తెలంగాణ వచ్చిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఏం మార్పు జరిగిందో ప్రజలకంతా తెలుసన్నారు. గతంలో పాలమూరు ఎంట్లుండే ఇప్పుడు ఎట్లుందో ప్రజలు గమనించాలన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను ఈ జిల్లా మంత్రులు లక్ష్మారెడ్డి, నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ పట్టుబట్టి రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చారన్నారు. నెట్టెంపాడు, భీమా, కేఎల్ఐ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి సాగునీరందించామన్నారు. కోయిల్‌సాగర్ కూడా పట్టుబట్టి ఎమ్మెల్యే ఆల పూర్తి చేయించాడని చెప్పారు. తక్కువ భూములు ముంపునకు గురయ్యేలా, ఎక్కువ నీళ్లు ఉండేలా కర్వెన ప్రాజెక్టును డిజైన్ చేశామని చెప్పారు. కొన్ని నెలల్లోనే కర్వెన ప్రాజెక్టు పూర్తి 70వేల ఎకరాలకు నీళ్లొస్తాయన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో లక్షా 50వేల ఎకరాలకు సాగునీరందిస్తామన్నారు.

కులం పిచ్చితో ఒకడు, మతం పిచ్చితో ఒకడు తిరుగుతున్నారని ఓట్ల కోసం వచ్చే వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు 3గంటల కరెంటు చాలనడం ఎంతవరకు సమంజసం ప్రజలే ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామంటున్నారని, నేడు ధరణి వల్లే రైతుబంధు డబ్బులు, పంట అమ్మిన డబ్బులు నేరుగా రైతుల ఖాతాల్లోనే పడుతున్నాయన్నారు. అలాంటి ధరణి తీసేస్తామంటున్న కాంగ్రెస్ దద్దమ్మలకు ప్రజలే గుణపాఠం చెప్పాలన్నారు. అభ్యర్థుల గుణగణాలను చూడాలని, పార్టీ గత చరిత్ర, భవిష్యత్తును చూసి ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.



జీతాల పెంపు కోసం బీహార్ అసెంబ్లీ ఎదుట సోమవారం ధర్నా చేస్తున్న హెల్త్ వర్కర్లు

# విజయశాంతి చేరికకు కాంగ్రెస్ గ్రీన్‌సిగ్నల్!

లక్ష్యంతో పార్టీ నేతలు పార్టీని గెలిపించుకునేందుకు ఎన్నడూ లేని విధంగా ఐక్యంగా ముందుకు సాగుతున్నారు. స్టార్ క్యాంపెయినర్లుగా పార్టీ ముఖ్య నేతలతో పాటు సినీ రంగానికి చెందిన నటీనటులను ప్రచార బరిలోకి దింపేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆ దిశగా పార్లమెంటు మాజీ సభ్యురాలు, బీజేపీ నాయకురాలు విజయశాంతిని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకు వచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించినట్లు సమాచారం. గడచిన కొద్ది రోజులుగా బీజేపీ రాష్ట్ర నాయకత్వం పట్ల అసంతృప్తితో ఉన్న విజయశాంతితో కాంగ్రెస్ రాష్ట్ర నేతలు జరిపిన చర్చలు ఫలించాయి. ఆమె చేరికకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. బేషరతుగానే ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఒకటి రెండు రోజుల్లో ఆమె ఢిల్లీలో రాహుల్ గాంధీ లేదా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరతానని పార్టీ వర్గాలు తెలిపాయి. ఆమె బేషరతుగానే పార్టీలో చేరతానని చెప్పినప్పటికీ మెదక్ పార్లమెంటు బరి నుంచి ఆమెను పోటీ చేయించాలని అధిష్టానం ఉంది. ఆమె కాంగ్రెస్‌లో చేరతారని సమాచారం ఉన్నందుకే బీజేపీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఆమె పేరు చేర్చలేదని సమాచారం. ఆమెతో పాటు మరో సినీ నటి దివ్యవాణి కూడా కాంగ్రెస్‌లోకి తీసుకు రావాలన్న ఆలోచనలో టీ పీసీసీ ఉంది. ఇప్పటికే ఆమెతో పలు దఫాలు చర్చించినట్లు తెలిసింది. కమ్మ సామాజిక వర్గానికి చెందిన దివ్యవాణి క్రైస్తవ మత బోధకురాలుగా కూడా ఉన్నారు. 2019లో టీడీపీలో చేరిన ఆమె 2020 వరకు ఆ పార్టీలో అధికార ప్రతినిధిగా కొనసాగారు. తన దైన శైలిలో వైసీపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఆ తరువాత ఆ పార్టీ నేతలతో విభేదించి రాజీనామా చేశారు. ఇదే అదనుగా మంచి వక్త అయిన దివ్యవాణిని కాంగ్రెస్‌లో చేర్చుకుంటే బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతారని కాంగ్రెస్ భావిస్తోంది. విజయశాంతి,దివ్యవాణి చేరికతో కాంగ్రెస్ పార్టీ విజయానికి గ్లామర్ టచ్ తోడవుతుందని భావిస్తున్నారు.

# ప్రాజెక్టును కాంట్రాక్టర్‌కు అమ్మేసిన కెసిఆర్

కళ్యాణలక్ష్మి, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, పరిశ్రమల ఇంటెన్సీవ్ వంటి అన్నింటిలో లంచాలకు తెగబడుతున్నారు. దళితబంధు కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు 30 శాతం కమిషన్ తింటున్నట్లు ముఖ్యమంత్రే స్వయంగా అంగీకరించిన విషయం మీడియాలో వచ్చిందన్నారు.

రైతులను రాజు చేస్తానని రైతులను మోసం చేశారని, పంటలకు గిట్టుబాటు ధర, పంటలకు నష్టపరిహారం, రుణమాఫీ, 24గంటల విద్యుత్ అన్నింటిలో మోసం చేశారన్నారు. నీటి పారుదల రంగంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామి హామి ఇచ్చి, ఇంత వరకు కొత్త ఆయకట్టుకు నీరు అందించలేదన్నారు. జూరాల, పాకాల ఎత్తిపోతల పథకాలను ఇంత వరకు చేపట్టలేదన్నారు. దళితులకుమూడు ఎకరాల భూమి ఊసేలదన్నారు. బిసిల సమగ్ర అభివృద్ధి కోసం రూ.25వేల కోట్లు ఖర్చుచేస్తామని, బిసి కార్పోరేషన్ అని చెప్పి మోసం చేశాడరన్నారు.

విద్యారంగంలో అదే పరిస్థితి ఉందన్నారు. కేజీ నుంచి పిజి వరకు ఉచిత నిర్భంద విద్యను అమలు చేస్తామని ఉద్యమ సమయంలో, ఎన్నికల మేనిఫెస్టోలో ఈ ప్రస్తావన ప్రధానంగా చూపెట్టిన హామి నెరవేర్చలేదన్నారు. వైద్యరంగంలో హామీలు బుట్టదాఖలు అయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ప్రవేటపెట్టిన రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేకుండా రూ.10లక్షల రుణాలు ఇస్తామని చెప్పి మోసం చేశాడన్నారు. ఇంటికో ఉద్యోగం అంటూ నిరుద్యోగులను మోసం చేశాడన్నారు. ఉద్యోగులకు నెల మొదట రోజున జీతాలు ఇవ్వడంలేదన్నారు. జీతాలు ఏ రోజున వస్తాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. సింగరేణి, ఎన్ఆర్‌లను మోసం చేశాడన్నారు. పారిశ్రామిక రంగం, పర్యాటక రంగం అదే పరిస్థితి ఉందన్నారు. మహిళలు, బాలికలపై అత్యాచారాలు పెరిగాయన్నారు. మత్తు పదార్థాలు వాడకం పెరగడం వల్లే నెరాలు పెరిగాయన్నారు. పరిపాలనలో ఎన్నో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. ఉద్యమ ద్రోహులకు మంత్రులు, ఇతర కీలక పదవులిచ్చి ఉద్యమకారులను రోడ్డున పడేశారన్నారు.

# అజారుద్దీన్‌కు ఊరట

## మల్కాజ్‌గిరి కోర్టులో ముందస్తు బెయిల్

**హైదరాబాద్, నవంబర్ 6,ప్రభాతవార్త:** కాంగ్రెస్ నేత, హెచ్‌సిఏ అధ్యక్షులు అజారుద్దీన్‌కు మల్కా జ్‌గిరి కోర్టులో ఊరట లభించింది. హైదరాబాద్ లోని ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో అజారుద్దీన్‌పై నమో దైన కేసులో కోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. హెచ్‌సిఏ అధ్యక్షులుగా ఉన్నసమయంలో కోట్ల రూపాయలు నిధులు దోచుకున్నారని పిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈకేసులో ముందస్తు బెయిల్ కోసం మల్కాజ్‌గిరి కోర్టుని ఆశ్రయించారు. దీనిపై సోమవారం నాడు సుదీర్ఘ విచారణ జరిపిన కోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చిం ది. 41 సీఆర్పీసీ నోటీసులు ఇచ్చి అజారుద్దీన్‌ను విచారించాలని అదేశించింది. పోలీసుల విచారణకు సహకరించాలని అజారుద్దీన్‌కు సూచించింది. కాగా ప్రస్తుతం జుబ్లీహిల్స్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అజారుద్దీన్ ఉన్నాడు. వాస్తవానికి బెయిల్ రాకపోతే పరిస్థితి వేరేలా ఉండేదని నిపుణులు చెబుతు న్నారు.

# ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్‌లో కొనసాగుతున్న ఫ్లాగ్ మార్చ్

**హైదరాబాద్, నవంబర్ 6, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో నగరంలోని పలుచోట్ల కేంద్ర బలగాలతో కలిసి ఆయా ప్రాంతాల పోలీ సులు సోమవారం నాడు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. దక్షిణ, దక్షిణ, పశ్చిమ, మధ్య మండలాలలో ఈ ఫ్లాగ్ మార్చ్ జరిగింది. నారాయణగూడ, పాతబస్తీలోని బండ్ల గూడతో పాటు గుడిమల్కాపూంలో పదుల సంఖ్యలో పోలీసులు ఆయుధాలు ధరించి ఆయా ప్రాంతాలలో గల బస్తీల గుండా నడుచుకుంటూ వెళ్లి ప్రజలకు భరోసా కలి ్పంచారు. ఇదే సమయంలో ఆయా జోన్ల డిసిపిలు, ఇతర అధికారులు ప్రజలతో మాట్లాడి శాంతి భద్రతల గురించి, ఇతర సమస్యల గురించి కొద్దిసేపు అడిగి తెలుసుకు న్నారు. పోలీసులు పెద్ద సంఖ్యలో ఆయుధాలు ధరించి బస్తీలలో తిరగడంతో ఆయా ప్రాంతాల ప్రజలు ఆసక్తిగా గమనించారు.

# సిఎం రేసులో సంజయ్

## -బిజెపి సీనియర్ నేత మురళీధర్‌రావు

**హైదరాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త:** బిజెపి సీనియర్ నేత మురళీధర్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బిజెపి మాజీ అధ్యక్షులు బండి సంజయ్‌ను కావాలని తప్పించారన్నారు. బండి సంజయ్ సిఎం రేసులో ఉన్నారని అందుకే ఆయనున్న అధ్యక్ష పదవి నుంచి తప్పించారని అన్నారు.సిఎంరేసులో కిషన్‌రెడ్డి లేరని అందుకేఅధ్యక్షబాధ్యతలు ఇచ్చారన్నారు. తెలంగాణలోబిజెపి అధికారంలోకి రాబోతుందనిఅన్నారు. బిజెపిలోకి మళ్లీ రాజగోపాల్‌రెడ్డి రావొచ్చునంటూవ్యాఖ్యలు చేశారు.

# ప్రచార వాహనాల స్వాధీనంపై ఇసికి కాంగ్రెస్ ఫిర్యాదు

**హైదరాబాద్, నవంబర్6,ప్రభాతవార్త:** పోలీసులు దౌర్జన్యంగా గాంధీభవన్‌లోకి చొచ్చుకొచ్చి కాంగ్రెస్ ప్రచార వాహనాలను ప్రచారసామాగ్రిని అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని తెలంగాణ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్‌కు టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. సోమవారం ఆయన తెలంగాణ చీఫ్ ఎన్నికల ఆఫీసర్ వికాస్‌రాజును కలిసి వినతి పత్రం అందించారు. గాంధీభవన్ ఆవరణలో నిలిపి ఉంచిన మూడు అంబాసిడర్ కార్లు, పలురకాల ప్రచార సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని వివరించారు. పోలీసు అధికారుల దురుసు ప్రవర్తనపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# నేడు చంద్రబాబు కంటికి ఆపరేషన్

## ఎఐజి ఆసుపత్రిల వైద్య పరీక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్6:** తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు మరోసారి ఏఐజి ఆసుపత్రికి వైద్య పరీక్షల నిమిత్తం వెళ్లారు. ఆసుపత్రి వైద్యులు సోమవారం మరోసారి ఆయనకు పలు రకాల వైద్య పరీక్షలు చేశారు. అంతేగాక చర్మ సంబంధిత సమస్యలకు కూడా చికిత్స అందించినట్లు సమాచారం. తాజాగా రెండు రోజులు ఏఐజి ఆసుపత్రిలో చంద్రబాబుకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇంకా ఎల్వీప్రసాద్ ఆసుపత్రిలో కంటికి పరీక్షలు కూడా చేయించుకున్నారు. మంగళవారం ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రిలో వైద్యులు చంద్రబాబు కంటికి క్యాటరాక్ట్ ఆపరేషన్ చేయనున్నారు. చంద్రబాబు రాజమహేంద్రవరం జైలులో ఉన్నప్పుడు తీవ్ర అలర్జీ,అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మధ్యంతర బెయిల్ లభించడంతో చంద్రబాబు గత బుధవారం హైదరాబాద్ చేరుకున్న విషయం తెలిసిందే.

# ప్రధాని మోడీ నేడు రాక

నిర్వహిస్తుంది. ఈ సభలో ప్రధాని మోడీ ఏం మాట్లాడబోతున్నారు అనే దానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. అయితే మోడీ సభకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హాజరుకానున్నారు. ప్రధాని నరేంద్రమోడీ మంగళవారం సాయంత్రం బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా సాయంత్రం 5.25 నుంచి 6.15 గంటల వరకు ఎల్బీస్టేడియంలో బిజెపి నిర్వహించే బీసీ గర్జన సభలో పాల్గొంటారు. తిరిగి సాయంత్రం 6.30 గంటలకు బేగంపేట నుంచి ఢిల్లీకి వెళ్లిపోతారు. అలాగే. ఈ సభకు లక్ష మంది వరకు తరలించే పనిలో బిజెపి రాష్ట్ర నాయకత్వం బిజీగా ఉంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అన్ని ప్రాంతాల నుంచి జనాలను తరలించడానికి కమల పార్టీ నేతలకు ఇప్పటికే నేతలు దిశానిర్దేశం చేశారు. ఇక, ప్రధాని మోడీ 7వ తేదీ సభ తర్వాత మళ్లీ 11వ తేదన పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభకు ఆయన ముఖ్య అథిధిగా హాజరు కాబోతున్నారు.

# అభివృద్ధే కులం, సంక్షేమమే మతం

సంవత్సరం జాబ్ క్యాలెండర్ పెట్టి నియమాకాలు జరిగే బాధ్యత నేను తీసుకుంటానని కెటిఆర్ హామీ ఇచ్చారు. కేంద్రంలోని మోడి గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా తెలంగాణపై ప్రేమ ఉంటే ఏమి ఇవ్వకుండ ఉంటాడా అని ప్రశ్నించారు. తాము రాజకీయ హిందువులం కాదని నిత్య హిందువులమని కెసిఆర్ చేసిన యాగాలు ఎవరు చేయలేదన్నారు. పార్టీ తిరిగి అధికారంలోకి రావాలంటే నేను కూడ రాష్ట్రంలో తిరగాలని సిరిసిల్ల ప్రజలే నా ధైర్యమని కెటిఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్ర కొప్పుల ఈశ్వర్, టెస్కాబ్ చైర్మన కొండూరి రవీందర్‌రావు, దరువు ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:06/11/23

DAY - SINGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 338285
2nd Prize Rs.7000/- 48746
3rd Prize Rs.3500/-
01677 06872 33677 63697 63761
67712 74730 76331 81934 93070
4th Prize Rs.200/-
1902 2268 2675 4430 5461 5822 6430
6432 6682 8282
5th Prize Rs.100/-
1121 2530 2829 3348 6283 7537 7560
7612 8843 9574
6th Prize Rs.50/-
0091 1856 3115 4595 6160 7927 9033
0246 1931 3217 4906 6178 8145 9084
0293 2034 3236 4918 6410 8359 9439
0301 2109 3314 5003 6557 8434 9480
0374 2121 3632 5129 6622 8644 9487
0600 2126 3640 5169 6805 8648 9704
0847 2157 3781 5211 6820 8704 9802
0867 2167 3841 5342 7026 8713 9838
0917 2188 3941 5673 7252 8718 9960
0953 2373 4110 5692 7272 8809 9978
1394 2598 4271 5707 7388 8900
1477 2758 4401 5879 7399 8955
1640 2789 4425 5934 7458 9014
1647 2945 4498 6023 7467 9015
1839 3091 4574 6042 7775 9029

DAY - KUIL SERIES Dr No:212
1st Prize Rs.100000/- 198150
2nd Prize Rs.7000/- 74318
3rd Prize Rs.3500/-
04515 16653 24239 25849 36377
37082 54196 74561 80515 93133
4th Prize Rs.200/-
2516 2661 2991 3455 3982 4191 5708
8285 9646 9819
5th Prize Rs.100/-
0987 1367 1791 2579 2672 3686 4049
5208 5842 7627
6th Prize Rs.50/-
0107 0913 1969 3438 5523 6787 8815
0149 0916 2062 3457 5525 6935 8921
0247 0923 2249 3621 5668 7117 9014
0265 1001 2605 3746 5707 7417 9096
0318 1027 2656 4291 5749 7588 9158
0337 1202 2664 4311 5855 7657 9305
0465 1414 2756 4326 5862 7765 9340
0560 1478 2757 4405 6166 7767 9383
0697 1492 2888 4474 6184 7897 9677
0704 1663 2935 4686 6317 8025 9890
0782 1670 3040 4706 6323 8053
0787 1723 3063 4842 6347 8356
0821 1749 3145 5086 6524 8415
0827 1845 3196 5285 6667 8597
0829 1906 3379 5426 6778 8799

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:06/11/23

DAY - ROSA SERIES Dr No:212
1st Prize Rs.100000/- 423832
2nd Prize Rs.7000/- 71881
3rd Prize Rs.3500/-
03345 18382 21439 45331 53581
62083 66878 80241 88648 96278
4th Prize Rs.200/-
0133 2493 3149 3590 6666 6814 7516
8983 9373 9767
5th Prize Rs.100/-
0514 1140 1361 2738 2822 3078 5043
8319 9367 9857
6th Prize Rs.50/-
0059 1438 2927 4246 5008 6626 8298
0098 1592 3066 4296 5041 6751 8574
0309 1862 3143 4343 5128 6932 8632
0491 1910 3244 4381 5211 6955 8718
0553 2123 3303 4483 5230 7183 8814
0605 2232 3423 4579 5350 7186 8832
0617 2245 3463 4596 5461 7232 8888
0708 2258 3514 4708 5502 7285 8946
0748 2272 3628 4767 5823 7386 8994
0831 2321 3773 4820 5908 7608 9224
0881 2371 3946 4830 6063 7647
0961 2437 4036 4858 6214 7676
1190 2473 4146 4865 6383 7775
1207 2812 4188 4907 6460 8240
1352 2925 4234 4947 6561 8263

DAY - DEAR SERIES Dr No:212
1st Prize Rs.100000/- 561793
2nd Prize Rs.7000/- 75823
3rd Prize Rs.3500/-
05304 14301 35562 36551 54985
63905 65056 82130 88691 96279
4th Prize Rs.200/-
0957 2755 3223 3779 4011 4884 5744
7609 7961 8598
5th Prize Rs.100/-
0455 1774 1963 2922 3101 3159 6482
8274 9187 9425
6th Prize Rs.50/-
0488 1657 3212 5723 6916 8059 9385
0583 1789 3473 5966 6936 8069 9486
0637 1840 3539 6002 7077 8145 9545
0639 1899 3593 6006 7137 8224 9637
0738 2084 3732 6053 7192 8234 9741
0768 2121 4164 6131 7210 8393 9839
0887 2185 4216 6217 7240 8628 9883
0991 2229 4735 6245 7343 8995 9889
1149 2246 4758 6423 7370 9134 9927
1153 2321 4774 6483 7465 9168 9959
1166 2416 4928 6669 7525 9182
1167 2906 5075 6704 7636 9191
1481 3052 5222 6748 7718 9238
1488 3071 5459 6761 7846 9255
1494 3198 5546 6897 7927 9314

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:06/11/23

DAY - THANGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 929500
2nd Prize Rs.7000/- 29427
3rd Prize Rs.3500/-
01235 11818 17794 35250 40525
55739 66647 76277 97475 98624
4th Prize Rs.200/-
0076 0182 1121 1855 3380 4401 5587
5657 6029 9323
5th Prize Rs.100/-
0843 0962 1596 1665 3876 4823 5003
5583 5745 6284
6th Prize Rs.50/-
0050 1594 2981 4002 5645 7117 8740
0342 1690 3047 4213 5656 7356 8849
0364 1743 3056 4234 5869 7414 8861
0374 1820 3062 4322 5883 7559 9260
0491 1847 3074 4538 6153 7972 9347
0572 1848 3309 4544 6294 8088 9393
0645 1957 3340 4556 6314 8101 9613
0740 2118 3383 4583 6385 8172 9627
0964 2148 3601 4588 6405 8245 9631
0986 2355 3670 4927 6502 8247 9911
1085 2461 3680 5095 6548 8314
1095 2535 3822 5206 6731 8444
1125 2642 3847 5280 6772 8519
1241 2792 3906 5392 7044 8703
1413 2937 3966 5515 7084 8716

DAY - VAIRAM SERIES Dr No:71
1st Prize Rs.50000/- 836433
2nd Prize Rs.7000/- 06447
3rd Prize Rs.3500/-
23274 27298 40421 47972 49901
51314 52169 71230 86527 89977
4th Prize Rs.200/-
0773 0858 1053 2506 3963 4000 5519
5607 7091 8176
5th Prize Rs.100/-
0216 1197 1201 1839 2623 3000 4399
5337 7031 7626
6th Prize Rs.50/-
0125 1153 2625 4093 5905 7368 8742
0134 1180 2708 4473 5947 7369 8758
0159 1322 2769 4475 6077 7371 8866
0241 1512 2806 4891 6136 7534 8887
0256 1635 2844 4919 6360 7541 9120
0345 1668 3170 5099 6423 7615 9480
0364 1705 3387 5119 6434 7647 9512
0454 1956 3401 5294 6449 8016 9516
0477 1995 3475 5410 6776 8025 9815
0554 2093 3488 5425 6900 8026 9879
0628 2499 3589 5504 6999 8208
0900 2502 3701 5586 7155 8259
0931 2581 3716 5744 7178 8315
0972 2602 4028 5869 7197 8414
1022 2610 4064 5900 7219 8517

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:06/11/23

DAY - NALLANERAM SERIES Dr No:212
1st Prize Rs.50000/- 232977
2nd Prize Rs.7000/- 05069
3rd Prize Rs.3500/-
12412 19974 34208 44600 48904
56779 81126 83917 85602 94255
4th Prize Rs.200/-
0577 5062 5641 7752 8104 8350 8409
9065 9472 9894
5th Prize Rs.100/-
0836 1196 4054 4437 5179 5224 7007
7071 8700 8839
6th Prize Rs.50/-
0000 1438 3109 4141 5739 7416 8964
0063 1465 3327 4188 5845 7542 9002
0113 1671 3430 4202 5902 7682 9102
0169 1749 3449 4462 5961 7806 9434
0342 1873 3461 4525 5962 7863 9509
0361 1884 3544 4534 6122 7923 9529
0364 2093 3572 4634 6176 7951 9645
0419 2115 3693 4668 6297 7953 9666
0438 2146 3727 4821 6434 8000 9775
0514 2171 3730 4905 6445 8048 9919
0777 2391 3798 5319 6518 8136
1000 2593 3822 5465 7072 8378
1034 2836 3971 5477 7136 8472
1134 2887 4026 5478 7193 8476
1339 2970 4077 5536 7322 8881

DAY - MANI SERIES Dr No:71
1st Prize Rs.50000/- 893210
2nd Prize Rs.7000/- 22192
3rd Prize Rs.3500/-
02412 16642 23610 25140 54720
61507 64358 91661 95829 96337
4th Prize Rs.200/-
0516 1027 4079 4190 4637 4973 5645
6636 9587 9886
5th Prize Rs.100/-
1607 1748 3731 4308 5058 5255 6248
7806 9279 9353
6th Prize Rs.50/-
0081 1226 3282 4820 6257 7238 9139
0199 1298 3401 4851 6285 7516 9209
0204 1521 3487 4876 6290 7757 9226
0222 1573 3624 4949 6415 7939 9228
0280 1633 3691 4966 6566 8008 9284
0334 1643 4084 5099 6727 8114 9386
0410 1725 4208 5312 6737 8262 9451
0495 1934 4246 5389 6757 8356 9457
0688 2153 4441 5396 6824 8431 9815
0723 2159 4461 5523 6902 8433 9927
0744 2565 4522 5670 6944 8476
0773 2786 4605 6035 6950 8527
0814 2789 4651 6045 6955 8597
0906 2893 4807 6085 6963 8715
0930 3165 4810 6202 7127 8765

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:06/11/23

DAY - KUMARAN SERIES Dr No:212
1st Prize Rs.50000/- 765444
2nd Prize Rs.7000/- 33888
3rd Prize Rs.3500/-
17627 36135 52470 54305 55562
59366 66157 76363 82520 91672
4th Prize Rs.200/-
0148 0650 1299 1577 5032 5087 6812
7966 8155 9958
5th Prize Rs.100/-
1726 2034 2626 2757 4920 5121 6223
8218 8785 9099
6th Prize Rs.50/-
0066 1290 2903 4518 6292 7223 8721
0067 1437 3015 4586 6385 7250 8803
0217 1501 3028 4588 6442 7264 8873
0330 1816 3175 4870 6470 7270 8954
0332 1877 3638 5240 6498 7343 9046
0340 1991 3786 5266 6591 7347 9303
0362 1996 3810 5304 6612 7424 9489
0476 2415 3866 5447 6642 7477 9558
0576 2457 4009 5549 6737 7817 9894
0616 2477 4155 5580 6805 7984 9966
0666 2499 4217 6012 6925 8117
0743 2636 4232 6052 7085 8354
0904 2672 4307 6107 7118 8413
1143 2692 4446 6120 7131 8670
1150 2805 4465 6200 7212 8696

DAY - VISHNU SERIES Dr No:212
1st Prize Rs.50000/- 785971
2nd Prize Rs.7000/- 57523
3rd Prize Rs.3500/-
09426 10102 10269 12185 25952
70215 79564 82956 92825 94323
4th Prize Rs.200/-
0190 1099 1287 2004 2266 3981 5884
6293 9177 9871
5th Prize Rs.100/-
0415 0809 4424 5870 6955 7547 8643
8662 8922 9042
6th Prize Rs.50/-
0082 1569 2939 4132 6021 7068 8566
0137 1599 2945 4145 6166 7098 8583
0150 1868 3097 4554 6255 7171 9270
0165 1876 3162 4584 6291 7210 9366
0322 1980 3201 4595 6331 7222 9680
0348 1998 3479 4672 6396 7428 9689
0407 2183 3493 4693 6401 7624 9746
0449 2502 3576 4946 6439 7773 9758
0508 2552 3707 5079 6544 7807 9886
0630 2645 3719 5119 6576 7928 9931
0740 2661 3803 5216 6599 7943
0932 2693 3892 5222 6899 8119
1076 2729 3911 5656 6913 8375
1257 2798 4045 5917 6960 8489
1547 2937 4058 5972 7003 8508

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:06/11/23

DAY - SWARNALAXMI SERIES Dr No:212
1st Prize Rs.50000/- 672918
2nd Prize Rs.7000/- 83622
3rd Prize Rs.3500/-
15521 26415 37319 37775 48491
59591 61245 61936 72692 94106
4th Prize Rs.200/-
2228 2988 3849 4078 7006 7061 7924
8139 9586 9725
5th Prize Rs.100/-
0238 2165 2194 4868 4877 5489 6651
6859 7382 7733
6th Prize Rs.50/-
0159 1174 2766 4596 5450 7100 9226
0341 1321 2782 4657 5602 7154 9242
0495 1327 3085 4781 5650 7301 9302
0509 1355 3177 4883 5858 7416 9326
0571 1577 3356 4906 5923 7541 9363
0626 1681 3448 4971 6033 7592 9612
0709 1782 3545 5000 6446 8018 9634
0871 1923 3756 5028 6512 8091 9749
0908 1955 3808 5033 6530 8370 9773
0950 2132 3825 5063 6544 8444 9848
0959 2335 4185 5164 6608 8554
1092 2365 4271 5220 6868 8730
1112 2459 4278 5231 6899 8811
1138 2538 4307 5360 6924 8840
1167 2574 4524 5380 7016 9060

DAY - LION SERIES Dr No:71
1st Prize Rs.50000/- 214948
2nd Prize Rs.7000/- 58251
3rd Prize Rs.3500/-
14233 25595 36112 47932 58935
69435 69964 71439 82455 93633
4th Prize Rs.200/-
0543 0973 1364 3013 3039 6033 6419
7510 8449 8516
5th Prize Rs.100/-
0081 0582 1467 3925 4879 5473 6147
6968 7329 8058
6th Prize Rs.50/-
0544 2004 3661 4673 5772 7154 9337
0570 2220 3675 4735 5815 7170 9438
0709 2414 3723 4748 5877 7285 9448
0738 2436 3806 4766 6129 7489 9514
0793 2725 4002 4771 6363 7813 9641
0930 2803 4065 4877 6392 8017 9684
0986 2877 4224 5030 6410 8141 9703
1256 3049 4270 5209 6524 8152 9705
1291 3091 4280 5250 6694 8427 9802
1346 3318 4297 5274 6703 8504 9839
1669 3375 4418 5399 6834 8535
1719 3481 4510 5445 6944 8558
1779 3511 4512 5662 7017 8917
1855 3630 4525 5671 7085 8924
1909 3653 4626 5699 7101 8983

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
7-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 278 పేజీలు : 8+16 వెల : 6.50

నేడు చంద్రబాబు కంటికి ఆపరేషన్ 2లో
నేపాల్, ఢిల్లీలో మళ్లీ భూప్రకంపనలు 5లో

# కాంగ్రెస్‌ను విసిరేద్దాం


సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్

**తెలంగాణను నాశనం చేసిన ఆ పార్టీకి బంగాళాఖాతమే దిక్కు**

పాలమూరును నాశనం చేసింది కాంగ్రెస్సే

**గద్వాలను గబ్బు పట్టించిందెవరు?**

**ధరణి లేకుంటే రైతులకు ఇబ్బందులే**

అభ్యర్థుల గుణగణాలు, పార్టీలను చూడండి

**దేవరకద్ర, మక్తల్, నారాయణపేట, గద్వాల ప్రజా ఆశీర్వాద సభల్లో సిఎం కెసిఆర్**


సోమవారం మక్తల్‌లో ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనం

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 6, ప్రభాతవార్త:** 'మేం అధికారం లోకి వస్తే ధరణి తీసేస్తామని మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి అంటున్నాడు..రైతులకు 3గంటల కరెంట్ చాలు అని, రైతుబంధు దుబారా ఖర్చు అని ప్రస్తుతం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అంటున్నాడు..రాహుల్ గాంధీకి కూడా ఇష్టారీతిగా మాట్లాడు తున్నాడు ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని అంటున్నాడు.. రాహుల్‌కు ఎద్దుందా..ఎవుసం ఉందా" అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ చురకలు అంటించారు. రైతులకు కరెంట్ 3గంటలు కావాలా..24గంటలు కావాలా ఆలోచించాలని, ధరణిని బంగాళా ఖాతంలో వేస్తామంటున్న కాంగ్రెస్‌నే ప్రజలు బంగాళాఖాతంలో వేయాలని సీఎం పిలుపునిచ్చారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర, మక్తల్, నారాయణపేట, ≫2

## కామారెడ్డి: రేవంత్ చెన్నూర్: వివేక్

**కాంగ్రెస్ మూడో జాబితా**

**బోథ్, వనపర్తి స్థానాల్లో అభ్యర్థుల మార్పు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్6:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ 16 మంది అభ్యర్థులతో మూడో జాబితాను విడుదల చేసింది. కామారెడ్డి నుంచి రేవంత్‌రెడ్డి బరిలోకి దిగనున్నారు. దీంతో ముఖ్యమంత్రి కెసిఆర్‌పై రేవంత్‌రెడ్డి పోటీ చేస్తున్నట్లయింది. చెన్నూర్ నుంచి డాక్టర్ జి.వివేకానంద(వివేక్ వెంకటస్వామి) పోటీ చేయనున్నారు. బోథ్,వనపర్తి స్థానాల్లో ముందుగా ప్రకటించిన అభ్యర్థుల పేర్లలో మార్పులు చేసింది. వనపర్తిలో జి.చిన్నారెడ్డి స్థానంలో తూడి మేఘారెడ్డి, బోథ్‌లో వెన్నెల అశోక్ స్థానంలో గజేందర్‌కు టిక్కెట్లు కేటాయించింది. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ విడుదల చేసిన మూడో జాబితాలో కాంగ్రెస్ అభ్యర్థులు వీళ్లే: చెన్నూర్(ఎస్సీ)-డాక్టర్ జి.వివేకానంద, బోథ్(ఎస్టీ)-వెన్నెల అశోక్ స్థానంలో ఆదె గజేందర్, జుక్కల్(ఎస్సీ)-తోట లక్ష్మీకాంతరావు, బాన్సువాడ- ఏనుగు ≫7

## పోల్ పోరు

## ప్రధాని మోడీ నేడు రాక

**సభకు హాజరు కానున్న పవన్**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్6:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మంగళవారంనాడు రాష్ట్రానికి రానున్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక మొదటిసారి మోడీ తెలంగాణకు వస్తున్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. మంగళవారంనాడు ఎల్బీ స్టేడియంలో బిజెపి బీసీ ఆత్మ గౌరవం పేరుతో బహిరంగ సభ ≫2

## రేవంత్, సంజయ్, ఎర్రబెల్లి నామినేషన్లు

**ఇప్పటిదాకా 451 దాఖలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్6:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో కొంగల్‌కు చేరుకున్న రేవంత్‌రెడ్డి.... స్థానిక గుడిబావి శివాలయంలో శివుడికి అభిషేకం నిర్వహించారు. అనంతరం కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా రేవంత్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ బారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎన్నికల అధికారికి నామినేషన్‌ను అందించారు. హనుమకొండ జిల్లా ఐనవోలు శ్రీమల్లిఖార్జున స్వామి ఆలయంలో నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు ≫2

## విజయశాంతి చేరికకు కాంగ్రెస్ గ్రీన్‌సిగ్నల్!

**సినీనటి దివ్యవాణి కూడా**

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** ఎన్నికలలో గెలిచి అధికారాన్ని హస్తగతం చేసుకోవాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అందివచ్చిన ప్రతీఅవకాశాన్నీ వినియోగించుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పుడు అధికారంలోకి రాకపోతే ఇంకెప్పుడూ అధికారం చేపట్టలేమన్న ≫2

## సిపిఎం రెండో జాబితా విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్6:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల రెండో జాబితాను సిపిఎం ప్రకటించింది. ఇద్దరు అభ్యర్థులతో రెండో జాబితాను సోమవారం రాత్రి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రకటించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి మల్లు లక్ష్మీ, నల్లగొండ నియోజకవర్గం నుంచి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి బరిలోకి దిగనున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 14 మంది అభ్యర్థులతో తొలి జాబితాను సిపిఎం ఇప్పటికే ప్రకటించింది. కాంగ్రెస్‌తో పొత్తు విషయంలో సానుకూల స్పందన రాకపోవడంతో 17 నియోజకవర్గాల్లో ఒంటరిగా పోటీ చేయనున్నట్లు సిపిఎం ప్రకటించింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఖమ్మం జిల్లాల పాలేరు నుంచి బరిలోకి దిగనున్నారు.

## సిఎం రేసులో సంజయ్ -బిజెపి సీనియర్ నేత మురళీధర్‌రావు

2లో

## ప్రాజెక్టును కాంట్రాక్టర్‌కు అమ్మేసిన కెసిఆర్

పోలీసు వ్యవస్థను రాజకీయం చేశారు

బిజెపి జాతీయ నేత ప్రకాష్ జావ్డేకర్

**కెసిఆర్‌పై ఛార్జిషీటు విడుదల చేసిన బిజెపి**

**ఎంఐఎం ఒత్తిడితో పనిచేస్తున్న సర్కార్: కిషన్‌రెడ్డి**


సోమవారం హైదరాబాద్‌లో కెసిఆర్‌పై ఛార్జిషీటు విడుదల చేస్తున్న బిజెపి నేతలు జావ్డేకర్, కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని బిజెపి జాతీయ నేత ప్రకాష్ జావడేకర్ ఆరోపించారు. సోమవారం నగరంలో ఒక హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ అవినీతి, కుటుంబ పాలనపై బిజెపి చార్జ్ షీట్ విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాష్‌జావడేకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ లాంటి ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్‌కు ప్రాజెక్టును అమ్ముకుందన్నారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం పాలసీల వల్ల డ్రగ్స్, లిక్కర్ టెర్రరిజంకు చోటు దక్కిందన్నారు. కట్టర్ ఇస్లామిక్ టెర్రరిజం మూలాలు తెలంగాణలో ఉన్నారు. బంగ్లాదేశ్, బర్మా రోహింగ్యాలు మజ్లీస్ అండదండలతో పెరుగుతున్నాయన్నారు. స్లీపర్ సెల్స్‌లాగా వారు పెరుగుతున్నారు. పిఎఫ్ఐతో లింకలు ఇక్కడ బయటపడ్డాయన్నారు. ఎన్ఐఎ కొందరిని అరెస్టు చేసిందన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఎంఐఎం ఒత్తిడితోనే పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో పోలీసులు పనిచేస్తున్నారన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో పోలీసుల స్థితి బాగోలేదన్నారు. కానీ ఇప్పుడు పోలీసు వ్యవస్తను రాజకీయం చేసేసారన్నారు. ఏమైనా ఉంటే బదిలీలు చేస్తామని బెదిరిస్తున్నారన్నారు. 2014లో తొలి తెలగాణ ముఖ్యమంత్రిగా కెసిఆర్ అయిన తరువాత అవినీతి విలయతాండవం చేస్తుందన్నారు. ముఖ్యమంత్రితో పాటు సహచరులు, శాసనసభ్యులు, బిఆర్ఎస్ నాయకులు అందరూ ఏదో ఒక రకమైన అవినీతికి పాల్పడుతూనే ఉన్నారన్నారు. ఇసుక మాఫియా, గ్రానైట్ మాఫియా, లాండ్ మాఫియా, డ్రగ్ మాఫియా, లిక్కర్ మాఫియా, కాంట్రాక్టు మాఫియా అన్నింట్లో బిఆరనఎస్ నాయకులకు సంబంధాలు ఉన్నాయన్నారు. ≫2



## అభివృద్ధే కులం, సంక్షేమమే మతం

ఢిల్లీ దొరలకు, నాలుగు కోట్ల ప్రజలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు

రాష్ట్రంలో సెంచరీ కొట్టాలి: మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 06, ప్రభాతవార్త:** అభివృద్ధి అనే ఒక మంచి ఆలోచనతో అభివృద్ధే కులంగా సంక్షేమమే మతంగా సిఎం కెసిఆర్ పరిపాలన అందించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ, ఎల్లారెడ్డిపేటలో కెటిఆర్ పర్యటించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంవత్సరాలుగా కెసిఆర్ కులాల మీద కుంపట్లు పెట్టలేదని..మతం పేరుమీద మంటలు పెట్టే ప్రయత్నం చేయలేదని..ప్రాంతం పేరుతో పంచాయితీలు పెట్టలేదన్నారు. చిల్లర మాటలకు లొంగిపోవద్దని మన బతుకు బాగు చేసిన కెసిఆర్ తప్ప ఎవరిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. నిన్ననే విరాట్ కోహ్లి సెంచరీ కొట్టిండు..రాష్ట్రంలో మనం కూడ సెంచరీ కొట్టాలి కెసిఆర్‌ను తిరిగి మూడవ సారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఒక బక్క పల్చని కెసిఆర్‌ను కొట్టాడానికి డిల్లీ నుంచి నరేంద్రమోడి, అమిత్‌షా, కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలు వస్తున్నారని తెలిపారు. ఐనప్పటికి తాము భయపడమని సింహం ఎప్పుడు సింగిల్‌గానే వస్తుందన్నారు. రాహుల్ గాంధీ దొరల తెలంగాణ కావాలా ప్రజల తెలంగాణ కావాల అంటున్నారని ఎవరు దొరలో ప్రజలు గుర్తు పట్టుకున్నారని తెలిపారు. రాహుల్‌గాంధీ విసిరిన సవాల్ మాకు సమ్మతమేనని ప్రజలు తప్పకుండ ఈ నెల 30న సమాదానం చెబుతారని కెటిఆర్ తెలిపారు. ఈ ఎన్నికలు డిల్లీ దొరలకు నాలుగు కోట్ల మంది ప్రజలకు జరిగే ఈ పంచాయితీలో తప్పకుండ తెలంగాణ ప్రజలే గెలుస్తరని మీ మెదలు వంచుతారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ మర్యాదాగా ఇవ్వలేదని ఎన్నోత్యాగాలతో మనందరి కృషితో సాదించుకున్నామన్నారు. ఒక్కసారి చాన్స్ ఇవ్వండి అంటూ కాంగ్రెస్ నాయకులు అంటున్నారని ఇప్పటికే 11 సార్లు అవకాశం ఇస్తే ఏం చేశారని ప్రశ్నించారు. సన్నాసుల దిక్కులేని పాలన మళ్ళీ కావాల అంటూ మండిపడ్డారు. అధికారంలోకి మనమే వస్తామని కెసిఆర్ బీమా ప్రవేశపెట్టుకుందామని తెలిపారు. టిఎస్‌పిస్సీని సక్కగా చేస్తానని ప్రతి ≫2



7లో
సోమవారం సిపిఐ కార్యాలయంలో మీడియాతో రేవంత్. చిత్రంలో కూనంనేని, నారాయణ తదితరులు

## సిపిఐకి కొత్తగూడెం

**కాంగ్రెస్, సిపిఐ సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తాం: కూనంనేని**

**సిపిఐ కార్యాలయానికి వెళ్లిన పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి**

## మిజోరం, ఛత్తీస్‌గఢ్‌లో నేడు పోలింగ్

**రాయ్‌పూర్, నవంబరు 6:** ఈశాన్య రాష్ట్రమైన మిజోరంలో మంగళవారం 40 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 8.57 లక్షల మందికిపైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినయోగించుకోనున్నారు. ఎన్నికలను నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. మొత్తం 1276 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా చత్తీస్‌గఢ్‌లో మంగళవారం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తిచేశారు. నక్సల్స్ ప్రభావిత బస్తర్ డివిజ్‌లోని 12 అసెంబ్లీ స్థానాలకు సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు సుమారు 60,000 మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. వీరిలో 40,000 మంది సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ ఉండగా మిగిలిన 20వేల మంది రాష్ట్ర పోలీసులు ఉన్నారు. మిజోరంలో 174మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఇక్కడ అధికార మిజో నేషనల్ ఫ్రంట్, కాంగ్రెస్, జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్, బిజెపి, ఆప్, స్వతంత్ర అభ్యర్థుల మధ్య పోటీ జరగనుంది. బిజెపి నుండి జెబి రువల్చింగా, లాంగ్జివెన్స్టలు అభ్యర్థులుగా పోటీ ఉన్నారు. అధికారంలో ఉన్న జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ నుండి చంఫైనార్త్ నుండి హెచ్ గింజలాలా, సెర్చిప్ నుండి కాంగ్రెస్‌కు చెందిన ఆర్ వన్ లాల్ట్‌లుంగా పోటీ చేస్తున్నారు. జెడ్‌పిఎం నుంచి తుయిచాంగ్, ఎంఎన్‌ఎఫ్ పార్టీ నుండి రాబర్ట్ రొమావియా రాయ్టె హచెక్ నుండి పోటీలో ఉన్నారు. ఇక చత్తీస్‌గఢ్‌లో తొలి విడత పోలింగ్ నేపథ్యంలో అత్యంత కీలకమైన బస్తర్ డివిజన్‌లో 12 అసెంబ్లీ స్థానాలు ఉండగా ఈ నియోజకవర్గాల పరిధిలో 5304 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 12 అసెంబ్లీ స్థానాల్లో అంతగఢ్, భానుప్రతాప్‌పూర్, కంకేర్, కేష్‌కల్, కొండగావ్, నారాయణపూర్, దంతేవాడ, బీజాపూర్, కొంటా స్థానాల్లో మంగళవారం ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ జరగనుండగా, మిగిలి మూడు స్థానాలైన బస్తర్ జగదల్‌పూర్, చిత్రకోట్‌లలో ఓటర్లు పోలింగ్ నిర్వహించనున్నారు.

## మారిన గేరు.. ప్రచార హోరు

**జోరుజోరుగా ముందుకు వెళ్తున్న నేతలు**

**నేటి నుంచి రేవంత్ హెలికాప్టర్ ద్వారా ప్రచారం**

**హైదరాబాద్,నవంబర్ 6,ప్రభాతవార్త:** తెలంగాణలో చావో రేవో తేల్చుకోవడానికి కాంగ్రెస్ ఎన్నికల ప్రచార యుద్ధభేరి మోగ్రించింది. ఎన్నికల బరిలో నిలబడే అభ్యర్థులకు బిఫారంలు పంపిణీతో గేరు మార్చిన కాంగ్రెస్ అధిష్ఠానం ఆదివారం నుంచి ప్రచార వేగం కూడా పెంచేసింది. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇక గాలిమోటర్‌పై సుడిగాలి పర్యటనతో అలంపూర్ నుంచి ఆదిలాబాద్ వరకు చుట్టివచ్చేందుకు ఏర్పాటు చేసుకున్నారు. నవంబర్ 30న జరగబోయే ఎన్నికల కోసం శుక్రవారం నామినేషన్ ప్రక్రియను మొదలైంది. అధికారంలోకి వచ్చేందుకు ఢిల్లీ నుంచి పల్లెవరకు వున్న కాంగ్రెస్ నేతలు ప్రచార యుద్దంలో కదను తొక్కుతున్నారుచేతి" గుర్తును గెలిపించాలని ఇల్లిల్లు తిరుగుతున్నారు. ఒక్కసారి అధికారంలో కూర్చునే అవకాశం ఇవ్వాలని విస్తృతంగా ప్రజల్లోకి కాంగ్రెస్ నాయకులు వెళ్ళుతున్నారు. నియోజక వర్గాల స్థాయిలో భారీ బహిరంగ సభలకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. అలంపూర్ బహిరంగసభతో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రచారం షురూకానున్నది. హైదరాబాద్ నుంచి ఉదయం 10గంటలకు అలంపూర్‌కు హెలికాప్టర్‌లో బయల దేరుతారు. 11.30కు అక్కడి గుడిలో పూజలు చేసి మధ్యాహ్నం 12గంటలకు అక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తారు. మధ్యాహ్నం రెండుగంటలకు గద్వాల, సాయంత్రం 4 గంటలకు మక్తల్ బహిరంగసభలో పాల్గొంటారు.



బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు ఖానాపూర్ బహిరంగసభ, మధ్యాహ్నం 2గంటలకు ఆదిలాబాద్, సాయంత్రం 4గంటలకకు జహీరాబాద్ బహిరంగసభలలో పాల్గొంటారు. నవంబర్ 9గురువారం పాలకుర్తిలో మధ్యాహ్నం 12గంటలకు జరిగే బహిరంగసభలో రేవంత్ పాల్గొంటారు. సాయంత్రం నాలుగు గంటలకు సిటికన్వెన్షన్ హైదరాబాద్‌లో మైనార్టీ డిక్లరేషన్ విడుదల చేస్తారు.ఐదుగంటలకు సికిందరాబాద్‌లో బహిరంగసభ, సనత్‌నగర్‌లో బహిరంగసభలో పాల్గొంటారు. నవంబర్ 10 శుక్రవారం కామారెడ్డిలో జరిగే బహిరంగసభలో ముఖ్యఅతిథి కర్నాటకముఖ్యమంత్రి సిద్దరామయ్య తో రేవంత్‌రెడ్డి సభావేదిక పంచుకుంటారు. ముస్లిం మైనార్టీలతో రాత్రి భోజనం చేయనున్నారు.నవంబర్ 11 శనివారం బెల్లంపల్లిలో బహిరంగసభ మధ్యాహ్నం రెండుగంటలకు రామగుండం, ధర్మపురిలో సాయంత్రం ≫7

వార్త

రాజకీయాలు వ్యక్తిత్వాన్ని నాశనం చేస్తాయి.

- బిస్మార్క్

# పొంచివున్న క్షీరసంక్షోభం!

వ్యవసాయరంగానికి అనుబంధ పరిశ్రమల్లో ఎంతోకీలకమైన పాడిపరిశ్రమ నేడు సంక్షోభంలో కూరుకుపోతున్నదేమోనని పిస్తున్నది. ఇప్పటికే దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులు పాడిపశువులను అమ్ముకోవడంతో పాల ఉత్పత్తికి మంగళం పాడారు. చిన్నచిన్న డయిరీలు కొన్ని మూత పడగా, మరికొన్ని అదేబాటలో పయనిస్తున్నాయి. ప్రభుత్వరంగంలో పనిచేస్తున్న ఏవో కొన్ని డయిరీలు తప్ప అధికశాతం నష్టాల ఊబిలోనే కూరుకుపోయాయనే చెప్పొచ్చు. ప్రైవేట్‌పరంగా నడుస్తున్న పెద్దపెద్ద డయిరీలకు అంతగా ఇబ్బంది లేకపోయినా ఆ నిర్వాహకులు కూడా గడ్డు సమస్యలను ఎదుర్కొంటున్నారు. కరోనా తర్వాత పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. కార్మికుల కొరతతోపాటు దాణా ధరలు పెరగడం, కృత్రిమ గర్భధారణ సమస్యలతోపాటు పశువులకు ముద్దచర్మ వ్యాధి, పశుగ్రాసం కొరత లాంటివి చుట్టుముట్టడంతో అనేకమంది రైతులు తమ పశువులను అమ్ముకుంటున్నారు. ఫలితంగా దేశవ్యాప్తంగా పాలకొరత రానురాను పెరిగిపోతున్నది. ముఖ్యంగా వేసవిలో సమస్య మరింత జటిలమయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఈ పాలకొరతను ఆసరాగా తీసుకొని కొందరు దళారులు కల్తీ పాలను తయారు చేస్తున్నారనే వార్తలు సామాన్యుల్లో ఆందోళన కలిగిస్తున్నది. వినియోగానికి, ఉత్పత్తికి వ్యత్యాసం పెరిగే కొద్దీ దాన్ని రద్దు చేసేందుకు ఈ దళారులు కృత్రిమ రసాయనికాలతో సింథటిక్ పాలను తయారు చేస్తున్నారు. గతంలో ఎన్నోసార్లు పట్టుబడిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఈ సందర్భాల్లో కేసులను నమోదు చేసి శిక్షలు వేయించినా తిరిగివచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. పాల కల్తీ దేశవ్యాప్తంగా పెద్ద సమస్యగా మారిందని గతంలో సుప్రీంకోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. దేశంలో ప్రజలకు విక్రయించే పాలల్లో 68శాతానికిపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని జాతీయ ఆహార భద్రత ప్రమాణాల మండలి తనిఖీల్లో ఎన్నోసార్లు బయటపడింది. రాష్ట్రంలో కేంద్రపాలిత ప్రాంతాల్లో అధికశాతం కల్తీ జరుగుతున్నదని నివేదికలు స్పష్టం చేశాయి. స్వచ్ఛమైన పాల లభ్యత అటు ప్రపంచవ్యాప్తంగా కూడా సమస్యగా మారింది. ప్రపంచ పాలవ్యాపారాన్ని శాసించే న్యూజిలాండ్ వంటిదేశాలు కూడా ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయి. అయితే ఆ దేశాల్లో ఎప్పటికప్పుడు పటిష్టమైన చర్యలు తీసుకుంటూ నివారించగలుగుతున్నారు. కానీ భారత్‌లో ఆ పరిస్థితి కన్పించడం లేదు. పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ వల్ల పాలు, పాల ఉత్పత్తులకు గిరాకీ ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. దానికి అనుగుణంగా పాల ఉత్పత్తులు పెరగడంలేదు. దీంతో పాల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కానీ పాల రైతులకు మాత్రం అంతంత మాత్రంగానే అందుతున్నది. ఇటీవల కాలంలో వెలుగుచూసిన ముద్దచర్మవ్యాధి క్రమంగా అన్ని రాష్ట్రాలకు వ్యాపించింది. గత యేడాది చివరి నాటికి దేశవ్యాప్తంగా దాదాపు 31లక్షల పశువులకు ఈ వ్యాధిసోకగా లక్షాడెబ్బైవేల పశువులు మృతిచెందాయి. ఈ వ్యాధి సోకిన పాడిపశువుల్లో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. ప్రపంచ ఆహార వ్యవసాయసంస్థ (ఎఫ్ఏఓ) నివేదిక ప్రకారం 2021-22లో ఇండియాలో దాదాపు ఇరవైకోట్ల టన్నులకుపైగా పాలను ఉత్పత్తి చేసింది. పాల ఉత్పత్తుల్లో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న భారత్ అవకాశాన్ని అందిపుచ్చుకోలేకపోతున్నదనే వాదనను తోసిపుచ్చలేం. ఏదిఏమైనా భారత్‌లో పాలకల్తీఅదుపు లేకుండాపోతున్నది. ఉత్తరప్రదేశ్, ఒడిశా, పశ్చిమబెంగాల్, తదితర రాష్ట్రాల్లో పాలనమూనా తనిఖీల్లో కల్తీ జరిగినట్లు బయటపడింది. పాల నాణ్యత పెంపు విషయంలో అటు కేంద్రప్రభుత్వానికి కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కానీ నిర్దిష్టమైన ప్రణాళిక లేదనే చెప్పొచ్చు. ప్రభుత్వపరంగా పథకాలు ఉన్నప్పటికీ నిధులు కేటాయించడంలో అంతంత మాత్రంగానే ఉండడం పాల ఉత్పత్తిపై ప్రభావం చూపుతున్నది. దేశవ్యాప్తంగా ప్రమాణాల నిర్ధారణ సంస్థలు పనిచేస్తున్నా వాటికి నిర్ధారణ జరిపే తీరిక, సమయం లేకుండాపోతున్నది. మరికొన్ని సంస్థల్లో పాతుకుపోయిన అవినీతి కారణంగా సమగ్ర నిఘాకొరవడింది. తెలుగు రాష్ట్రాల్లో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగాలేదు. కూలీల కొరత, పశుగ్రాసం, దాణా సమస్యలతో ఉత్పత్తులు తగ్గి, కల్తీ పెరిగిపోతున్నది. తెలుగు రాష్ట్రాల్లో ఇరవై నుంచి ఇరవైఐదు శాతం ఉన్న కొరత ప్రస్తుతం ముప్పై శాతానికి దాటిపోయిందని అది నలభైశాతానికి చేరుకున్నా ఆశ్చర్యపడాల్సిన పనిలేదని అనధికార సమాచారం. దీనిని భర్తీ చేసేందుకు కల్తీకి పాల్పడుతున్నారు. హోటళ్లల్లో విక్రయించే తినుబండారాల్లో సింథటిక్ పాలనే వాడుతున్నారు. యూరియా, వంటనూనెలు, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో పాలను తయారు చేస్తున్నారు. ఇలాంటి పాలు ఎన్నోసార్లు పట్టుబడ్డాయి కూడా. శిక్షలు కఠినంగా లేకపోవడం, చాలావరకు కేసుల్లో సరైన సాక్ష్యాలు రుజువులు చేయలేకపోవడంతో చాలా కేసులు వీగిపోతున్నాయి. అందుకే చట్టాలన్నా, అధికారులన్నా కల్తీపాల వ్యాపారుల్లో భయభక్తులు లేకుండాపోయాయి. దేశవ్యాప్తంగా పరిశీలించినా ప్రస్తుతం ఇరవై కోట్ల టన్నుల పాల ఉత్పత్తి అవుతున్నట్లు అంచనా. అందరికి పాలు అందాలంటే ముప్పై కోట్లవరకు చేరాలని అంచనా వేస్తున్నారు. ఈ వ్యత్యాసాన్ని పూడ్చడానికి ఇప్పట్లో సాధ్యమయ్యే అవకా శాలు లేవని సంబంధిత వర్గాలే అంచనా వేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో లక్ష్యం చేరడం సాధ్యంకాకపోవచ్చు. ముఖ్యంగా పాడిపరిశ్రమ భారమై రైతులు వాటిని వదిలించుకోవడానికి ఎక్కువ మొగ్గుచూపుతున్నారు. పాడిపరిశ్రమపై పాలకులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. ముఖ్యంగా రైతులకు ప్రోత్సాహాలు మాటల్లో కాకుండా చేతల్లో చూపాలి.

ఒక జాతిని అది వున్న స్థితి నుంచి, అది ఉండవలసిన స్థితికి మార్చేందుకు పోరాడేవారే నిజమైన రాజనీతిజ్ఞులు.



డబ్ల్యు.ఆర్. అల్గర్

అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతి శాస్త్రం.



ఐజక్ గోల్డ్‌బర్గ్

# ప్రజావాక్కు



## ప్రజాస్వామ్యం గెలిచేదెప్పుడు?

భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం అని ప్రపంచవ్యాప్తంగా మనం గొప్పలు చెప్పుకుంటున్నాం తప్పా పాలనలో నిజమైన ప్రజాస్వామ్యాన్ని మాత్రం చూడలేకపోతున్నాం. సర్పంచ్ నుండి పార్లమెంట్‌దాకా ప్రతి ఎన్నికల్లో మూడునుంచి నాలుగు పార్టీలు పోటీ చేయడం వల్ల నలభై శాతం ఓట్లు వచ్చిన పార్టీ అధికారంలోకి వస్తుంటే అరవైశాతం ఓట్లని పంచుకున్న పార్టీలు ప్రతిపక్షంలో కూర్చుంటున్నాయి. అంటే మెజారిటీ ప్రజలకు ఇష్టం లేని నాయకులే పాలకులవుతున్నారు. ఓటు బ్యాంక్ కోసం ప్రభుత్వాలు పథకాల్ని అమలు చేస్తూ దేశాన్ని అప్పుల ఊబిలో ముంచుతున్నాయి. ప్రతి ఎన్నికనిడబ్బు, మద్యం శాసిస్తూ వస్తోంది. పట్టణాల నుండి గ్రామాల దాకా ఓటర్లందరూ ప్రలోభాలకు గురవుతూనే ఉన్నారు. ఎన్నికల్ని డబ్బు శాసించినంత కాలం, ప్రజలు ప్రలోభాలకు గురైనంత కాలం దేశంలో ప్రజా స్వామ్యం ఓడిపోతూనే ఉంటుంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి

## ప్రమాదకరంగా వాయు కాలుష్యం

దేశ రాజధాని న్యూఢిల్లీలో వాయు కాలుష్యం ఆందోళన కలిగిస్తుంది. అక్కడి ప్రజలపై వాయు కాలుష్య తీవ్రత గణనీయంగా పెరిగింది. శ్వాసకోశ సమస్యలు, దగ్గు, జలుబు, కళ్ల మంటలువంటి సమస్యలతో బాధపడుతున్నారు. పాఠశాలలకు రెండు రోజులు సెలవులు కూడా ప్రకటించారు. న్యూఢిల్లీలో పొరుగు రాష్ట్రాల్లో వ్యవసాయ వ్యర్థాలను తగులబెట్టినప్పుడు వెలువడే వాయుకాలుష్యం దేశ రాజధానిని చుట్టుముట్టడం పరిపాటిగా మారింది. దీనికితోడు అడ్డగోలు భవన నిర్మాణాలు, కూల్చివేతలు, కాలం చెల్లిన వాహనాల వినియోగం మొదలైన వాటి వల్లకాలుష్యం ప్రమాదకరంగా మారుతుంది. ఢిల్లీ ప్రభుత్వానికి, కేంద్రంలోని అధికార ప్రభుత్వానికి సఖ్యత లేకపోవడం వలన వాయుకాలుష్యం అరికట్టడం సాధ్యంకావడం లేదు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో అపరిశుభ్రత

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. పేద ప్రజలకు వరప్రసాదంగాప్రభుత్వహాస్పిటల్స్ లు కొనసాగుతున్నాయి. మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో ఉన్న ప్రభుత్వ అస్పత్రులకునిత్యం పేదప్రజలు వస్తుంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య శాఖకు కోట్లాది రూపాయలు వార్షిక బడ్జెట్‌లో కేటాయించడం జరుగుతుంది. హాస్పిటల్‌లో ప్రతి చోట పరిశుభ్రంగా ఉంచేలా వైద్యఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

## పెరుగుతున్న పేదరికం

స్వాతంత్ర్యానంతరం డెబ్బై సంవత్సరాల మన ప్రజాస్వామ్య పరిపాలనలో పేదరికం తగ్గకుండా మందేలేని ఒక దీర్ఘకాలిక వ్యాధిలా ఎంతోమంది ప్రాణాలను బలితీసుకుంటోంది. మరెంతో మందిని బిచ్చగాళ్లగా ఈ సమాజానికి పరిచయం చేస్తోంది. ఒకనాడు పేద కుటుంబాలవారు ఆర్థిక స్తోమత లేక చదుకోవడానికి మాత్రమే మధూకర మెత్తుకునేవారు. వారినికొక ఇంటిలో బతిమాలి వారికి ఇంటిపని చేసిపెట్టిబదులుగా ముష్టి ఘాతంగా మారాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల వల్ల కొంత మందికి ఊరటకలుగుతున్నా పథకాలకు అర్హత పొందే అవకాశం లేక, అవగాహన లేక అడ్రసు ప్రూఫ్ లేక అనేక మంది అన్నార్తులుగా మిగులుతున్నారు. ఎవరైనా ఏదైనా పెడతారేమో అని ఎదురు చూసే సాధుజంతువుల్లాంటి వాళ్లెందరో ఉన్నారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## సౌకర్యాలు కల్పించాలి

ఎదుటి వ్యక్తిని కూర్చోమని చెప్పడం మన భారతదేశ సంప్రదాయం. ఇది మన సంస్కృతిలో ఒక భాగం. ప్రజలు తమ పనుల కోసం, వారికున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకువెళ్లినప్పుడు అక్కడవారు కూర్చుకోవడానికి తగినసౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. కానీ ఇప్పటికీ కొన్ని ప్రభుత్వ ఆఫీసుల్లోప్రజలువారిపనుల కోసం వెళ్లినప్పుడు ఒక్కోసారి సంబంధిత అధికారులు సమయానికి ఉండకపోవచ్చు. లేదావేరే అత్యవసరపనుల్లో నిమగ్నమై ఉండొచ్చు. అలాంటప్పుడు వచ్చినవారు అక్కడే గంటల తరబడి వేచి చూడాల్సివస్తోంది. ఈ రకమైన సమస్యలు ప్రభుత్వ కార్యాలయాల్లో దర్శనమిస్తున్నాయి. కావునా అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో ప్రజలు వచ్చినప్పుడు వారు కూర్చోడానికి సరైన సౌకర్యాలు కల్పించాలి. అలాగే అక్కడ తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి.

-లింగనబోయిన మహేష్, జనగామ జిల్లా

## గతం గతః

అప్పుడెప్పుడో వారు అలా ఉండేవారని చెడ్డవారని ఎవరిని పట్టించుకోకుండా ఎవరికి సహాయం చేయకుండా ఉండేవారని అంటుంటారు. అప్పుడెప్పుడో చెడు ప్రవర్తన కలిగి అలావుంటే ఇక ఎప్పటికి అలాగే ఉంటారని ఏముంది? కసాయిలు, కఠినాత్ములు కూడా కరుణామూర్తులుగా, స్నేహశీలురులుగా, సేవా తత్పరులుగా మారిన వారెందరో ఉన్నారు. వ్యక్తులతోనైనా, రాష్ట్రాల్లోనైనా, వేగంతోనైనా మరెక్కడైనా కాని మార్పులు జరగడం సహజం.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఓటు బ్యాంకులుగా ప్రవాస భారతీయులు!

**ప్రవాసీ భారతీయ దివస్ బడా పారిశ్రామికవేత్తల పెట్టుబడిని ఆహ్వానించే ఒక సంపన్నుల కార్యస్థలంగా రూపుదిద్దు కుంటున్నదే కానీ శ్రమ జీవులను ఒక్కతాటికి తీసుకొచ్చే శ్రమైక జీవన సౌందర్యాన్ని ఒకవేదికపై ఆవిష్కరించలేకపోతున్నది. కార్మికుడిగా వెళ్లి ఎన్నో వ్యాపారాల్లో ఉన్నతస్థాయి అందుకున్న మన భారతీయ గల్ఫ్ ప్రవాసీలు, ప్రవాసీ భారతీయ దివస్‌లో ప్రవాసీ సమ్మాన్ అవార్డు అందుకోలేకపోతున్న అంశమేబాధాకరం. ఇలా తమకు జరుగుతున్న అన్యాయాన్ని, తమపై ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఎన్నిసార్లు ప్రభుత్వాల దృష్టికి తెస్తున్నా, పట్టించుకున్న పాపాన పోలేని స్థితిలో తెలంగాణ శాసనసభకు జరుగుతున్న ఎన్నికలలో గల్ఫ్ సంఘాల నాయకులు పోటీలో ఉండాలని నిర్ణయించుకున్నారు. ఎన్నికల్లో నలుగురు గల్ఫ్‌సంఘాల నాయకులు నామినేషన్లు దాఖలు చేయడానికి సిద్ధమైనారు.**



రామకిష్టయ్య సంగనభట్ల

మానవజాతి పరిణామ క్రమంలో వలస ఒక ముఖ్యమైన మార్గం. విశ్వవ్యాప్తంగా నా భారతావని అనే స్వామి వివేకానందుల మాటలను నిజం చేస్తూ భారతీయ మూలాలు లేని మనుషులు లేరు. భారతీయుల మేధాశక్తి ఒక దశలో వలస పోయింది. ఆనకుండా మేధోవలస అనే పరిస్థితి వచ్చింది. మేధా సంపత్తి వైటల్‌కాలర్ ఉద్యోగాల పేరిట యూరోప్ వైపు వలసలు జరిగితే, అపార కండబలం ఉండి శ్రామికులుగా గల్ఫ్‌దేశాలకు నిరక్షరాస్యులైన కార్మికవర్గం విస్తృత స్థాయిలో వలసలు జరిగా యి. వలసల ప్రక్రియ భారత జాతివికాసానికి గణనీయమైన బాటలు పరిచింది. వ్యక్తిగత అభివృద్ధితోపాటు దేశాభివృద్ధి శర వేగంగా జరగడం ప్రారంభమైంది. 90వ దశకంలో వచ్చిన ఆర్థిక సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలు కూడా కొంత అభివృద్ధికి దోహదపడ్డాయి. ఈ వలసలకు అభివృద్ధికి గల ప్రముఖమైన సంబంధాన్ని కాదనలేం. విస్మరించలేం. వలసలను విస్తృత కోణంలో అర్థం చేసుకోగలిగితే ప్రతిఒక్కరి ప్రయోజనాలు నెర వేరుతాయి. సమిష్టి ప్రయోజనాలు మెరుగుపడతాయి. ఒక వైపు ప్రపంచం ఒక కుగ్రామం అయినా నేడు సంపన్న పాశ్చాత్య దేశాల భారతీయుల సేవలు ఇంకా అవసరమైన దేశాలు స్థిర నివాసం ఏర్పర్చుకొనుట కోసం ఎన్నో రాయితీ ప్రయోజనాలు వలస మార్గాలను సులభతరం చేశాయి. అనేక దేశాలలో ప్రవాస భారతీయులు అక్కడి దేశపు చట్టసభల్లో ప్రముఖమైన స్థానాల్ని కైవసం చేసుకుంటున్నారు. వివిధ దేశాల్లో భారత సంతతివారు అందరూ కలిసి దాదాపు మూడు కోట్ల వరకూ వివిధ దేశాల్లో స్థిరపడ్డారు. మాతృదేశ అభివృద్ధికి ఎందరో దేశాభిమానంతోవిశేష కృషి చేస్తున్నారు. నేడు భారతజాతి ప్రగతిలో ప్రవాస భారతీయుల భాగస్వామ్యం చిరస్మరణీయం. గల్ఫ్‌దేశాలకు పెద్ద సంఖ్యలో మనదేశం నుండి కార్మికుల వలసలు 1970 నుండి మొదలై, నేటికీ కొనసాగుతున్నాయి. వీరి ఆర్జన మొత్తం ఈదేశానికి పంపుతున్న నేపథ్యంలో ఆర్థిక సైనికులైన గల్ఫ్‌వలస కార్మికుల వలస జీవితాల్లో గణనీయమైన మార్పు రావాల్సి ఉంది. కార్మికులుగా వలస వెళ్లిన వీరు తిరిగి కుటుంబాన్ని కలవాలి అంటే అది ఒక



గొప్ప విజయమే. ఇట్టి కార్మికులు గల్ఫ్‌నుండి 48 డిగ్రీలపై ఉండే అధిక ఉష్ణోగ్రతలో తమరక్తాన్ని చెమట చుక్కలుగా, ఆపై విదేశీ మారకంగా మార్చి పంపుతున్న క్రమంలో, విదేశీ మారకంతో క్రూడాయిల్, పెట్రోల్ వంటివి కొనడానికి ఉపయోగపడుతున్నాయి. కరోనా నేపథ్యంలో గల్ఫ్ కార్మికులు గమ్యస్థాన దేశంలో బతుకు జీవుడా అని మాతృభూమికి తిరిగి రావడానికి పడిన ఇబ్బందులు వర్ణనాతీతం. ఈ ప్రక్రియలో మొత్తంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించిన తీరు ప్రవాసీ కార్మికులకు వారి సంక్షేమానికి కృషి చేస్తున్న నాయకులకు తీవ్ర నిరాశకు గురి చేసింది. వారి నుండి టాక్స్‌ల రూపంలో అందుకుంటున్న ప్రభుత్వాలు, వారి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి విధానపరమైన నిర్ణయాలు తీసుకున్న దాఖలాలే లేకపోగా వారిని ఓటు బ్యాంక్‌గా మార్చుకుంటూ ఆచరణకు నోచుకోలేని హామీలతో కాలం వెళ్లదీయడం అత్యంత శోచనీయం. కార్మికుల జీవిత భీమా, ఆరోగ్య సంరక్షణ, మృత ధన సహాయం, పునరావాసం పునరేకీకరణ, నైపుణ్యంతో తిరిగి వచ్చిన కార్మికులకు తోడ్పాటు ప్రధానంగా గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డుఏర్పాటు చేయాలని, అప్పుడే ప్రవాసీల కృషికి గుర్తింపుఇచ్చినట్లు అవుతుందని ప్రవాసీ లేబర్ యూనియన్ బాధ్యులు చేస్తున్న అభ్యర్థనలను అరణ్యరోదనలే అవుతున్నాయి. ఒకనాడు ఉన్నత విద్య అనంతరం మోహన్‌దాస్ కరమ్ చంద్ గాంధీ దక్షిణాఫ్రికాకు వెళ్లి న్యాయవాద వృత్తి చేపట్టేలా చేసింది. 1893లో దక్షిణాఫ్రికాకు వెళ్లి మహాత్మాగాంధీ దేశం బానిస రాజులచేతిలో మగ్గిపోతుంది అనేవాస్తవాన్నిగ్రహించి జనవరి 9, 1915న దక్షిణాఫ్రికా నుంచి భారతదేశానికి జాతిపిత మహాత్మాగాంధీ తిరిగివచ్చిన దినం సందర్భంగా మహాత్ముడు ప్రవాసీ నాయకుడే అనే భావనతో ప్రవాస భారతీయుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. కానీ ఈ ప్రవాసీ భారతీయ దివస్ బడా పారిశ్రామికవేత్తల పెట్టుబడిని ఆహ్వానించే ఒక సంపన్నుల కార్యస్థలంగా రూపుదిద్దు కుంటున్నదే కానీ శ్రమ జీవులను ఒక్కతాటికి తీసుకొచ్చే శ్రమైక జీవన సౌందర్యాన్ని ఒక వేదికపై ఆవిష్కరించలేకపోతున్నది. కార్మికుడిగా వెళ్లి ఎన్నో వ్యాపారాల్లో ఉన్నతస్థాయి అందుకున్న మన భారతీయ గల్ఫ్ ప్రవాసీలు, ప్రవాసీ భారతీయ దివస్‌లో ప్రవాసీ సమ్మాన్ అవార్డు అందుకోలేకపోతున్న అంశమేబాధాకరం. ఇలా తమకు జరుగుతున్న అన్యాయాన్ని, తమపై ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఎన్నిసార్లు ప్రభుత్వాల దృష్టికి తెస్తున్నా, పట్టించుకున్న పాపాన పోలేని స్థితిలో తెలంగాణ శాసనసభకు జరుగుతున్న ఎన్నికలలో గల్ఫ్ సంఘాల నాయకులు పోటీలో ఉండాలని నిర్ణయించుకున్నారు. ఎన్నికల్లో నలుగురు గల్ఫ్ సంఘాల నాయకులు నామినేషన్లు దాఖలు చేయడానికి సిద్ధమైనారు. ●

# భారత్, బ్రిటన్ ఆర్థిక సంబంధాలు మెరుగుపడేనా?

డా.కె.ఆసయ్య ఐఐఎస్

ప్రపంచంలోని గ్రేట్ పవర్స్ అన్నికూడా పరిస్థితుల ప్రభావం వలన తమ ఆధిపత్యాన్ని కోల్పోయి ఆధార భూతంగా మారుతున్నాయా? వలస, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ వ్యవస్థతో ఎదిగిన ఆధిపత్య దేశాలు పూర్వ వైభవాన్ని కోల్పోవడం వలన నూతన వసతులు, ఆదాయ మార్గాల కొరకు అన్వేషణలో పడ్డాయి. తరాల అంతరాలతో ఆ దేశాల నాయకత్వం మారుటవలన కూడా నూతన పంథాతో ఆర్థిక వనరులు, వాణిజ్యం, వ్యాపారాల కొరకు వెంపర్లాడుతున్నాయి. అందులో ఒకప్పటి సూర్యుడు అస్తమించని సామ్రాజ్య నేతలైన బ్రిటిషవారు తమ కొనసాగింపు కొరకు గతంలో వలస దేశాలతోఆర్థిక, వాణిజ్య సంపదకు కృషి చేసేవి. బ్రిటిష్ దేశంలో నాయకత్వపు మార్పు, కన్సర్వేటివ్ పార్టీ నాయకత్వానికి ఇండియా సంతతికి చెందిన రిషిసునాక్ ప్రధానమంత్రి అవ్వడం, బ్రిటన్ ఎదుర్కొనే ఆర్థిక మాంద్యాన్ని తగ్గించి పూర్వవైభవాన్ని పొందుటకు, తమ స్థితిని మెరుగుపరుచుటకు ప్రయత్నిస్తున్నారు. మిస్టర్ సునాక్, ఎంపి, కన్సర్వేటివ్ పార్టీ నాయకుడిగా ఎంపిక అయిన తర్వాత బ్రిటన్ ఆర్థికస్థితిని గూర్చి శతవిధాలుగా ప్రయత్నం చేస్తున్నారు. బ్రిటిష్ పార్టీలు, నాయకులు చోద్యం చూస్తున్నాయి. ఒకప్పటి బ్రిటిష్ వలస దేశం ఇండియా సంతతి నేటి బ్రిటిష్ దేశపాలన చేయనున్న తరుణంలో మూడో ప్రపంచ దేశాలన్ని మద్దతు పలకాలి. నేడు ప్రపంచాన్ని శాసిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సు వనరులు, సహజ సంపద, విజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఒకప్పటి వలసలు ఎదిగాయి. అందులో ఇండియా ఒకటి అన్నా అతిశయోక్తికాదు. బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థ ఐరోపా దేశాల ఆర్థిక వ్యవస్థలతో ముడిపడి ఉంది. ఈ దశాబ్దపు మొదటిలో కొవిడ్-19తో అన్ని దేశాలు నష్టపోయాయి. బ్రెక్సిట్ బ్రిటన్ ఐరోపా యూనియన్ నుండి వైదొలగడం వలన తన భారాన్ని కొంత తగ్గించుకొన్నది. బ్రెక్సిట్ ఐరోపా యూనియన్ దేశాలు ఏ వీసాలు, పాస్‌పోర్టులు లేకుండా బ్రిటన్‌కు వచ్చి కార్యకలాపాలు కొనసాగించవచ్చు. అందువలన బ్రిటన్‌లోని స్థానికులు కొన్ని వసతులు కోల్పోయేవారు. ఐరోపా దేశాల వారు బ్రిటన్‌లో ఉద్యోగాలు, ఉపాధిపొందుతూ స్థానికులతోపాటు పోటీపడేవారు. అంతేకాకుండా బ్రిటన్ వాణిజ్య వ్యాపారంలో కూడా పాలుపంచుకోవడం వారికి నచ్చలేదు. దానితో ఐరోపా యూనియన్ నుండి వైదొలగడం మంచిదని కన్సర్వేటివ్‌పార్టీ కోరింది. దానితో కన్సర్వేటివ్ పార్టీ నాయకుడిగా జాన్‌పాల్ ఎన్నికయ్యారు. ఆయన జర్నలిస్టులు, పాత్రికేయ వృత్తిలో ఘనుడు. దానితో తన ఆలో




చలను అమలు చేయడానికి పూనుకొన్నారు. బ్రిటన్‌లోని భూస్వాములకు కన్సర్వేటివ్ నాయకుని పాలన నచ్చలేదు. మొదటి టర్మ్‌లో బాగా పనిచేశారు. రెండోసారి పదవికాలంలో సాధారణ ద్రవ్యోల్బణం బ్రిటన్ ఆర్థికస్థితిని కోలుకోకుండా చేసింది. అంతేగాక జాన్‌స్టాన్ కన్సర్వేటివ్ పార్టీ ప్రతినిధులలో నమ్మకాన్ని కోల్పోవడమే కాక ఇతర స్కామ్‌లలో ఇరుక్కోవడం. కొవిడ్-19 ప్రపంచ ప్రజలను ఇబ్బందులు పాలుచేయడమేకాక ఎనిమిది మిలియన్ ప్రజల ప్రాణాలు తీసుకొంది. ఆర్థికంగా దెబ్బతీసింది. ఐరోపా దేశాలన్నింటి మీద దీని ప్రభావం పడింది. అదే సమయంలో రిషిసునాక్ ప్రధాని అయ్యాక బ్రిటన్‌ను చాకచాక్యంగా ముందుకు నడిపిస్తున్న తరుణంలో రష్యా- ఉక్రెయిన్ యుద్ధం వచ్చింది. ఆ యుద్ధ ప్రభావం బ్రిటన్ వాణిజ్య, వ్యాపారాల మీద పడింది. అదే విధంగా బ్రిటన్ రాణి మరణం, చార్లెస్3 బ్రిటన్ రాజు కావడంతో చకచక జరిగిపోయాయి. రిషిసునాక్‌కు బ్రిటన్ ఆర్థికమంత్రిగా అనుభవం ఉంది. బ్రిటన్ దేశ వ్యాపారాలన్నీ ఐరోపా యూనియన్ దేశాలతో సంబంధం కలిగి ఉన్నాయి. బ్రిటన్ అన్ని దేశాలకు మాతృక. బ్రిటన్ రాజు, లేక బ్రిటన్ రాణిలే బ్రిటన్ వ్యాపారంలోను దేశ వ్యవహారాల్లో భాగస్వాములు. బ్రిటన్ ఆర్థికంఅంతా రాజరికం చుట్టు తిరుగుతుంది. బ్రిటిష్ ప్రజలు కావాలని రాజరికాన్ని కొనసాగిస్తూనే పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను కొనసాగిస్తున్నది. బ్రిటన్ సుసంపన్నదేశం. ప్రపంచంలోని వలస ఆధిపత్య సామ్రాజ్యవాదాన్ని నడిపిస్తూ పెట్టుబడిదారీ వ్యవస్థతో నడుస్తున్న దేశం. అమెరికా తరువాత అంత ప్రభావంకలిగిన దేశం. బ్రిటన్ పెద్ద దేశాల ఆధిపత్యానికి తలమానిక. సంస్కరణలకు పుట్టినిట్లు. మాగ్నాకార్టా 1215తో అంకిత రాజ్యాంగం కలిగిన, విజయవంతమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్యంతో కూడుకొన్నది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి తల్లివంటిది. నేడు ఆ సామ్రాజ్యంలో భాగమైన భారత్ సంతతికి చెందిన రిషిసునాక్ ప్రధాని కావడం. బ్రిటిష్ దేశాన్ని ఆధిపత్యం వహించడం ఎంతో శ్రేష్టమైన చర్య. బ్రిటన్ ఇండియా సంబంధాలు చెరగనివి. భారత్ అభివృద్ధికి బ్రిటన్ విద్య, భాష, సంస్కృతులకు పట్టణాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నది. యుకె ప్రధాని రిషిసునాక్ ఇండో బ్రిటన్ వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకున్నారు. బ్రిటిష్ ఇండియా ప్రజల మధ్య ఆర్థిక సంబంధాలను పెంపొందించుకొనుటకు కృషి జరుగుతూ ఉంది. ఇండియామార్కెట్‌లో బ్రిటిష్ న్యాయం, అకౌంటెన్సీ ద్వారా వ్యాపారలావాదేవీలు పెంచుకొన్నవి. వృత్తి సర్వీసులను ఇండియా, యూకె, ఇండియా-ఆస్ట్రేలియాతో పెంపొందించుకొంటున్నాయి. బ్రిటిష్ ప్రతిపక్ష పార్టీ అయిన బ్రిటన్ లేబర్‌పార్టీ కన్సర్వేటివ్ ప్రధాని రిషిసునాక్ ప్రతిపక్ష లేబర్ పార్టీ నాయకుడు కెయిన్ స్టార్మర్ ప్రకారం బ్రిటన్ ఓటరు మార్పు కోరుకున్నట్లు పేర్కొన్నారు. బ్రిటన్ తన వ్యాపారాలను కాపాడుకొనేందుకు అమెరిక బాటను అనుసరించుతున్నది. అటు రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలోను, ఇజ్రాయిల్, హమాస్ యుద్ధంలో బ్రిటన్ తన ప్రముఖ పాత్రను పోషించనున్నది. ●

# సైన్స్‌రంగంలో పరిశోధనలు ప్రపంచానికే ఆదర్శం



సుంకవల్లి సత్తిరాజు

ఒకప్పటి సమాజంలో ప్రపంచంలో ఎవరైనాగొప్ప వ్యక్తులుంటే వారిని, వారి సేవలనుగుర్తించి గౌరవించేది. అలాంటి వ్యక్తులు ఏ రంగంలో కృషిచేసినా వారి కృషికి నీరాజనాలర్పించేది. అక్షరాస్యత అతి తక్కువగా ఉండే నాటి సామాజిక వ్యవస్థలో సామాన్య జనం సైతం ప్రపంచ గమనాన్ని మార్చిన ప్రముఖులు గురించి తమ పిల్లలకు కథలుగా వినిపించేవారు. నాటి విద్యార్థులు సైతం వివిధరంగాలకు చెందిన వ్యక్తులగురించి ప్రపంచానికి వారి ద్వారా ఒనగూడిన ప్రయోజనాల గురించి పుస్తకాల్లో చదువుకుని జ్ఞానాన్ని పెంపొందించుకునేవారు. గణిత, భౌతిక, రసాయన, జీవశాస్త్రాల్లో విశేషకృషి చేసిన శాస్త్రవేత్తలను, వారి విజ్ఞాన సంపత్తిని వేనోళ్ల కొనియాడేవారు. దురదృష్టవశాత్తు నేడు ఆ పరిస్థితులు తలకిందులైనాయి. ప్రసార, ప్రచార మాధ్యమాలు, సాంఘిక మాధ్యమాలు, రాజకీయాలు, సినిమాలు, సీరియల్స్‌తో జనజీవితాలను ప్రభావితం చేస్తున్న నేపథ్యంలో వర్తమానంలో మిగతా రంగాలన్నీ సరైన ఆదరణకు నోచుకోలేకపోతున్నాయి. ఆయా రంగాలకు చెందిన వ్యక్తులు, వారి ప్రతిభ దేశానికి వివిధరూపాల్లో వారు చేస్తున్న కృషి, కఠోరశ్రమ, నిజమైన గుర్తింపునకు నోచుకోలేకపోవడం దురదృష్టకరం. ప్రాచీనకాలానికి చెందిన కొందరు వివిధ శాస్త్రాల్లో, పలుఅంశాల్లో ప్రసిద్ధిగాంచారు. నాటికి, నేటికీ ఏనాటికీ చరిత్ర గుండెల్లో సజీవంగా మిగిలే ఉంటారు. ఇప్పటికీ గణితశాస్త్రం అనగానే శ్రీనివాస రామానుజన్ జ్ఞాప్తికి రావడం సహజం. సత్యేంద్రనాథ్‌బోస్, మనముందు, మన మధ్య నడయాడిన అబ్దుల్ కలాం తదితరులు ఎందరో వివిధ రూపాల్లో భారత జాతికి విశేష సేవలందించారు. వీరిని మరవగలమా? 'కనద'ను ప్రాచీన భారత ప్రథమ సహజశాస్త్రవేత్తగా భావిస్తారు. ఆధునిక భారత శాస్త్రవిజ్ఞానానికి ప్రేరణగా మొదటి భారత జాతీయ ప్రొఫెసర్‌గా సర్.సి.వి. రామన్‌గా పిలవబడే చంద్రశేఖర వెంకటరామన్ భౌతిక శాస్త్రంలో అనితర సాధ్యమైన ప్రతిభకనపరచి ఖండాంతర ఖ్యాతి నార్జించాడు. నోబెల్ బహుమతి పొందిన మొదటి భారతీయ శాస్త్రవేత్తగా చరిత్ర సృష్టించాడు. ఇంతటి ప్రతిభగల శాస్త్రవేత్తను స్మరించుకోవడం మన కనీస బాధ్యత. ఒకప్పటికీ, ఇప్పటికీ సైన్స్‌ను గుర్తించడంలోనూ, సైన్స్‌ద్వారా చేకూరిన ఫలితాలను అనుభవించడంలోనూ గణనీయమైన మార్పులొచ్చాయి. సైన్స్‌లేనిదే మానవ మనుగడ లేదు. ఇది అక్షరసత్యం. అయితే విజ్ఞాన శాస్త్ర ఫలాలను ఆరగిస్తూ, అందుకు కారణమైన శాస్త్రవేత్తల కృషిని మరవడం క్షంతవ్యంకాదు. సైన్స్ ప్రపంచ గమనాన్ని మార్చేసింది. మూఢ నమ్మకాలవలన అభివృద్ధి అడుగంటుతుందని, శాస్త్రవిజ్ఞానం సమాజాన్ని పురోగతిలో నడిపిస్తుందని నిరూపితమైనది. ఎంతో మంది తమ ప్రాణాలను బలిపెట్టి, సైన్స్‌కు పట్టిన గ్రహణాన్ని తొలగించారు. తమ పరిశోధనా ఫలితాలతో జనజీవనాన్ని సమూలంగామార్చేశారు. సైన్స్‌కారణంగా ప్రపంచంలో ఎన్నోఆవిష్కరణలు జరిగాయి. సౌకర్యవంతమైన జీవన విధానం అలవడింది. భారతదేశంలోసైన్స్ సాధించిన ప్రగతి, ప్రాచీన కాలం నుండి నేటి ఆధునిక యుగం వరకు భారతీయ శాస్త్రవేత్తలు సాగించినకృషి, పోషిస్తున్న పాత్ర అనిర్వచనీయమైనది. ఎంతో మంది శాస్త్రవేత్తలు భారతీయ ప్రతిభ



ను ప్రపంచానికి చాటిచెప్పి, గుర్తింపు తెచ్చారు. అటువంటి వారిలో సర్ సి.వి రామన్ అగ్రస్థానంలో నిలబడతారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. భౌతిక శాస్త్రంలో విశేష కృషి చేసి, ఆధునిక సైన్స్ రంగంలో నోబెల్ బహుమతి పొందిన మొదటి భారతీయుడిగా సి.విరామన్ ప్రఖ్యాతి గాంచారు. 'రామన్ ఎఫెక్ట్' ద్వారా సర్. సి.వి రామన్ ప్రజ్ఞకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించింది. ఆధునిక భారతీయ సైన్స్‌కు ఆద్యుడిగా జగదీష్ చంద్రబోస్ పేరొందగా 'రామన్ ఎఫెక్ట్' ద్వారా చంద్రశేఖర వెంకటరామన్ ప్రపంచ శాస్త్రవేత్తలను ఆశ్చర్యపరచి అనేక ప్రశ్నలను పటాపంచలు చేసి, తనను అనుమానించి, అవమానించిన వారి నోటితోనే ప్రశంసల వర్షం కురిపించుకున్న అపారమైన మేధాసంపత్తి గల భారతీయ శాస్త్రవేత్త సి.వి.రామన్. భారతీయ ప్రతిభ అణగదొక్కబడుతున్న కాలంలో తన ఆలోచనాపరిధిని సైన్స్‌కు జతపరచి, ఆధునిక శాస్త్రవిజ్ఞానంలో, భౌతికశాస్త్రంలో అంతుబట్టని విషయాలను తన మేధస్సుతో అతి తక్కువ ఖర్చుతో పరిశోధనలు చేసి సత్ఫలితాలు సాధించి భారత ఖ్యాతిని ఇనుమడింప చేసిన చంద్రశేఖర్ వెంకటరామన్ అప్పటి బ్రిటిష్ ఇండియా ఏలుబడిలో ఉన్న మద్రాసు ప్రెసిడెన్సీలో ప్రస్తుత తమిళనాడు రాష్ట్రంలోని తిరుచిరాపల్లివద్ద గల అయ్యన్ పెటాయ్ అనే గ్రామంలో 1888 నవంబరు 7వ తేదీన జన్మించాడు. భౌతిక శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేసిన తన తండ్రి ప్రభావం రామన్‌పై విశేష ప్రభావం చూపించింది. చిన్నవయసులోనే కాంతికి సంబంధించిన వివిధ అంశాలపై తీవ్రంగా అధ్యయనం చేసి కాంతిధర్మాలను విశ్లేషించి రామన్ ఎఫెక్ట్‌కు ఊపిరిపోశారు. రామన్ ఎఫెక్ట్ ఒక అద్భుతమైన పరిశీలనాంశం. మొదట్లో రామన్ ఆలోచనలను, సిద్ధాంతాలను హేళన చేసిన శాస్త్ర ప్రపంచం తుదకు ఆయన పరిశోధనలను ధృవీకరించడం జరిగింది. భారతీయ శాస్త్ర ప్రతిభ ప్రపంచ పటంలో సగర్వంగా తలెత్తుకుతిరిగింది. యువతను సైన్స్ దిశగా ప్రోత్సహించడానికి, శాస్త్ర విజ్ఞానం పట్ల అవగాహన పెంపొందించడానికి రామన్‌కు దక్కిన గౌరవం దోహదంచేసింది. ఒకప్పుడు భారతదేశం మేధాశక్తిని విమర్శించిన దేశాలు నేడు భారతీయ యువతలోని తెలివితేటలనుగుర్తించి తమ దేశంలోని ఉద్యోగాల్లో భారతీయులకు విస్తృత అవకాశాలు కల్పించడం భారతీయులకు గర్వకారణం. భారతదేశం అణు, సాంకేతిక, వైద్య అంతరిక్ష రంగాల్లో సాధిస్తున్న ప్రగతి అత్యద్భుతం. కొవిడ్ మహమ్మారితో అతలాకుతలమైపోతున్న ప్రపంచానికి వ్యాక్సిన్ కనిపెట్టి ఇతర దేశాలకు సరఫరా చేసి, భారత్ తన సత్తా చాటింది. భవిష్యత్తులో కూడా భారతదేశం సైన్స్‌రంగంలో అనేక పరిశోధనలు చేసి ప్రపంచానికి ఆదర్శంగా నిలువగలుగుతుందని ఆశించడంలోఎలాంటి అతిశయోక్తిలేదు. మానవ మస్తిష్కంలో జనించే ఆలోచనలు కార్యరూపం దాల్చి, ఆవిష్కరణలకు దారితీస్తే అలాంటి ప్రక్రియను 'విజ్ఞానం' అని చెప్పవచ్చు. నిప్పుపుట్టించడం, వంటచేయడం, గృహాలు నిర్మించుకోవడం, ఆయుధాలను తయారు చేయడం ఇలా ఒకటేమిటి ప్రతిఆలోచన అర్థవంతమైన ఫలితాలకు దారితీసినక్రమాన్ని సైన్స్‌గా పేర్కొనవచ్చు. విజ్ఞానం అంటేఏమిటో కనీస నిర్వచనం తెలియని రోజుల్లోనే భారతదేశం పలు రూపాల్లో విజ్ఞానం వెల్లివిరిసింది. మేధస్సుకు, నాగరికతకు, విజ్ఞానానికి భారతదేశం పెట్టింది పేరు. అయితే అప్పటి పరిస్థితుల్లో భారతదేశం తన ప్రతిభను ప్రపంచానికి చాటలేకపోయింది. భారతీయుల విజ్ఞానం ఇతర దేశాలకు తరలిపోయింది. అయినప్పటికీ భారతీయుల ప్రతిభ కనుమరుగు కాలేదు. భారతీయుల సైన్స్‌పరిజ్ఞానం దశదిశలా వ్యాపించే రోజులు నెలకొన్నాయి. పురాతన భారతీయ విజ్ఞాన శాస్త్రం కూడా నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందడం గర్వకారణం. ఆధునిక విజ్ఞానశాస్త్రంలో భారతీయ ఉపఖండంలో ఆరాధ్యుడిగా ఆధునిక సైన్స్‌రంగానికి తమానికంగా రామన్ ప్రఖ్యాతి గాంచాడు. రామన్ ఎఫెక్ట్‌కు భారతీయ భౌతిక శాస్త్రానికి ఎనలేని ఖ్యాతినార్జించింది పెట్టింది. జీవించి మరణించడం సహజ ప్రక్రియ. మరణించినా చరిత్రలో సజీవంగా మిగలడం కొంతమందికే సాధ్యం. అటువంటి ప్రతిభావంతుల్లో రామన్ అగ్రగణ్యుడు. ●

# నేపాల్‌లో మళ్లీ భూకంపం



## న్యూఢిల్లీలోనూ ప్రకంపనలు

## ఆరుబయటే వేలమంది బాధితులు

**కట్మాండు/న్యూఢిల్లీ, నవంబరు 6:** నేపాల్‌లో మళ్లీ భూకంపం వచ్చింది. దాని ప్రభావం భారత దేశ రాజధాని ఢిల్లీలోనూ కనిపించింది. సోమవారం నేపాల్‌లో రెక్టర్ స్కేల్‌పై 5.6 నమోదైన తీవ్రతతో భూకంపం సంభవించింది. ఇది మూడు రోజుల్లోనే వచ్చిన రెండో భూకంపం కావడం గమనార్హం. అయితే ఈ తీవ్రత కారణంగా ఢిల్లీతోపాటు మరికొన్ని పట్టణాలను తాకినట్లు తెలిసింది. దీని ప్రభావంతో ఢిల్లీలోని పలు ఇళ్లు, కార్యాలయాల్లో వస్తువులు కదిలినట్లు సమాచారం. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యకు ఉత్తరాన 233 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. కాగా నేపాల్‌లో గత శుక్రవారం రాత్రి 11.47 గంటల సమయంలో భారీ భూకంపం వచ్చింది. 6.4 తీవ్రత నమోదు కావడంతో 157 నిండు ప్రాణాలు బలైపోయాయి. వాయవ్య నేపాల్‌లోని మారుమూల పర్వత ప్రాంతాల్లో సంభవించిన ఈ విపత్తులో గాయాలపాలైన 150 మందిని చికిత్స నిమిత్తం ఆస్పత్రుల్లో చేర్చారు. ఇళ్లు నేలమట్టమైన ఘటనల్లో రుకమ్, జజర్‌కోట్ జిల్లాలు ఎక్కువగా.. శనివారం సాయంత్రం వరకు 159 సార్లు భూప్రకంపనలు సంభవించాయి.

నేపాల్ భూకంప తీవ్రతకు భారత్‌లోని పలు ప్రాంతాలు కంపించాయి. ఢిల్లీతోపాటు యుపి, బిహార్‌లలో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రజలు ఉలిక్కిపడి ఇళ్ల నుంచి బయటకు వచ్చేశారు.

**నేపాల్‌లో పెనుభూకంపంతో నిలువ నీడలేదు.. వీడని భయం!**

పెను భూకంపం బారి పడిన నేపాల్‌లో తలదాచుకునే చోటుకూడా లేక కొన్నివేల మంది ప్రజలు ఆరుబయటే కాలక్షేపం చేస్తున్నారు. రాత్రుళ్లు చలిని తట్టుకోలేక ఇబ్బంది పడుతున్నారు. కళ్ల ముందు ఇంకా విలయమే కదలాడుతుంటే కునుకు రావడం లేదని బాధితులు చెబుతున్నారు. బీటలు వారిన ఇళ్లలోకి అడుగుపెట్టేందుకు వారు సాహసించలేకపోతున్నారు. పదేపదే చిన్నా పెద్దా ప్రకంపనలు కొనసాగుతూనే ఉన్నాయి. సహాయక శిబిరాల ఏర్పాటుకు సరిపడినన్ని టెంట్లు లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. ప్రాణాలు కోల్పోయిన 157 మందిలో 120 మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పశ్చిమ నేపాల్‌లోని పర్వత ప్రాంతాలకు చేరుకోవడం ఇబ్బందికరంగా మారినా సహాయక బృందాలు ఆదివారం ఆ ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. తీవ్రంగా దెబ్బతిన్న రెండు జిల్లాలకు నాలుగు వేల మంది సైనికుల్ని, సాయుధ పోలీసు దళాలను పంపించారు. శిథిలాల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు తొలి 72గంటలు కీలకం కావడంతో దానికిఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లు సైనిక ప్రతినిధి బ్రిగేడియర్ కృష్ణ భండారి తెలిపారు. సైనిక హెలికాప్టర్ల ద్వారా ప్రజలకు సాయం అందించేందుకు నేపాల్ హోంశాఖ ప్రయత్నిస్తోంది. సహాయ, పునరావాస చర్యల్లో విదేశీ సాయాన్ని పొందేందుకు తొందరపడడం లేదని నేపాల్ ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ విషయంలో తగినంత అనుభవం, సామగ్రి తమకు ఉన్నట్లు వివరించాయి. భూకంపాలను తట్టుకుని నిలిచే గృహనిర్మాణాలను ప్రభావిత ప్రాంతాల్లో యేడాదిలోగా చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు.

**రూ. 10 కోట్ల ఔషధాలు, సామగ్రి పంపిన భారత్**

నేపాల్ భూకంప బాధితులను ఆదుకునేందుకు భారత్ తరఫున తొలివిడగా రూ. 10 కోట్ల విలువైన ఔషధాలు, రగ్గులు, టెంట్లు, టార్పాలిన్లు తదితర 11 టన్నుల సహాయక సామగ్రి వాయుసేన రవాణా విమానంలో ఆదివారం కఠ్మాండుకు పంపించినట్లు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు.



## గాజాస్ట్రిప్‌పై ఇజ్రాయెల్ ఐడిఎఫ్ భీకరదాడి

### 450 హమాస్ కేంద్రాలు నేలమట్టం

**గాజాస్ట్రిప్, నవంబరు 6:** ఇజ్రాయెల్ రక్షణ దళాలు.. గాజాస్ట్రిప్‌పై భీకరదాడులు చేశాయి. గత 24 గంటల్లో మెరుపుదాడితో హమాస్ కేంద్రాలను నేలమట్టం చేశాయి. హమాస్‌కు గాజాలో పట్టు ఉన్న ప్రదేశాలపై ఐడిఎఫ్ లక్షిత దాడులు చేసింది. గాజాస్ట్రిప్‌లోని సుమారు 450 ప్రాంతాలపై ఇజ్రాయెల్ దాడిచేసి ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇజ్రాయెల్ భీకర దాడి వల్ల అండర్‌గ్రౌండ్ కేంద్రాలన్నీ దెబ్బతిన్నాయి. హమాస్‌కు చెందిన కేంద్రాలపై విస్తృతస్థాయిలో దాడులు కొనసాగిస్తున్నట్లు ఇజ్రాయెల్ మిలిటరీ పేర్కొన్నది. చాలా భీకరంగా దాడులు జరిగినట్లు హమాస్ కూడా ప్రకటించింది. తాజా దాడుల్లో సుమారు 200 మంది వరకు మరణించి ఉంటారని అంచనా వేస్తున్నారు. హమాస్‌కు చెందిన ఫీల్డ్ కమాండర్లు భారీ సంఖ్యలో ప్రాణాలు విడిచి ఉంటారని ఇజ్రాయెల్ పేర్కొన్నది. బెటాలియన్, బ్రిగేడియర్ స్థాయిల్లో ఉన్న కమాండర్లు హతమైనట్లు తెలిపారు. హమాస్ సీనియర్ నేతలే లక్ష్యంగా దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ చెప్పింది.

## గాజాపై దాడుల వెనుక అమెరికా

### ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ



**టెహ్రాన్, నవంబరు 6:** పాలస్తీనాలోని గాజా ప్రాంతంలో ప్రజలపై దాడులకు ఇజ్రాయెల్‌ను అమెరికా ప్రోత్సహిస్తోందని ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ఆరోపించారు. గాజాపై బాంబు దాడులను తక్షణమే ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇరాక్ ప్రధాని మహ్మద్ షియా అల్ సుదానీతో భేటీ అనంతరం ఇరువురు నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అమెరికా, ఇజ్రాయెల్‌పై ఇబ్రహీం రైసీ తీవ్ర విమర్శలు చేశారు. పాలస్తీనా ప్రజలపై క్రూరమైన దాడులను ప్రోత్సహిస్తూ ఇజ్రాయెల్‌కు అమెరికా సాయం చేస్తోంది. వీలైనంత త్వరగా గాజాలో బాంబు దాడులు ఆగుతాయని మేం నమ్ముతున్నాం. వెంటనే కాల్పుల విరమణ ప్రకటించి, గాజాలోని ప్రజలకు తక్షణ సాయం అందజేయాలి. అమెరికా, యూరోపియన్ దేశాల మద్దతుతో మానవత్వానికి వ్యతిరేకంగా తీవ్రమైన నేరాలకు పాల్పడుతూ ఇజ్రాయెల్ మారణహోమం సృష్టిస్తోంది అని ఇబ్రహీం రైసీ తీవ్ర విమర్శలు చేశారు. పాలస్తీనా ప్రజలపై క్రూరమైన దాడులను ప్రోత్సహిస్తూ ఇజ్రాయెల్‌కు అమెరికా సాయం చేస్తోంది. వీలైనంత త్వరగా గాజాలో బాంబు దాడులు ఆగుతాయని మేం నమ్ముతున్నాం. వెంటనే కాల్పుల విరమణ ప్రకటించి, గాజాలోని ప్రజలకు తక్షణ సాయం అందచేయాలి. అమెరికా, యూరోపియన్ దేశాల మద్దతుతో మానవత్వానికి వ్యతిరేకంగా తీవ్రమైన నేరాలకు పాల్పడుతూ ఇజ్రాయెల్ మారణహోమం సృష్టిస్తోంది అని ఇబ్రహీం రైసీ ఆరోపించారు. కొద్ది రోజుల క్రితం గాజాలో దాడులు చేస్తోన్న ఇజ్రాయెల్‌ను ఒంటరి చేయాలని ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో ఆపరేషన్ దేశాలను ఇరాన్ కోరింది. అంతకుముందు పశ్చిమాసియా పర్యటనలో ఉన్న అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్, ఇరాక్ ప్రధానితో బాగ్దాద్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరాక్, సిరియాలోని అమెరికా దళాలపై జరిగినవి ఇరాక్ ప్రేరేపిత దాడులని బ్లింకెన్ ఆరోపించారు. బ్లింకెన్‌తో భేటీ అనంతరం ఇరాక్ ప్రధాని, ఇరాక్ అధ్యక్షుడితో సమావేశమై గాజాలోని పరిస్థితిపై చర్చించారు.



## బిల్లులపై గవర్నర్లు చర్యలు తీసుకోవాలి

### అనుమతిలో జాప్యంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్య

**న్యూఢిల్లీ,నవంబరు 6 :** రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించిన బిల్లుల అంశం తమవద్దకు చేరకముందే గవర్నర్లు తప్పనిసరిగా వాటిపై చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. అసెంబ్లీలో తీర్మానించి పంపినబిల్లులకు ఆమోదం తెలపడంలో గవర్నర్లు ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారంటూ కొన్నిరాష్ట్రాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పంజాబ్ గవర్నర్ తీరుపై అక్కడి ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ విచారణ సమయంలో భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. బిల్లుకు సంబంధించిన అంశం కోర్టుకు రాకముందే గవర్నర్లు నిర్ణయం తీసుకోవాలిన పేర్కొంది. ఈ క్రమంలో గవర్నర్లకు ఆత్మ పరిశీలన కూడా అవసరమని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. గవర్నర్ వద్ద ఉన్న బిల్లుల పెండింగు అంశంపై పంజాబ్ ప్రభుత్వం దాఖలు చేసిన విషయం పిటిషన్‌ను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారించింది. ఈ అంశం సుప్రీం కోర్టుకు రాకముందే గవర్నర్లు నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయం సుప్రీం కోర్టుకు చేరినప్పుడు మాత్రమే చర్యలు తీసుకోవడానికి ముగింపు పలకాలి. గవర్నర్లకు ఆత్మపరిశీలన కూడా అవసరం వారు ప్రజా ప్రతినిధులుకాదనే విషయాన్ని తెలుసుకోవాలి అని సుప్రీం ధర్మాసం అభిప్రాయపడింది. పంజాబ్ గవర్నర్ తరఫున హాజరైన సొసిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. బిల్లులపై గవర్నర్ చర్యలు తీసుకున్నట్లు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ విషయంలో పంజాబ్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ అనవసరమైందిని అన్నారు. వాదనలువిన్న ధర్మాసనం అసెంబ్లీ ఆమోదించిన బిల్లులకు సంబంధించి పంజాబ్ గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్ తీసుకున్నచర్యలపై తాజానివేదిక అందించాలని సొలిసిటర్ జనరల్ ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 10కి వాయిదా వేసింది.

## ఖండాంతర క్షిపణిని పరీక్షించిన రష్యా

### అణు జలాంతర్గామి నుంచి ప్రయోగం

**మాస్కో, నవంబరు 6:** అణు వార్‌హెడ్లను మోసుకెళ్లే సామర్థ్యమున్న ఒక ఖండాంతర క్షిపణిని రష్యా విజయవంతంగా పరీక్షించింది. సరికొత్త అణు జలాంతర్గామి నుంచి ఈ ప్రయోగం జరిగింది. ఉక్రెయిన్ అంశంపై పశ్చిమ దేశాలతో ఉద్రిక్తతలు పెరుగుతున్న తరుణంలో రష్యా ఈ చర్యకు దిగడం గమనార్హం. ఇప్పటికే అణు పరీక్షల నిషేధ ఒప్పందం నుంచి వైదొలుగుతున్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. ఈ మేరకు ఒక బిల్లుపై ఇటీవల సంతకం చేశారు. అమెరికాతో సమాన స్థాయిని సాధించడానికి ఇది అవసరమని రష్యా పేర్కొంది. తాజా పరీక్షల్లో బులావా అనే క్షిపణిని 'ఇంపరేటర్ అలెగ్జాండర్-3' అనే జలాంతర్గామి నుంచి ప్రయోగించారు. ఆ అస్త్రం.. కంచత్కా ప్రాంతంలోని నిర్దేశిత లక్ష్యాన్ని తాకిందని రష్యా రక్షణ శాఖ పేర్కొంది. ఇంపరేటర్ అలెగ్జాండర్-3.. బొరెయ్ తరగతికి చెందిన జలాంతర్గామి. అది 16 బులావా క్షిపణులను మోసుకెళ్లగలదు.

## పశ్చిమాసియాకు అమెరికా అణుజలాంతర్గామి!



**వాషింగ్టన్,నవంబరు6 :** అమెరికా అత్యంత శక్తివంతమైన అణుశక్తి సబ్‌మెరైన్‌ను పశ్చిమెరైన్‌ను పశ్చిమాసియాలో మొహరించింది. ఈ విషయాన్ని ఆ దేశ సెంట్రల్ కమాండ్ ఓ ట్వీట్‌లో వెల్లడించింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ముదిరే కొద్దీ అమెరికా తన శక్తిమంతమైన ఆయుధ వనరులను పశ్చిమాసియాకు తరలిస్తోంది. ఆ ప్రాంతంలోని దేశాలు ఇజ్రాయెల్‌పై దాడికి దిగకుండా నిలువరించేందుకు ప్రయత్నాలు చేస్తోంది.తాజాగా ఒహియో శ్రేణి అణు జలాంతర్గామిని ఈప్రాంతంలో మోహరించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ట్విటర్‌లో ప్రకటించింది. అమెరికా నౌకదళంలో మొత్తం నాలుగు ఒహియో శ్రేణి జలాంతర్గాములున్నాయి. ఖచ్చితంగా దేనిని అక్కడికితరలించిందో మాత్రం వెల్లడించలేదు. యూఎస్ఎస్ ఫ్లోరిడా మాత్రం ఈ ప్రాంతంలో విధులు నిర్వహిస్తోంది. ఈ జలాంతర్గాముల్లో కనీసం 154 టోమహాక్ క్షిపణులు ఉంటాయి. ఒక గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్‌లో ఉండే వాటి కంటే ఇవి 50 అదనం అన్నమాట దాదాపు 1000 కిలోల వార్‌హెడ్‌తో ఈ క్షిపణులు దాడి చేయగలవు.

2011 ఆపరేషన్ ఒడిస్సా డాన్‌లో భాగంగా యూఎస్ఎస్ ఫ్లోరిడా జలాంతర్గామి దాదాపు 100 టోమహాక్ క్షిపణులను లిబియాపై ప్రయోగించింది. సాధారణంగా బాలిస్టిక్ మిసైల్ సబ్‌మెరైన్ల కదలికలను అమెరికా సైన్యం అత్యంత అరుదుగా మాత్రమే బహిర్గతం చేస్తుంది. తాజాగా సబ్‌మెరైన్ ఫొటోతో సహా సెంట్రల్ కమాండ్ ట్విటర్‌లో పోస్టు చేయడం గమనార్హం. ఇక ఇప్పటికే రెండు అమెరికా విమాన వాహక నౌకలను ఈ ప్రాంతంలో మొహరించింది.

అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకన్ పశ్చిమాసియాలో వివిధ దేశాలకు సుడిగాలి పర్యటనలు జరుపుతున్న సమయంలో ఈ జలాంతర్గామిని పంపడం గమనార్హం. బ్లింకన్ ఆదివారం పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌తో భేటీ అయ్యారు. శనివారం అరబ్ దేశాల విదేశాంగ మంత్రులతో, పాలస్తీనా సీనియర్ అధికారులతో ఆయన జోర్డాన్ రాజధాని అమ్మన్‌లో సమావేశమైన విషయం తెలిసిందే. కొన్ని నెలల క్రితం దక్షిణ కొరియాకు మద్దతుగా యూఎస్ఎస్ మిచిగాన్‌ను పంపిన విషయం తెలిసిందే. ఓ పక్క ఉత్తర కొరియా కవ్వింపు చర్యలు చేపడుతున్న సమయంలో ఈ చర్యతీసుకుంది.

## ఢిల్లీలో ప్రమాదకరస్థాయిలో వాయు కాలుష్యం

### 13 నుంచి 20 వరకూ సరి-బేసి విధానం



**న్యూఢిల్లీ,నవంబరు 6 :** దీపావళికి ముందే ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. దీపావళికి ముందే ఢిల్లీలో వాయుకాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. నవంబర్ 13 నుంచి 20 వరకూ వాహనాలకు రాకపోకలకు సంబంధించి మళ్లీ సరి-బేసి విధానం అమలు కానుంది. మరోవైపు నిర్మాణ పనులకు బ్రేక్ ఇవ్వడంతో పాటు 10,12 తరగతులు మినహా మిగిలిని తరగతులను నవంబరు 10వరకూ నిలిపివేశారు. ఇక సోమవారం ఉదయం 9గంటలకు వాయు నాణ్యతా సూచి ఉందని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది.అయితే గత మూడు రోజులతో పొల్చితే ఇది కాస్త తగ్గినా ఇంకా ప్రమాదకరస్థాయిలోనే ఉంది. అంతకు ముందు వాయు కాలుష్యంపై ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఇవాళ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్‌రాయ్‌తో పాటు రవాణాశాఖ,ఢిల్లీ మున్సిపాలిటీ, పోలీస్, ఇతరశాఖలకు చెందిన సీనియర్ అధికారులు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం జారీచేసిన స్టేజ్ -4 గ్రేడెడ్ రెస్పాన్స్ ప్లాన్ (జిఆర్‌ఎపి) లపై చర్చించిన అనంతరం సరిబేసి విధానాన్ని తిరిగి అమలు చేయాలని, స్కూళ్లను ఈ నెల10 వరకూ మూసివేయాలని నిర్ణయించారు. వాయు కాలుష్య నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై ఈ భేటిలో విస్తృతంగా చర్చించారు.

## ఆప్ ఎమ్మెల్యే అరెస్టు

### సభ మధ్యలో నుండి తీసుకెళ్లిన ఇడి

**చండీగఢ్, నవంబరు 6:** పంజాబ్‌లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే జశ్వంత్‌సింగ్ గజ్జన్‌మజ్రాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోమవారం అరెస్టు చేసింది. మలేర్‌కోట్లా జిల్లాలోని అమర్‌గఢ్‌లో ఈ ఉదయం ఆయన ఓ బహిరంగ సభలో ప్రసంగిస్తుండగా అక్కడకు వచ్చిన ఇడి అధికారులు ఆయనను కస్టడీలోకి తీసుకున్నారు. గతేడాది నమోదైన ఓ మనీ లాండరింగ్ కేసులో ఆయనను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఈ సాయంత్రం ఆయనను మొహాలీకోర్టులో హాజరుపర్చనున్నట్లు ఇడి వర్గాలు వెల్లడించాయి. లూథియానా లోని బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ గతేడాది జశ్వంత్‌సింగ్‌కు చెందిన ఓ కంపెనీపై ఫిర్యాదు చేసింది. ఈ కంపెనీ తమ బ్యాంకుకు రూ.41 కోట్ల మేర మోసం చేసినట్లు ఆరోపించింది. దీనిపై కేసు నమోదుచేసిన సిబిఐ గతేడాది సెప్టెంబరులో జశ్వంత్ నివాసంతో పాటు ఆయన కుటుంబం నిర్వహించే స్కూలు, ఆఫీసులు, ఓ ఫ్యాక్టరీలో సోదాలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో లెక్కల్లో చూపని రూ.16.57 లక్షల నగదు, విదేశీ కరెన్సీ, కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకుంది. ఈ సోదాల ఆధారంగా ఇడి కూడా మనీ లాండరింగ్ కేసు నమోదుచేసింది. ఈ కేసులో విచారణ నిమిత్తం ఇటీవల జశ్వంత్‌కు ఇడి నాలుగుసార్లు సమన్లు జారీ చేసింది. అయితే వాటిని ఆయన నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతోతాజాగా ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు ఇడి వర్గాలు వెల్లడించాయి. ఈ అరెస్టును ఆమ్ ఆద్మీ పార్టీ అధికార ప్రతినిధి మాల్విందర్ కాంగ్ తీవ్రంగా ఖండించారు.

## ఎయిరిండియాకు ఖలిస్థానీ బెదిరింపులు



### కెనాడాకు భారత్ అభ్యర్థన

**న్యూఢిల్లీ, నవంబరు 6 :** ఎయిరిండియా విమానాలకు ఖలిస్తాన్ నుంచి బెదిరింపులు రావడంతో భారత్ తీవ్రంగా స్పందించింది. ఆవిమానాలకు భద్రత కల్పించాలని కెనాడాను కోరింది. ఖలిస్తానీ ఉగ్రవాది హార్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య తర్వాత భారత్ -కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తలు కొనసాగుత్ను వేళ కీలకపరిణామం చోటుచేసుకుంది. ఎయిర్ ఇండియా ప్రయాణికులను హెచ్చరిస్తూ ఖలిస్తానీ ఉగ్రవాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూచేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారంరేపాయి. దీంతో స్పందించిన భారత్.. ఈ విషయాన్ని కెనడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. ఎయిరిండియా విమానాలకు భద్రత పెంచాలని కోరింది. అసలేం జరిగిందంటే. భారత్‌లోని సిక్కు ప్రజలు జాగ్రత్తగా ఉండాలంటూ ఖలిస్థాన్‌వేర్పాటువాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూ గతవారం ఓ వీడియో విడుదలచేయడం తీవ్ర కలకలం రేపింది. అందులో అతడు ఎయిరిండియా ప్రయాణికులకు తీవ్ర హెచ్చరికలు చేయడం తీవ్ర కలకలం రేపింది. అందులో అతడు ఎయిరిండియా ప్రయాణికులకు తీవ్ర హెచ్చరికలు చేశాడు. నవంబరు 19న ఎయిరిండియా విమానంలో ప్రయాణించే వారికి ప్రమాదం పొంచి వుందని అన్నాడు. భారత్‌లోనిసిక్కులెవరూ ఆరోజున ఎయిరిండియా విమానాల్లో ప్రయాణించొద్దని హెచ్చరించారు. ఆరోజున ప్రపంచవ్యాప్తంగా ఏచోటా ఎయిరిండియా విమానాలను అనుమతించబోమని చెప్పాడు. ఇక ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఈ అంతర్జాతీయ విమానాశ్రయం ఆ రోజు మూతపడుతుందని, దాని పేరునూ మార్చేస్తామని వీడియోలో హెచ్చరించాడు. అదే రోజున అహ్మదాబాద్‌లో ప్రపంచ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ జరగనున్నవిషయాన్ని కూడా పన్నూ ప్రస్తావించాడు.ఈ వీడియో తీవ్ర దుమారం రేపడంతో కెనడాలోని భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ దీనిపై స్పందించారు. 'ఈ హెచ్చరికలను సంబంధిత కెనడా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కెనడా -భారత్ మధ్య నడిచే విమానాలకు అదనపు భద్రత కల్పించాలని కోరాం. ఈ విషయమై అధికారులతో చర్చలు జరుపుతూన్నం అని వర్మ ఓ మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు.

ఢిల్లీ నుంచి టొరంటో, వాంకోవర్‌కు ఎయిరిండియా నేరుగా విమానాలు నడుపుతోంది. మరోవైపు కెనడాలో భారత్ దౌత్యవేత్తలకు ప్రమాదం పొంచి ఉందని సంజయ్ వర్మ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఎయిరిండియా విమానాలకు ఖలిస్థానీ హెచ్చరికలు చేయడం కలకలం రేపుతోంది.ఈ పరిమాణాలతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత దిగజారేలా కన్పిస్తున్నాయి. 1985లో ఎయిరిండియా విమానం కనిష్కపై ఉగ్రదాడిజరిగిన విషయం తెలిసిందే. లండన్‌మీదుగా కెనడా నుంచి భారత్‌కు వస్తున్న ఎయిరిండియా విమానం కనిష్క.. ఐరిష్ కోస్ట్ గాల్లో పేలిపోయింది. ఈ ప్రమాదంలో విమానంలో ప్రయాణిస్తున్న329 మంది ప్రాణాలు కోల్పోయారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ వేసిన రాజస్థాన్ సిఎం



**జైపూర్, నవంబరు 6 :** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ సోమవారంనాడు నామినేషన్ దాఖలు చేశారు. సదర్‌పుర అసెంబ్లీ నియోజక వర్గం నుంచి ఆయన నామినేషన్ వేశారు. గెహ్లాట్ వెంట ఆయన కుమారుడు వైభవ్ గెహ్లాట్ నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు.నామినేషన్ వేసే ముందు గెహ్లాట్ తన సోదరి ఆశీస్సులు తీసుకున్నారు. 1998నుంచి సదర్ పర నియోజకవర్గం గెహ్లాట్‌కు కంచుకోటగా ఉంది. 2018 అసెంబ్లీ ఎన్నికలోలన ఈ నియోజవర్గం నుంచి 63 శాతం ఓట్లు ఆయన గెలుచుకున్నారు.ప్రధాన్ సేవక్ (సీఎంగా) తన బాధ్యతలను తాను సక్రమంగా నిర్వర్తించానని, తన అనుభవాన్ని ప్రజాసేవకే వినియోగించానని చెప్పారు. ఇక నిర్ణయం తీసుకోవాల్సింది. ప్రజలేనని గెహ్లాట్అన్నారు. రాజస్థాన్‌లోకాంగ్రెస్ హవా కనిపిస్తోందని, తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలు అనుకుంటూన్నరని చెప్పారు.


**శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానము**
గ్రా॥ చెరువుగట్టు, మం॥ నార్కట్‌పల్లి, జి॥ నల్లగొండ - 508 254, తెలంగాణ.
ఇ-మెయిల్ : aceochervugattu@yahoo.in, ఫోన్: 9100023701, 702.

**టెండరు కమ్ బహిరంగ వేలము ప్రకటన**

లేఖ నెం.: 86/ఎస్.పి.జె.ఆర్.ఎస్.డి./2023 తేది: 06.11.2023

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియపరుచునది ఏమనగా! శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానము, చెరువుగట్టు నందు ఈ దిగువ చూపబడిన కాలపరిమితికి ఈ దిగువ చూపబడిన వివిధ హెచ్-1 మరియు ఎల్-1 వేలము హక్కులను దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి పర్యవేక్షణలో తేది: 22.11.2023, బుధవారము రోజున ఉ.11.00 గంటల నుండి గట్టుపైన మహామండపము నందు నిర్వహించుటకు నిర్ణయించడమైనది. ఇట్టి హెచ్-1 వేలము హక్కులకు మొదటగా బహిరంగ వేలము తదుపరి సీల్డు టెండర్లు నిర్వహించబడును. మరియు ఎల్-1 టెండరు హక్కులకు సీల్డు టెండరు మాత్రమే నిర్వహించబడును. ఇట్టి హెచ్-1 మరియు ఎల్-1 వేలము హక్కులకు టెండరు షెడ్యూలు పొందిన వారు తేది: 22.11.2023 రోజున ఉ.11.00 గంటలకు దేవస్థాన మహామండపము నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అట్టి సీల్డు టెండర్లను అదే రోజు మ.12.00 గంటలకు తెరువబడును. **క్ర.సం., వేలము వివరములు, డిపాజిటు (రూ) తేది: 01.12.2023 నుండి 31.08.2024 వరకు:** (1) శానిటేషన్ సామాగ్రి సప్లయి చేయు హక్కు (ఎల్-1)-20,000.00. తేది: 01.01.2024 నుండి 31.03.2025 వరకు. (2) టోలుగేటు నిర్వహణ హక్కు-3,00,000.00. (3) టాయిలెట్ బ్లాకు నిర్వహణ హక్కు -3,00,000.00. (4) క్యారీబ్యాగులు విక్రయించుకొను హక్కు-1,00,000.00. (5) నందిసర్కిల్ వద్ద షాపు నెం. 2 కిరాయి హక్కు - 50,000.00. (6) నందిసర్కిల్ వద్ద షాపు నెం.3 కిరాయి హక్కు- 50,000.00. (7) నందిసర్కిల్ వద్ద షాపు నెం.4 కిరాయి హక్కు- 50,000.00. (8) నందిసర్కిల్ వద్ద షాపు నెం.6 కిరాయి హక్కు- 50,000.00. (9) పాదరక్షలు భద్రపరుచుకొను హక్కు-20,000.00. తేది: 20.01.2024 నుండి 31.03.2025 వరకు. (10) గట్టుపైన కిరాణా సామాగ్రి విక్రయించుకొను హక్కు-3,00,000.00. (11) కూల్‌డ్రింక్స్ విక్రయించుకొను హక్కు-3,00,000.00. (12) వస్త్రములు సేకరించుకొను హక్కు-1,00,000.00. (13) నంది సర్కిల్ వద్ద షాపు నెం. 5 కిరాయి హక్కు- 50,000.00. (14) అమ్మవారి ఆలయము వద్ద షాపు నెం.1 కిరాయి హక్కు-50,000.00.(15) అమ్మవారి ఆలయము వద్ద షాపు నెం. 4 కిరాయి హక్కు- 50,000.00. తేది: 01.02.2024 నుండి 31.03.2025 వరకు. (16) అన్నదానమునకు కూరగాయలు సప్లయి చేయు హక్కు-20,000.00. (17) గ్యాసు సిలిండర్లు సప్లయి చేయు హక్కు-20,000.00. (18) శేషవస్త్రములు సప్లయి చేయు హక్కు-20,000.00. ఇట్టి సీల్డు టెండరులో పాల్గొనుటకు ఆసక్తి కలవారు తేది: 20.11.2023 మరియు 21.11.2023 రోజులలో కార్యాలయ పనివేళలు ఉ.10.00 గంటల నుండి సా.5.00 గంటల వరకు ఒక్కొక్క షెడ్యూలుకు రూ.500/- చెల్లించి రశీదు పొందగలరు. ఇట్టి టెండరకు సంబంధించిన పూర్తి వివరములు దేవస్థాన కార్యాలయ పని వేళలలో అడిగి తెలుసుకొనగలరు. లేదా దేవస్థాన ఫోన్ నెం. 91000 23701, 9491000701లను సంప్రదించగలరు.

సం/- ఎస్.నవీన్, కార్యనిర్వహణాధికారి, శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానము, చెరువుగట్టు, మం. నార్కట్‌పల్లి.

DIPR.No. 8248-PP/CL/Advt/1/2023-24 తేది: 06.11.2023

# సిఎం అభ్యర్థిపై కాంగ్రెస్‌పార్టీకి స్పష్టత

## బిజెపి ఆడుతున్న ఆటలో బిఆర్ఎస్, ఎంఐఎం పావులు

## కాంగ్రెస్‌కు 70 సీట్లు ఖాయం: గాంధీభవన్‌లో బి-ఫారం పొందిన జగ్గారెడ్డి



సోమవారం గాంధీభవన్‌లో బి-ఫారం తీసుకున్న తర్వాత మీడియాతో మాట్లాడుతున్న జగ్గారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీలో 70కి పైగా సీట్లలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని మాకు ముఖ్యమంత్రి అభ్యర్థిపై స్పష్టత వుందని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం గాంధీభవన్‌లో బిఫారం తీసుకున్న అనంతరం జగ్గారెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ పార్టీ హైకమాండ్ నిర్ణయం మేరకు సిఎం ఎవరనేది నిర్ణయం తీసుకుంటాం. ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లు దుష్ప్రచారం చేసి ప్రజలను తప్పుదారి పట్టించి కాంగ్రెస్ విజయాన్ని ఏ విధంగానైనా అడ్డుకోవాలని బిఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ మాటలు నమ్మొద్దు అని ఆయన కోరారు. రుణమాఫి విషయంలో కెసిఆర్ మాటతప్పినారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.2లక్షలు రుణమాఫి చేస్తాం. నవంబర్ 15 తరువాత కాంగ్రెస్ స్పీడు ఎవరు ఆపలేరని అన్నారు. బిఆర్ఎస్ చెప్పుకోవడానికి ఏ అంశంలేక మళ్ళీ తెలంగాణ వాదాన్నే ముందుకు తీసుకొస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి విషయంలో ఎవరు ఆందోళన పడాల్సిన అవసరంలేదు. సోనియా రాహుల్ మల్లికార్జున ఖర్గే ఆలోచించి అందరి అభిప్రాయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రిని నిర్ణయించి వెల్లడిస్తారని ఆయన తెలిపారు. కెసిఆర్ తొమ్మిది కిస్తీల ముఖ్యమంత్రి అని జగ్గారెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణలో మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం రాదని భయం అనుమానం కెసిఆర్‌కు పట్టుకుంది. ఇది మాటల ప్రభుత్వం అని పల్లెలలో చర్చ జరుగుతోంది. కర్నాటక ప్రభుత్వంపై మిస్‌గైడ్ చేయడం మానుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు., అబద్దాలు చెప్పి బయటపడాలని కెసిఆర్ భావిస్తున్నారు. బిఆర్ఎస్ అనాలో టిఆర్ఎస్ అనాలో తెలియడంలేదని అది ఆవారా పార్టీగా మారిందని అభిప్రాయపడ్డారు. 50 డ్యాములు కట్టిన కాంగ్రెస్ ఎక్కడా ఒక్క డ్యామ్‌కే సినిమా చూపిస్తున్నది అన్నారు. ఎన్నికల కోడ్ వచ్చే ముందు అన్ని వాగ్ధానాలు ఇచ్చారు కానీ ఒక్క జివో కూడా రాలేదు.

తెలంగాణ కోసం ఆత్మహత్య చేసుకున్నవారి కుటుంబాలు గురి ఆలోచించలేదు. ఆకుటుంబాలను ప్రగతి భవన్‌కు పిలిచి ఒక్క పూట కూడా అన్నం పెట్టలేదు. అమరవీరులను ఎందుకు పట్టించుకోవడంలేదని నిలదీశారు. కొందరఉ అమాయకులను చంపి వాళ్ళ చేతిలో చిట్టిలు పెట్టిన వాళ్ళు ఎమ్మెల్యేలు ఎంపిలు అయ్యారన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎందుకు యూనివర్సిటీలకు వెళ్ళడంలేదు. ఎంఐఎం సిన్మా హైదరాబాద్‌లో నడుస్తది ఎంఐఎం, బిఆర్ఎస్, బిజెపి ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు తెలంగాణలో కాంగ్రెస్ రావొద్దని మోడీ కెసిఆర్ వ్యూహరచన చేస్తున్నారు. కవిత జైలుకు వెళ్తదని బండి సంజయ్ రోజు ఉపన్యాసాలు ఇచ్చారని కవిత అరెస్టు డ్రాప్ కాగానే బిజెపి పనిఖతమైందని అన్నారు. నోరు విప్పినందుకు బండిసంజయ్ అవుట్ అయ్యారని బిజెపిలో ఎవరైనా మాట్లాడితే బొందపెడుతారని కాంగ్రెస్‌పార్టీలో స్వేచ్ఛ ఉంటుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ దగ్గర పైసలు లేవని అందరి దగ్గర బొక్కలు తేలినాయ్ నా దగ్గంరికి ఐటి వాళ్ళు వస్తే నా అప్పుల లిస్ట్ ఇచ్చేస్తా ఐటివాళ్లే నాకు పైసలు ఇచ్చి వెళ్ళాలి. బిజెపి బిఆర్ఎస్ కలిసి కాంగ్రెస్‌ను ఒంటరిని చేస్తున్నాయి. ముస్లింలకు ఓవైసి బ్రదర్స్ ఏంచేశారు? సిఎంలు ఎవరు వుంటే వాళ్ళు గొప్ప అంటారు. ఏడుగురు మజ్లీస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టండి. ముస్లింల కోసం ఓవైసి ఏం చేయట్లేదు అల్లా ఇదే చెప్పాడా సచ్చిపోయాక ఏం తీసుకెళ్లగలం మాకు ఓట్లేస్తే మీకు జీవితాలు ఇస్తాం దారుస్సలం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అంటు వ్యాఖ్యానించారు. హరీష్‌రావుకు నిద్ర కరువైంది. నిద్రపట్టక పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నడు. ఆయన వంద పంచులకు నా ఒక్క పంచ్ సమాధానం. ఉప్పుకారం తింటాం కనుక కోపాలు వస్తాయి. రేవంత్ నేను అన్నదమ్ములం ఉప్పుకారం తింటాం కనుక కోపాలు వస్తాయి. అన్నదమ్ముల పంచాయతీ పెట్టుకుంటాం అవుతలవాడు వచ్చి అటాక్ చేస్తే వూర్కొంటామా ? మా పాలసీలు కెసిఆర్ కాపీ కొట్టిండు సైలెంట్ ఓటింగ్ కాంగ్రెస్‌కు ఉంటది. గాంధీ భవన్‌లో ఏఐసిసి రోహిత్ చౌదరి, విశ్వనాత్ కుమార్‌రావు, చామల కిరణ్‌కకుమార్ మెట్టు సాయి తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ కుంగిన ప్రాంతాల్లో మరమ్మతులపై దృష్టి

- నీరులేక బోసిపోయిన లక్ష్మీ బ్యారేజీ
- రెండువేల ఇసుక బస్తాలు కూడా అదుపుచేయని సరస్వతి ఊట

**హైదరాబాద్ నవంబరు 6, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ బ్యారేజిలు ఖాళీ కావడంతో మేడిగడ్డ ఆనకట్టకు సంబంధించిన మరమ్మతు పనులకు ఎల్ అండ్ టి సంస్థ ప్రతినిధులు దృష్టి సారించారు. మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి పిల్లరు కుంగి పోవడంతో బ్యారేజికి చెందిన 57 గేట్లుఎత్తి నీటిని కిందికి విడుదల చేశారు. ఆదివారం ఒక్క గేటు మాత్రమే తెరిచి వుంచారు. ఎగువనుంచి 26వేల 500 క్యూసెక్కుల నీటి ప్రవాహం వస్తున్నది. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వరద ఏడోబ్లాక్ వైపురాకుండా నీటిని మళ్ళించే ప్రయత్నం ఎల్ అండ్ టి ఇంజనీర్లు చేయడం మొదలు పెట్టారు. ప్రస్తుతం లక్ష్మీబ్యారేజి నీరు లేక బోసిపోయింది. మరోవైపు అన్నారం బ్యారేజిలో 38,42 పిల్లరు వద్ద వెంటెట్ ప్రదేశాల్లో బుంగలు పడిఊట రావడంతో వాటిని అరికట్టేందుకు ముందు జాగ్రత్తగా రింగ్‌బండ్ వేశారు. రెండు చోట్ల రెండు అంగుళాలమేరకు ఊట వుండటంతో పడవల ద్వారా 2వేల బస్తాల ఇసుక బండరాళ్ళ సంచులు తరలించి బుంగలు పూడ్చే ప్రయత్నం చేశారు అయినా అక్కడ ఇంకా అదుపులోకి రాలేదు. మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి 20 పిల్లరు కుంగడంతో భారీ శబ్దంతో 18,19,20,21 పిల్లరు మధ్య వంతెన ఒక్క అడుగు మేరకు కుంగిపోయింది. బ్యారేజి పొడవు 1.6మీటరు కాగా మహారాష్ట్ర సమిపంలో 356 మీటర్ల సమీపంలో ఉంది. నీటి పారుదల శాఖ ఇంజనీర్లు డ్యామ్ పరిసరాల్లో అలర్ట్ ప్రకటించారు. తెలంగాణ మహారాష్ట్ర మధ్య రాకపోకలు నిలిపివేశారు.

# 40 మందితో బిజెపి స్టార్ క్యాంపెయినర్ జాబితా విడుదల

## ప్రధానమంత్రి నరేంద్రమోడీతోపాటు కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులకు చోటు

## పార్టీ సీనియర్ నాయకురాలు విజయశాంతికి దక్కనివైనం

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ ఎన్నికలలో బిజెపి అభ్యర్థుల తరుపున ప్రచారానికి పార్టీ ముఖ్యనేతలు రానున్నారు. రాష్ట్రానికి దాదాపు 40 మంది నేతలు ప్రచారంలో పాల్గొంటారని బిజెపి ప్రకటించింది. ప్రధాన మంత్రి నరేంద్రమోడి, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కారి, బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా, యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ వంటి నేతలు రానున్నారు. బిజెపి ప్రకటించిన జాబితాలో తెలుగు రాష్ట్రాకు సంబంధించిన నేతలు సైతం ఉన్నారు. కానీ బిజెపి సీనియర్ నేత విజయశాంతికి మాత్ర చోటు దక్కలేదు. ప్రస్తుతం బిజెపిలో ఇది చర్చనీయాశంగా మారింది. రాష్ట్రం నుంచి కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఈటల, అరవింద్, రాజాసింగ్‌కు అవకాశం వచ్చింది. ప్రచారానికి రానున్న నేతల జాబితా ప్రధానమంత్రి నరేంద్రమోడి, జెపి నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, నితిన్‌క దగ్కారి, యడ్యూరప్ప, కె.లక్ష్మణ్, యోగి ఆదిత్యనాథ్, పీయూష్‌గోయాల్, నిర్మలా సీతారామన్, స్మృతి ఇరానీ, పురుషోత్తం రూపాలా, అర్జున్ ముండా, భూపేంద్రయాదవ్, కిషన్‌రెడ్డి, సాధ్వి నిరంజన జ్యోతి, ఎల్. మురుగన్, ప్రకాష్ జావడేకర్, తరుణ్‌చుగ్, సునిల్ బన్సాల్, బండి సంజయ్, అరవింద్ మీనన్, డికె అరుణ, పి.మురళీధర్ రావు, దగ్గుపాటి పురందేశ్వరీ, రవికిషన్, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, గరికపాటి మోహన్‌రావు, ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, సోయంబాపురావు, రాజాసింగ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బూరనర్సయ్యగౌడ్, గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, దుగ్గాల్య ప్రదీప్‌కుమార్, బంగారు శృతి, కాసం వెంకటేశ్వర్లు యాద్, కృష్ణప్రసాద్‌లు

# దీపావళిలోగా రైతులకు కిసాన్ సమ్మాన్ నిధులు

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం సొమ్ములు దీపావళి లోపుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకు జమ చేయనుంది. ఈ పథకంలో ఆర్థిక సాయం కింద 15వ విడతగా ఈ నెల 12వ తేదీన రైతులకు విడుదల చేసే అవకాశం ఉందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ పథకంలో భాగంగా సన్న, చిన్నకారు రైతులందరకీ ఒక్కొక్కరికి 2 వేల రూపాయల చొప్పున మూడు విడతలుగా సంవత్సరానికి 6 వేల రూపాయల మేర ఆర్థిక సహాయం అందిస్తోంది.

# డబ్బు వైపుంటారా? ధర్మంవైపా?

## కరీంనగర్ ప్రజలకు రాజాసింగ్ సూటిప్రశ్న

## ఓటుకు రూ.20వేలు ఇచ్చేందుకు సిద్ధమైన బిఆర్ఎస్

**కరీంనగర్, ప్రభాతవార్త:** ధర్మం కోసం, ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తున్న కరీంనగర్ ఎంపి బండి సంజయ్ పక్షాన ఉంటారా? లేక డబ్బు వైపు ఉంటారా ఓటర్లు, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. అవినీతి, అక్రమాలతో వేల కోట్లు సంపాదించి ఓటుకు రూ.20వేలు పంచేందుకు బీఆర్ఎస్ అభ్యర్థి సిద్ధమయ్యారని ఆయన ఆరోపించారు. సోమవారం కరీంనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీజేపీ తరుపున బండి సంజయ్ నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా రాజసింగ్ కరీంనగర్ పర్యటించారు. సంజయ్ నామినేషన్ సందర్భంగా ఎన్టీఆర్ చౌరస్తా నుండి వేలాది మంది యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజసింగ్ మాట్లాడుతూ.. కరీంనగర్ పెద్దన్న బండి సంజయ్ నామినేషన్ కార్యక్రమానికి రావడం ఆనందంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్‌ను గద్దె దించేందుకు బండి సంజయ్ కంకణం కట్టుకుని 15 వందల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని తెలిపారు. బండి సంజయ్ పోటీ చేస్తున్నడని తెలియగానే దారుస్సలాం పోయి సలాం చేశారని అన్నారు. మంత్రి గంగుల కమలాకర్ ఓటమి ఖాయమైంది. నియోజకవర్గం నుండి తప్పుకుంటే మంచిదనీ ఎద్దేవా చేశారు. బండి సంజయ్ గెలుపును ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. గంగుల అవినీతికి అంతులేకుండా పోయిందన్నారు. గుడి, బడి, గ్రానైట్ సహా



ఎందులో చూసినా అవినీతే వ్యాఖ్యానించారు. బండి సంజయ్ వ్యక్తి కాదని, ఓ శక్తి అని ఆ శక్తి మీద పోటీ చేయాలంటే ప్రత్యర్థులు డబ్బు బలంతో ఆశచూపుతారనీ అన్నారు. కరీంనగర్ ఓటర్లకు దండం పెట్టి కోరుతున్నా, మీకు డబ్బు ముఖ్యమా? ధర్మం ముఖ్యమా? ఆలోచించండని కోరారు. ధర్మంవైపు నిలబడ్డ బండి సంజయ్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఓటుకు 20వేలు ఇచ్చేందుకు గంగుల సిద్ధమైయ్యాడని ఆరోపించారు. ఆ డబ్బుతో 5 ఏళ్లు బతకగలరా? ప్రజలు ఆలోచించాలన్నారు. ఒవైసీకి కరీంనగర్ ఎంఐఎం అభ్యర్థిని పోటీ చేయించే దమ్ముందా అని ప్రశ్నించారు. వారికి చేతగాక ఇంకో వ్యక్తికి మద్దతిస్తున్నరా అని అన్నారు. మైనార్టీలు ఒకసారి ఆలోచించండి ట్రిపుల్ తలాఖ్ తెచ్చి ముస్లిం మహిళలు గర్వపడేలా చేసింది బీజేపీ అని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సంజయ్ కోసం పనిచేసి బంపర్ మెజారిటీతో గెలిపించి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి పంపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌తోపాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రవలిక ఆత్మహత్య కేసులో మరో ట్విస్ట్

## శివరాం బెయిల్ రద్దు పిటిషన్‌ను ఉపసంహరించుకున్న పోలీసులు

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో సంచలనం రేపిన వరంగల్‌కు చెందిన ప్రవలిక అనే విద్యార్థిని ఆత్మహత్య కేసులో సోమవారం నాడు మరో టి వ్స్ట్ చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రవలిక ప్రియుడు శివరాం రాథోడ్‌ను నిందితుడుగా చూపుతూ అతన్ని చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేయడం తెలిసిందే. అయితే అతనికి కోర్టు వెంటనే బెయిల్ మంజూరు చేయడం విదితమే. శివరాం రాథోడ్‌కు నాంపల్లి కోర్టు బెయిల్ ఇవ్వడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన పోలీసులు ఈ బెయిల్‌ను రద్దు చేయాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శివరాం రాథోడ్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. దీనిపై కోర్టులో వాదనలు జరగాల్సి వున్న తరుణంలో సోమవారం మధ్యాహ్నం పోలీసులు నాంపల్లి కోర్టుకు హాజరై శివరాం రాథోడ్ బెయిల్ రద్దు పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. పోలీసులు హఠాత్తుగా తీసుకున్న ఈ నిర్ణయం ప్రవలిక కుటుంబ సభ్యులకు షాక్‌కు గురిచేసింది.

# రూ.25కే కిలో ఉల్లిగడ్డలు

## రిటైల్ మార్కెట్ల ద్వారా సబ్సిడీపై కేంద్రం సరఫరా

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** సామాన్యులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ అందించింది. గత కొన్ని రోజులుగా సెంచరీకి చేరిన ఉల్లి ధరలను నియంత్రించే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా ఉల్లి పాయలను సబ్సిడీపై కేంద్రం విక్రయించనుంది. క్రమేపీ పెరుగుతున్న ఉల్లి ధరల నేపథ్యంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ కిలో 25 రూపాయలకే అందించాలని నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా రిటైల్ మార్కెట్లలోకి లక్ష టన్నుల ఉల్లి పాయలను తరలించనున్నట్లు కేంద్రం ఆహార, వినియోగదారుల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

ఇందుకోసం రిటైల్ అవుట్ లెట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. ఈ అవుట్ లెట్లలో రాయితీతో కిలో 25 రూపాయలకు అందించనున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో ఉల్లి 80 రూపాయల నుండి



100 రూపాయల వరకూ రేటు పలుకుతోంది. దీంతో నిత్యావసరమైన ఉల్లిని సామాన్యులు కొనలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఉల్లి ధరలు తగ్గేవంత వరకూ రాయితీతో ప్రజలకు 25 రూపాయలకు అందించనున్నట్లు పేర్కొంది. కాగా అక్టోబరు 28వ తేదీన ఉల్లి పాయల ఎగుమతి ధరను కేంద్రం పెంచడం, ఖరీఫ్ పంట మార్కెట్‌ల్లోకి రావడంతో పాటుగా, కేంద్రం లక్ష టన్నుల ఉల్లిని విడుదల చేయడంతో మార్కెట్లలో హోల్ సేల్ ధరలపై వీటి ప్రభావం ఉంటుందని, ఫలితంగా ఉల్లి ధరలు తగ్గే అవకాశం ఉందని వెల్లడించింది.

# కోమటిరెడ్డి రాజగోపాల్‌తోపాటు మరో 23 మందికి బి-ఫారం

## చేవెళ్లలో అభ్యర్థిని మార్చే యోచనలో అధిష్ఠానం, బి-ఫారం నిలిపివేత

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** గాంధీభవన్‌లో బి ఫారం పంపిణీ కార్యక్రమం సోమవారం కూడా జరిగింది. ఏఐసిసి పరిశీలకులు దీపాదాస్‌మున్షి సెక్రటరీ రోహిత్ చౌదరి, విశ్వనాథ్ టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌రెడ్డిలు బిఫారంలు ఎన్నికల బరిలో నిలిపేందుకు కాంగ్రెస్ ఎన్నికల కమిటి ఎంపిక చేసిన అభ్యర్థులకు అందజేశారు. మునుగోడు అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బిఫారం ఆయన కార్యాలయం సిబ్బంది స్వీకరించారు. నకిరేకల్ వేముల వీరేశం, ఆలేరు అభ్యర్థి బీర్ల ఐలయ్య బిఫారం పొందారు. ఇబ్రహింపట్నం మల్‌రెడ్డిరంగారెడ్డి బిఫాం టిపిసిసి జనరల్ సెక్రటరీ చిలుక మధుసూధన్ తీసుకొని వెళారు. మొత్తంగా సాయంత్రం వరకు 29 మంది అభ్యర్థులకు నామినేషన్లు వేయడానికి వీలుగా బిఫారం పంపిణీ చేశారు. ఇదిలా వుంటే చెవెళ్ళ అభ్యర్థిని తప్పించే యోచనలో కాంగ్రెస్‌ఉన్నట్లు తెలిసింది, చేవెళ్ల స్థానం బీమ్ భరత్‌ను ప్రకటించారు.

సోమవారం బీ ఫారం పొందేందుకు వచ్చిన బీమ్ భరత్ అది ఇవ్వకపోవడంతో రిక్తహస్తంతో వెళ్ళారు. చేవెళ్ళలో ప్రత్యామ్నయ అభ్యర్థిని ఎంపికచేయనున్నారు,

# పత్తికి నాణ్యత నియంత్రణ

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** పత్తి ఉత్పత్తుల నాణ్యతను మరింత పెంచేందుకు వ్యవ సాయ మంత్రిత్వ శాఖ చర్యలు చేపట్టింది. నాణ్యత లేని పత్తి దిగుమతులను తనిఖీ చేయడం, దేశంలోని వస్త్ర ఎగుమతు నాణ్యతను మెరుగుపరిచే లక్ష్యంతో పత్తి బేళ్లకు క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ (క్యూసిఒ)ను జారీ చేసింది. పత్తి బేళ్ల కోసం క్యూసిఒను విడుదల చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. దేశీయంగా ఉత్పత్తి చేయబడిన పత్తి నాణ్యతను తనిఖీ చేయడం రైతులకు, పరిశ్రమలకు ప్రయోజనకరంగా ఉంటుందనే ఉద్దేశంతో బిఐఎస్ నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యతను క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ నిర్ధారిస్తుంది. ఈ ఆర్డర్‌ల కింద ఉన్న వస్తువులను బిఐఎస్ గుర్తు లేకుండా ఉత్పత్తి చేయడానికి, విక్రయించానికి లేదా దిగుమతి చేసుకునేందుకు అనుమతించబడదని స్పష్టం చేసింది. కాగా కాటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సిఎఐ) అంచనా ప్రకారం 2022-23 సంవత్సరంలో పత్తి ఉత్పత్తి అంచనాను 33 మిలియన్ బేళ్లకు (ఒక్కొక్కటి 170 కిలోలు) పరిమితం చేసింది. కాగా దేశంలో అత్యధికంగా పత్తి సాగు చేసే మూడు రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి కావడం విశేషం. మహారాష్ట్ర, గుజరాత్‌తో పోటీ పడుతూ తెలంగాణ రైతులు అత్యధిక విస్తీర్ణంలో పత్తిని సాగుచేస్తూ ఉత్పత్తి చేస్తున్నారు.

# ఎల్‌బి స్టేడియంలో ప్రధాని మోడీ సభకు భారీ బందోబస్తు




ప్రధాని మోడీ సభ నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలకు సంబంధించి పోలీసు శాఖ విడుదల చేసిన ఫొటో

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** నగరంలోని ఎల్‌బి స్టేడియంలో మంగళవారం సాయంత్రం ప్రధాని నరేంద్ర మోది పాల్గొననున్న బహిరంగ సభకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఎల్‌బి స్టేడియంను ఎస్‌పిజి కమెండోలు తమ స్వాధీనంలోకి తీసుకోగా వారికి సహకరించేందుకు సిటీ పోలీసులు రంగంలో దిగారు.

- స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

భద్రతా ఏర్పాట్లను కొత్వాల్ సందీప్ శాండిల్యాతో పాటు శాంతి భద్రతల అదనపు కొత్వాల్ విక్రం సింగ్ మాన్ సహా ఇతర అధికారులు స్వయంగా పర్యవేక్షిం చసాగారు.

స్టేడియంలో ఏర్పాటు చేసిన వేదికపై మోది సహా ఎవరెవరు వుండాలనే దానిపై ఇప్పటికే పోలీసు అధికారులు బిజెపి నాయకులకు స్పష్టత ఇచ్చారు. వేదికపై ముందుగా నిర్ణయించిన వారు మినహా ఇతరులను అనుమతించబోమని పోలీసు అధికారులు తెలిపారు. మోది పాల్గొననున్న వేదిక సహా మొత్తం స్టేడియాన్ని ఎస్‌పిజి కమెండోలు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

**ప్రధాని మోడీ సభ నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు**

ఇదిలావుండగా ప్రధాని మోది పాల్గొననున్న బహిరంగ సభ నేపథ్యంలో ఎల్‌బి స్టేడియం పరిసరాలలో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి ఎని మిది గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ మేరకు సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు ఆదేశాలు జారీ చేశారు. ఆంక్షల వివరాలు ఇలావున్నాయి.

1. బషీర్‌బాగ్ చౌరస్తా నుంచి బాబు జగజీవన్ రాం విగ్రహం చౌరస్తా వైపు ఎలాంటి వాహనాలను అనుమతించరు. ఈ వాహనాలను ఏ.ఆర్ పెట్రోల్ బంక్ మార్గం నుంచి రవీంద్ర భారతి, నాంపల్లి వైపు మళ్లిస్తారు.
2. గన్‌ఫౌండ్రీ నుంచి బాబు జగజీవన్ రాం విగ్రహం చౌరస్తా వైపు ఎలాంటి వాహనాలను అనుమతించరు. ఈ వాహనాలను చాపెల్ రోడ్డు వైపు మళ్లిస్తారు.
3. ట్యాంక్‌బండ్ నుంచి బషీర్‌బాగ్ వైపు ఎలాంటి వాహనాలను అనుమతించరు. ఈ వాహనాలను లిబర్టి మీదుగా హిమాయత్‌నగర్ వైపు మళ్లిస్తారు.

**బిజెపి సభకు వచ్చే వారికోసం వాహనాల పార్కింగ్ కేంద్రాలు**

1. సికింద్రాబాద్, ట్యాంక్‌బండ్ మార్గం నుంచి వచ్చే వాహనాలు అయకార్ భవన్ వద్ద ప్రజలను దించివేసి ఎన్టీఆర్ స్టేడియంలోని పార్కింగ్ కేంద్రంలో నిలపాల్సి వు ంటుంది.
2. మెహదీపట్నం, లక్‌డికాపూల్ నుంచి వచ్చే వాహనాలు పబ్లిక్‌గార్డెన్స్ వద్ద ప్రజలను దించివేసి పబ్లిక్‌గార్డెన్స్‌లోని పార్కింగ్ కేంద్రంలో నిలపాల్సి వుంటుంది.
3. ఎల్‌బి నగర్, దిల్‌సుక్‌నగర్ నుంచి వచ్చే వాహనాలు పబ్లిక్‌గార్డెన్స్ వద్ద ప్రజలను దించివేసి ప్రజలను దించివేసి నిజాంకాలేజిలోని పార్కింగ్ కేంద్రంలో నిలపాల్సి వుంటుంది.
4. ముషీరాబాద్, అంబర్‌పేట్, హిమాయత్‌నగర్ నుంచి వచ్చే వాహనాలు నిజాం కాలేజి వద్ద ప్రజలను దించివేసి ప్రజలను దించివేసి నిజాం కాలేజి గ్రౌండ్స్‌లోని పా ర్కింగ్ కేంద్రంలో నిలపాల్సి వుంటుంది.
5. సభకు వచ్చే విఐపిల వాహనాలు స్టేడియం సమీపంలోని టెన్నిస్ కోర్టులో ఏర్పాటు చేసిన పార్కింగ్ కేంద్రంలో నిలపాల్సి వుంటుంది.
6. మీడియా వాహనాలను మహబూబియా కాలేజిలో ఏర్పాటు చేసిన పార్కింగ్ కేంద్రంలో నిలపాల్సి వుంటుంది.

## సిఎం కెసిఆర్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్య

### తప్పిన ప్రమాదం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 6:** బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. అయితే ప్రమాదం తప్పింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరకద్ర ప్రజా ఆశీర్వాద సభకు వెళ్తుండగా... సాంకేతిక సమస్య రావడంతో పైలట్ అప్రమత్తమయ్యారు. వెంటనే హెలికాప్టర్‌ను మార్గమధ్యం నుంచి తిరిగి ఎర్రవల్లిలోని సిఎం వ్యవసాయ క్షేత్రానికి మళ్లించారు. సురక్షితంగా ల్యాండింగ్ చేశారు. ఈ నేపథ్యంలో సిఎం కెసిఆర్ మరో ప్రత్యామ్నాయ హెలికాప్టర్‌ను ఏవియేషన్ సంస్థ ఏర్పాటు చేసింది. హెలికాప్టర్ రాగానే బిఆర్ఎస్ అధినేత,సిఎం కెసిఆర్ దేవరకద్ర నియోజకవర్గ పర్యటనకు బయలుదేరి వెళ్లారు.

## గిరిజన ఉద్యమ నేత గుగులోతు ధర్మా మృతికి సిపిఎం సంతాపం

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** గిరిజన ఉద్యమ నేత, సీపీఐఎం భద్రాద్రి కొత్తగూడం జిల్లా సీనియర్ నాయకులు కామ్రేడ్ గుగులోతు ధర్మా నాయక్ మరణం పట్ల సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటించింది. అనారోగ్యంతో మరణించిన ధర్మా కుటుంబ సభ్యులకు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సానుభూతి తెలిపారు. దశాబ్దాల పాటు గిరిజన ఉద్యమానికి నాయకత్వం వహిస్తూ వారి సమస్యలపై నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. జెడ్‌పీటీసీగా జూలూరు పాడు మండల ప్రజలకు ఎనలేని సేవ చేశారని కొనియాడారు. గిరిజన తండాల్లో, దళిత వాడల్లో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడారని తమ్మినేని గుర్తు చేశారు. గిరిజన, వ్యవసాయ, కార్మిక రంగాల్లో పనిచేస్తూ ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న నాయకుడు ధర్మానాయక్ అని తమ్మినేని వీరభద్రం కొనియాడుతూ ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు.

## స్కామ్లీ పేరుతో ఎక్స్ వేదికపై తెలంగాణ కాంగ్రెస్ ట్వీట్

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** స్కామ్లీ పేరుతో ఎక్స్ వేదికపై తెలంగాణ కాంగ్రెస్ కెసిఆర్ కుటుంబంను లూటర్‌గా, లీకర్‌గా, డీలర్‌గా, చీటర్‌గా చిత్రీకరించిన చిత్రాలను ట్వీట్ చేసింది. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు లూటర్‌గా, ఐటి మంత్రి కెటిఆర్‌ను లీకర్‌గా, ఎమ్మెల్సీ కవితను డీలర్‌గా, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావును చీటర్‌గా చిత్రీకరించిన చిత్రాలను సామాజిక మాధ్యంలో విడుదల చేశారు. 'ఎక్స్' వేదికపై రాజకీయ విమర్శలు ప్రతి విమర్శలు ఎన్నికల వేళ పెరిగిపోతున్నది.

# సిపిఐకి కొత్తగూడెం

### కాంగ్రెస్, సిపిఐ సమన్వయ కమిటీని ఏర్పాటు చేయనున్నాం: కూనంనేని

### సిపిఐ కార్యాలయానికి వెళ్లిన టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్య పొత్తు ఒక కొలిక్కి వచ్చింది. అయితే కాంగ్రెస్‌తో కేవలం సీపీఐ మాత్రమే పొత్తు కొనసాగిస్తుండగా.. సీపీఎం స్వతంత్రంగానే పోటీ చేయనుంది. సీపీఐకి పొత్తులోలన భాగంగా ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం అసెంబ్లీ స్థానం కేటాయించినట్టు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి తెలిపారు. సీపీఐ పెద్ద మనసుతో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్, సీపీఐ పొత్తుల్లో భాగంగా కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు రేవంత్‌రెడ్డి సోమవారం మధ్యాహ్నం సీపీఐ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌కు వెళ్లారు. సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో కలిసి చర్చించారు. చర్చల అనంతరం కాంగ్రెస్, సీపీఐ నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సీపీఐ పొత్తు కుదిరినట్టు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి తెలిపారు. పొత్తులో భాగంగా కొత్తగూడెం నుంచి సీపీఐకి పోటీ చేస్తుందని తెలిపారు. కొత్తగూడెంలో సీపీఐ విజయానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు.

ఎన్నికల అనంతరం రెండు ఎమ్మెల్సీ స్థానాలను సీపీఐకి ఇస్తామన్నారు. ఈ ఎన్నికల్లో పెద్దమనసుతో సహకరించాలని సీపీఐని రేవంత్ రెడ్డి కోరారు. కాంగ్రెస్, సీపీఐ సమన్వయం కోసం కమిటీని ఏర్పాటు చేయనున్నట్టు రేవంత్ వెల్లడించారు. సీపీఎం ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించినప్పటికీ వారితో కూడా పొత్తు విషయమై చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్‌కు సానుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. మునుగోడులో కేవలం బీజేపీని ఓడించడానికి బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నామని చెప్పారు. కేంద్రంలో నిరంకుశ పాలన ఉందని.. అదేస్థాయిలో తెలంగాణలో బీఆర్ఎస్ పాలన ఉందని విమర్శించారు. సీపీఎంతో కూడా కాంగ్రెస్‌కు ఒక అవగాహన వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్‌తో ఈ స్నేహం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్టు కూనంనేని సాంబశివరావు తెలిపారు.

# 'పుష్ప'ల ఆటకట్టు

### రూ.4.31 కోట్ల విలువైన ఎర్రచందనం స్వాధీనం

### ఐదుగురు అంతర్రాష్ట్ర స్మగ్లర్ల అరెస్ట్

### ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో పోలీసుల దాడులు

**తడ, నవంబరు 6, ప్రభాతవార్త:** ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో తిరుపతి జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు దాడులు జరిపి పెద్దఎత్తున ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల పుష్ప సినిమా తరహాలో సరిహద్దుల నుంచి తమిళనాడుకు ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుందని



అధికా రులకు సమాచారం అందింది. తడ మండలం పన్నంగాడు జాతీయ రహదారి వద్ద పోలీసులు దాడులు జరిపి రెండు వాహనాల్లోని 5 వేల 388 కిలోల బరువు ఉన్న ఎర్రచందనం దుంగలను పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి రెండు ఖరీదైన కార్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. అంతర్ రాష్ట్ర ముఠాకు చెందిన ఐదుగురు ముద్దాయిలను పట్టుకున్నారు. ఇంత పెద్దమొత్తంలో సరుకు నిందితులతో సహా పట్టుబడటం చాలారోజుల తర్వాత చోటుచేసుకుంది.

సోమవారం తిరుపతి జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఈ దాడుల గురించి పూర్తి సమాచారం మీడియాకు వెల్లడించారు. పెద్దపన్నంగాడు సరిహద్దు చెక్‌పోస్టు వద్ద సూళ్లూరుపేట సిఐ మధుబాబు, తడ, సూళ్లూరుపేట ఎస్ఐలు జెపి శ్రీనివాసరెడ్డి, బ్రహ్మనాయుడు, సిబ్బందితో వెళ్లి ఈ అక్రమ రవాణాపై దాడులు జరిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు నాయుడుపేట డిఎస్పీ రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ దాడులు చేశారు. సోమవారం తమిళనాడు వైపు వేగంగా వెళుతున్న వాహనాలను గమనించి పోలీసులు అప్రమత్తమైనట్లు ఉన్నతాధికారులు చెప్పారు. తిరుపతి నుంచి తమిళనాడు వైపు ఈ వాహనాలు రావడాన్ని గమనించి ఇది అక్రమ రవాణా చేస్తున్న వాహనాలుగా ఈ వేగాన్ని బట్టి అనుమానించి పోలీసులు వెంబడించారు. చివరికి తడ, చెన్నై మధ్యలో రాష్ట్ర సరిహద్దుల్లోని పన్నంగాడు వద్ద రెండు వాహనాలను పట్టుకున్నారు. ఇందులో 4 కోట్ల 31 లక్షల 7,200 విలువైన 275 ఎర్రచందనం దుంగలు, ముక్కలు, పొడి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 18 లక్షల రూపాయల విలువైన రెండు కార్లు, 3,200 నగదు, ఆరు సెల్‌ఫోన్లు కూడా స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ 4 కోట్ల 49 లక్షల 7వేల 200 రూపాయలుగా తేల్చారు.



త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకస్వాములు

## యాదాద్రీశుని సేవలో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవస్థాన ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా అంతరాలయ చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి శ్రీస్వామి వారి ప్రసాదాలను అందజేశారు.

## రైల్వే ట్రాక్ ట్రెస్‌పాసింగ్‌తో ప్రజల ప్రాణాల భద్రతకు భంగం

### ద.మ.రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** రైల్వే ట్రాక్ ట్రెస్ పాసింగ్ చేయడం తీవ్రమైన నేరమనీ, ఇది ప్రజల భద్రతకు భంగం కలిగిస్తుందని ద.మ.రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ అన్నారు. దీంతో పాటు రైళ్ల రాకపోకలకు భంగం కలిగించే ఇలాంటి ఘటనలను నివారించడానికి ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సోమవారం రైల్ నిలయంలో రైలు కార్యకలాపాల భద్రత, సమయపాలనపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన అదనపు జీఎం ధనంజయులుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైలు ప్రయాణిస్తున్నప్పుడు ఒక ట్రాక్టర్ రైల్వే ట్రాక్‌పై ఇరుక్కుపోయిన సంఘటనను గుర్తు చేశారు. రోడ్ లెర్నింగ్‌పై లోకో పైలట్‌లు, అసిస్టెంట్ లోకో పైలట్‌కు ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రైళ్ల రాకపోకల్లో భద్రతను పెంపొందించేందుకు సమయపాలన కోల్పోయే అవకాశం చిన్నపాటి అసాధారణ సంఘటనలను నివారించేందుకు కొత్త ఆలోచనలు, సూచనలతో ముందుకు రావాలని అధికారులకు సూచించారు. జోన్‌లో రోలింగ్ స్టాక్ లభ్యత, సిగ్నలింగ్ పరికరాలు, మ్యాన్డ్ లెవల్ క్రాసింగ్‌ల తొలగింపు తదితరాలపై జీఎం చర్చించారు. రైలు సిబ్బంది పనివేళలపై దృష్టి సారించాలనీ, వారికి సరైన విశ్రాంతి కల్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే, సుదూర రైళ్ల సమయపాలనపై దృష్టి సారించాలనీ, సగటు వేగాన్ని మెరుగుపరిచే ప్రణాళికలను సమీక్షించిన ఆయన గూడ్స్ రైళ్ల వేగాన్ని మెరుగుపరచాలని ఈ సందర్భంగా జీఎం జైన్ డీఆర్‌ఎంలను ఆదేశించారు.

## ఓటిటి రంగంలో అడుగుపెట్టడం లేదు

### అదంతా దుష్ప్రచారమే: దిల్ రాజు

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** ఓటీటీ ప్లాట్‌ఫాంను తీసుకువస్తున్నట్లు జరుగుతున్న ప్రచారంలో ఎంత మాత్రం వాస్తవం లేదని దిల్ రాజు నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ స్పష్టం చేసింది. నిర్ధారణ కాకుండా ఇలాంటి వార్తలను ప్రచురించ వద్దని కోరుతూ ఆ రూమర్స్‌ను సోమవారం ఒక ప్రకటనలో ఖండించింది. దిల్ రాజు ఓటీటీ ఫ్లాట్‌ఫాంను తీసు కొస్తున్నారనే వార్తలు పూర్తిగా నిరాధారమైనవని తేల్చిచెప్పింది. 5 కోట్ల రూపాయల బడ్జెట్‌తో దాదాపు 25 చిన్న సినిమాలను నిర్మించి వాటిని ఓటీటీ వేదికగా విడుదల చేయాలని యోచిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారం అంతా అభూతకల్పనగా కొట్టిపారేసింది. ప్రస్తుతం ఎక్కువ భాగం సినిమాల ట్రెండ్ అంతా ఓటీటీలదే నడుస్తోంది. ఇప్పటికే పలు ఓటీటీలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఓటీటీ ట్రెండ్‌ను చూసి తెలుగు చిత్ర పరిశ్రమ (టాలీవుడ్) ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ ఇప్పటికే ఆహా అనే ఓటీటీని తీసుకు వచ్చారు. ఇక ఇప్పుడు అదే బాటలో మరో తెలుగు ప్రొడ్యూసర్ దిల్ రాజు కూడా ఓటీటీ రంగంలో అడుగుపెడుతున్నారంటూ రెండు రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ వేదికగా చిన్న సినిమాలను ప్రోత్సహించేందుకు ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ను తీసుకురానున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇది 2024 సంవత్సరంలో అందుబాటులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని, దిల్ రాజు నిర్మించే సినిమాలతో పాటు, డిస్ట్రిబ్యూట్ చేసే చిత్రాలు కూడా అందులోనే విడుదలయ్యే వీలుందని రూమర్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో వాటన్నింటికి చెక్ పెడుతూ దిల్ రాజు నిర్మాణ సంస్థ అటువంటి ఆలోచన ఏదీ లేదని కొట్టిపారేసింది.

## రాజేంద్రనగర్, జూబ్లీహిల్స్‌కు ఎంఐఎం అభ్యర్థులు

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), నవంబరు 6, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎంఐఎం పార్టీ అభ్యర్థిగా లంగర్‌హౌస్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బెల్లి రవి యాదవ్‌ను పార్టీ అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ సోమవారం రాత్రి ప్రకటించారు.2009 నుంచి 2014వరకు రవి యాదవ్ కార్పొరేటర్‌గా కొనసాగారు. నగరంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఎంఐఎం అభ్యర్థిగా షేక్ డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ రాషీద్ ఫజారుద్దీన్‌ను పార్టీ అధిష్ఠానం సోమవారం ప్రకటించిది.2015 నుంచి నేటి వరకు రాషీద్ ఫరాజుద్దీన్ షేక్ డివిజన్ కార్పొరేటర్‌గా కొనసాగుతున్నారు.కాగా ఎంఐఎం 9 స్థానాలలో పోటీ చేస్తుండగా ఇప్పటి వరకు ఎనిమిది స్థానాలలో అభ్యర్థులను ప్రకటించింది. పాతబస్తీలోని బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిని ప్రకటించవలసి ఉంది.చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కుమారుడు డాక్టర్ నూరుద్దీన్ ఓవైసీ బహదూర్‌పుర నియోజకవర్గం నుంచి ఎంఐఎం తరుపున పోటీ చేస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# గజ్వేల్‌లో 30వేల మంది కెసిఆర్ బాధితులు

- బిఆర్ఎస్ కార్యకర్తలకే బిసి బంధు నిధులు
- మీట్ ది ప్రెస్‌లో బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ తనకు ఎదురులేదు అనుకున్నారు, ఈ రాష్ట్రానికి నేను ఓనర్ అన్నట్లు కెసిఆర్ వ్యవహరిస్తున్నారని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌అన్నారు. సోమవారం టియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్‌లో ఈటల రాజేందర్ మాట్లాడారు. కెసిఆర్ మాటలకు చేతలకు పొంతన లేదన్నారు. తెలంగాణ ప్రజలు బండకేసి కొడతారని అన్నారు. తెలంగాణ ప్రజలు అమాయకంగా కనిపిస్తారు, కానీ హింస పెడితే, దబాయింపు దిగితే మౌనంగా భరించడం అలవాటు చేసుకున్నారని, సమయం వచ్చినప్పుడు కర్ర కాల్చి వాతపెడతారన్నారు. ఇప్పుడు కెసిఆర్ అహంకారం తగ్గి ప్రజలవైపు భూమివైపు చూస్తున్నారన్నారు. కానీ ఆయన చేతల్లోకి వెళ్లి జారిపోయిందన్నారు. నాకు అపార అనుభవం ఉందని, అన్ని మాకు తెలుసునని, ఈ సర్వేలు ఏంటి అనే కెసిఆర్‌కి కాళ్ల కింద భూమి కదిలిపోతుందన్నార్నారు. మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని, కెసిఆర్‌కి కాలం చెల్లిందన్నారు. రాష్ట్ర ంవచ్చిన తరువాత మన నిధులు మనకోసమే ఖర్చు పెట్టిన పురోగతి లేదన్నారు. కొత్త రాష్ట్రంలో అప్పులు తెచ్చుకునే వెసులుబాటు ఉండే, ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం గ్యారెంటీ రుణాలు, ఎఫ్‌ఆర్‌బిఎం రుణాలు సాచురేషన్ పద్దతిలో తెచ్చుకోలేదన్నారు. అందుకు కొత్త రాష్ట్రంలో మనకు అప్పు తెచ్చుకునే అవకాశం ఉందన్నారు. కెసిఆర్ రూ.74వేల కోట్ల అప్పును రూ.5.5లక్షల కోట్లు చేశాడన్నార. చౌరాస్తాలో బిచ్చం ఎత్తుకునే బిడ్డ సైతం రూ.1.25లక్షల అప్పుతో పడుతుందన్నారు. జిడిపి కంటే 25శాతం అప్పులు ఎక్కువ అయ్యాయన్నారు. నిధుల్లో విఫలం అయిందని, అప్పుల ఊబిలోకి రాష్ట్రం చేరిందన్నారు. జీతభత్యాలు ఇవ్వడంలేదని, పెన్షన్ నెలనెల ఇవ్వడం లేదన్నారు. వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదు, నిధుల విషయంలో రాష్ట్రం దీన స్థితిలో ఉందన్నారు. నియామకాల విషయంలో రాష్ట్రం వచ్చినప్పుడు 1.96లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉండదని, శ్రమదోపిడి అని మాట్లాడారన్నారు. నియామకాలు ప్రతి సంవత్సరం చేస్తామన్నారు. కెసిఆర్ వల్ల 30లక్షల యువత అన్‌రెస్టులో ఉందన్నారు. కోచింగ్ తీసుకుంటే అర్థాకలిలో గడుపుతున్నారన్నారు. నిబద్ధతతో ఉన్న వారు ఉంటే జరగలేదన్నారు.

## కామారెడ్డి: రేవంత్, చెన్నూర్: వివేక్

» రవీందర్‌రెడ్డి, కామారెడ్డి-రేవంత్‌రెడ్డి, నిజామాబాద్(అర్బన్)-షబ్బీర్ అలీ, కరీంనగర్-పురుమళ్ల శ్రీనివాస్, సిరిసిల్ల-కె.కె. మహేందర్‌రెడ్డి, నారాయణఖేడ్-సురేశ్‌కుమార్ షెట్కర్, పటాన్‌చెరు-నీలం మధు ముదిరాజ్, వనపర్తి-తూడి మేఘా రెడ్డి(డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి స్థానంలో), డోర్నకల్ (ఎస్టీ)-డాక్టర్ రామచంద్రు నాయక్, ఇల్లెందు (ఎస్టీ)-కోరం కనకయ్య, వైరా(ఎస్టీ)- రామదాస్ మాలోత్, సత్తుపల్లి(ఎస్సీ)-డాక్టర్ మట్టా రాగమయి, అశ్వారావుపేట(ఎస్టీ)-జారె ఆదినారాయణలకు కాంగ్రెస్ టిక్కెట్లు ఖరారయ్యాయి. ఇటీవల రెండు జాబితాలలో 100 మందికి టిక్కెట్లను ఖరారు చేసింది. అందులో 97 మందికి బిఫామ్‌లను అందజేసింది. వనపర్తి, బోథ్, చేవెళ్ల స్థానాలపై పునరాలోచనలో పడింది. మరోసారి పేర్లను పరిశీలించి మూడో జాబితాలో బిఫామ్‌లు నిలిపివేసిన బోథ్,వనపర్తి అభ్యర్థులను కొత్తగా నియమించింది. చేవెళ్ల అభ్యర్థిని కూడా మార్చే యోచన అధిష్ఠానం చేస్తోంది. మరో 19 స్థానాల్లో 14 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసినట్లయింది. మరో నాలుగు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఇంకా తుంగతుర్తి, సూర్యపేట, మిర్యాల గూడ, చార్మినార్ స్థానాలను పెండింగ్‌లో పెట్టింది. కొడంగల్, కామారెడ్డి రెండు చోట్ల రేవంత్ పోటీ చేస్తున్నారు.

## మారిన గేరు.. ప్రచార హోరు

» నాలుగుగంటలకు బహిరంగసభలో పాల్గొంటారు. రేవంత్ ప్రచార కార్యాచరణ ఇలా ఉంటే జిల్లాలో నాయకులు కూడా కొత్తకొత్త ఎత్తుగడలతో ప్రచార సరళిని ముందుకు తీసుకెళ్లి వార్తలకు ఎక్కుతున్నారు. తుమ్మల నాగేశ్వర్‌రావు ఖమ్మంలోని తెలుగుదేశం కార్యాలయంలోకి వెళ్లి ప్రచారం చేసినారు. ఆయనకు అక్కడ ఘనస్వాగతం లభించింది. సీతక్క మహబూబాబాద్ జిల్లాలో బైక్‌ర్యాలీలో పాల్గొన్నారు.డిజెల హోరులలో డ్యాన్స్ చేశారు. నారాయణపేట జిల్లాలలో దామరగిద్ద వద్ద చిట్టెం పర్ణికారెడ్డి లంబాడీ వేషధారణలో ఓట్ల వేటలో పడ్డారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో వినయ్‌రెడ్డి, పరకాలలో రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నర్సంపేటలో దొంతి మాధవరెడ్డి, జహిరాబాద్‌లో ఏ చంద్రశేఖర్ ఆరుగ్యారెంటీలను ప్రచారం చేసి ఓట్ల వేటలో పడ్డారు. మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.యాదాద్రిలో బీర్ల ఐలయ్య పాదయాత్రల మెదక్‌లో రోహిత్ గడగడప వెళ్ళారు. హుస్నాబాద్‌లో పొన్నం ప్రభాకర్‌గౌడ్ కంటోన్మెంట్‌లో గద్దర్ కూతరు వెన్నెల సిద్దిపేటలో పూజల హరికృష్ణ ప్రచారంలో వేగం పెంచారు. ఉత్తం కుమార్‌రెడ్డి కార్యకర్తలతో సమావేశాలతో బిజిబిజిగా వున్నారు.

## ప్రచారంలో ఇంజనీరింగ్ కాలేజీల బోధన, బోధనేతర సిబ్బంది

### తమ యజమానుల గెలుపు కోసం ప్రచారంలో సిబ్బంది

### ప్రచారానికి వెళ్లకపోతే ఉద్యోగం ఊస్టు

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఇంజనీరింగ్ కాలేజీల లెక్చరర్లు.. కాలేజీల్లో పనిచేసే బోధనేతర సిబ్బంది పాల్గొంటున్నారు. ఇంజనీరింగ్ కాలేజీలకు చెందిన లెక్చరర్లు ఏమిటీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం ఏమిటని అనుకుంటున్నారా? ఇది నిజం. రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీల తరపున ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల యజమానులు పోటీ చేస్తున్నారు. రాష్ట్రంలోని పలు శాసనసభ నియోజకవర్గాల నుంచి విద్యా సంస్థల యజమానులు ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వారి కాలేజీల్లో పనిచేసే లెక్చరర్లు(బోధనా సిబ్బంది)తోపాటు బోధనేతర సిబ్బంది కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. తమ యజమానులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నందున వారికి మద్ధతుగా తమ యజమానులను గెలిపించాలని కోరుతూ బోధన, బోధనేతర సిబ్బంది ప్రచారం చేయాల్సి వస్తుంది. ఉదయం కాలేజీ ప్రారంభం కంటే ముందుగానే కాలేజీకి వెళ్లి అటెండెన్స్ వేసుకొని నేరుగా వారికి అప్పగించిన ప్రాంతానికి వెళ్లి ప్రచారం నిర్వహించాలి. సాయంత్రం ప్రచారం ముగిసిన తరువాత వారు తిరిగి కాలేజీకి వెళ్లి అటెండెన్స్ వేసుకొని ఇంటికి వెళ్లాల్సి ఉంటుంది. ఇలా చేయకపోతే బోధన, బోధనేతర సిబ్బందిని వెంటనే తొలగిస్తామని యాజమాన్యాలు చెబుతున్నాయి. రాష్ట్రంలోని మేడ్చల్ జిల్లాలోని మేడ్చల్, మల్కాజ్‌గిరి రెండు నియోజకవర్గాల్లో విద్యాసంస్థల యాజమానులు పోటీ చేస్తున్నారు. జనగాం జిల్లాలోని జనగాం నియోజకవర్గం, నాగర్‌కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి నియోజకవర్గంలోనూ విద్యా సంస్థల యజమాలను పోటీ చేస్తున్నారు. వారు పోటీ చేస్తున్న ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో తప్పకుండా పాల్గొనాల్సిందేనని యాజమానులు స్పష్టం చేస్తున్నారు. ఎవరైనా ప్రచారానికి వెళ్లకపోతే వారిని వెంటనే నోటీసు లేకుండానే తొలగించాలని యాజమాన్యం నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. అయితే తాము కాలేజీల్లో బోధన చేయడానికి, ఇతర పనుల కోసం నియమితులైతే ఇప్పుడేమో ఎన్నికల ప్రచారానికి పంపిస్తున్నారని.. వెళ్లకపోతే ఉద్యోగాల నుంచి తీసేస్తున్నారని బోధన, బోధనేతర సిబ్బంది తమకున్న వాట్సాప్ గ్రూపుల్లో ఆవేదనను వ్యక్తం చేసుకుంటున్నారు.

## 9న జాతీయ లోక్‌అదాలత్

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** జాతీయ న్యాయ సేవల సంస్థ పిలుపు మేరకు ఈ నెల 9 న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించాలని హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ నిర్ణయించింది. హైకోర్టు ప్రాంగణంలో నిర్వహించే ఈ అదాలత్‌లో హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న జరిమానా విధించదగ్గ క్రిమినల్ కేసులు, కార్మిక వివాదాలు, విద్యుత్, నీటి బిల్లులకు, నిర్వహణ కేసులు, వివాహ వివాదాలు (విడాకులు మినహాయింపు),భూసేకరణ కేసులు, సర్వీస్ అంశాలు, రెవెన్యూ ఇతర సివిల్ వివాదాలకు సంబంధించిన కేసులు పరిష్కరించుకోవచ్చునని హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటి కార్యదర్శి తెలిపారు. తమ కేసులను పరిష్కరించుకోవాలన్న ఆసక్తి ఉన్న పార్టీలు, న్యాయవాదులు సెక్రెటరీహెచ్‌సీఎల్‌సీ ఎట్ జీ మెయిల్ చిరునామాకు దరఖాస్తు చేయాలని హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్య కార్యదర్శి ఎస్ గోవర్ధన రెడ్డి సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## బిసి బిల్లు, కుల గణనపై ప్రధాని విధాన ప్రకటన చేయాలి

### రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** ఎల్బీ స్టేడియంలో జరిగే బిసిల ఆత్మ గౌరవసభలో దేశవ్యాప్తంగా కులగణన, పార్లమెంట్‌లో బిసి బిల్లు, బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ వంటిఅంశాలపై ప్రధాని నరేంద్రమోదీ విధానప్రకటన చేయాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి డిమాండ్లే లక్ష్యంగా 2023 ఎన్నికలు సాగుతాయన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న బిసి డిమాండ్లను దృష్టిలో ఉంచు కుని ప్రధాని తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కోలా జనార్ధన్, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, స్టేట్ జనరల్ సెక్రటరీ నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



రహ్మత్‌నగర్‌లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం, పాదయాత్రలో పాల్గొన్న గోవా ముఖ్యమంత్రి ప్రమోద్‌సావంత్

# రాష్ట్రంలో కుటుంబ పాలనతో విసుగెత్తిన ప్రజలు

## గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), నవంబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కుటుంబ పాలన నడుస్తుందని ప్రజలంతా బిజెపి పార్టీని గెలిపించాలని గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ అన్నారు. సోమవారం జుబ్లీహిల్స్ నియోజక వర్గంలోని రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్‌పిఆం హిల్స్‌లో నియోజకవర్గం బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని మద్దతుగా పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.


ప్రతిభానగర్‌లోని గోశాలలో పూజలు నిర్వహించి శ్రీసీతారామంజనేయ దేవాలయం నుంచి పెద్దఎత్తున బీజేపి నాయకులు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. కార్మికనగర్ చౌరస్తా వరకు పాదయాత్ర కొనసాగింది. అనంతరం గోవా ముఖ్యమంత్రి ప్రమోద్‌సావంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబ పాలన నడుస్తున్నదని, దాంతో ప్రజ లంతా విసిగిపోయారని మార్పు కోరుకుంటు న్నారని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ పేదలకోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గడపగడపకు తీసుకువెళ్ళాలని సూచించారు. జుబ్లీహిల్స్ నియోజకవర్గంలో లంకల దీపక్‌రెడ్డిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు, కుంబాల గంగరాజు, ప్రేమ్‌కుమార్, బంగారు ప్రశాంత్ కొలన్ సత్యనారా యణ, కిలారి మనోహర్, అట్లూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రధాని పర్యటన నేపథ్యంలో

# నేడు ఎన్‌టిఆర్ గార్డెన్, లుంబిని పార్కుల మూసివేత

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోడి ఎన్నికల ప్రచార సభ ఎల్‌బి స్టేడియంలో మంగళవారం జరగనుంది. ఈ మార్గంలో ఉన్న ఎన్‌టిఆర్‌గార్డెన్, లుంబిని పార్కులను మూసివేయనున్నట్లు హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్‌మెంట్ అథిరిటీ ప్రకటించింది. ప్రధాని పర్యటన రాజ్‌భవన్ నుంచి ఎల్‌బి స్టేడియంకు చేరుకునే రోడ్డు మార్గంలో ఎంతో రద్దీగా ఉండే ఎన్‌టిఆర్, లుంబిని పార్కులను భద్రతా ఏర్పాట్లలో భాగంగా మూసివేయాలని పోలీసు ఉన్నతాధికారుల సూచనల మేరకు హెచ్‌ఎండిఎ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజలు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య, వెంటేశ్వర్లు, శ్రీధర్‌రావు తదితరులు

# వర్గీకరణ జోలికివస్తే బిజెపికి కర్ణాకటలో పట్టిన గతే

## మాల సంఘాల జెఎసి చైర్మన్ జి.చెన్నయ్య

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ జోలికొస్తే కర్ణాటకలో పట్టిన గతే బిజెపికి పడుతుందని మాల సంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న ప్రధామంత్రి మోడీ మాదిగల విశ్వరూప బహిరంగసభకి హాజరు కాబోతున్న నేపథ్యంలో ఈ సభలో వర్గీకరణ చేస్తామని ఎలాంటి హామీ ఇచ్చినా మాలలు తీవ్రంగా ప్రతిఘటిస్తారని హెచ్చరిస్తున్నా మన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉండేదని తెలంగాణ ఏర్పాటుతో ఆ అంశం ముగిసిందన్నారు. ప్రస్తు తం తెలంగాణలో మాలలు, మాదిగలు సమా నంగా ఉన్నారన్నారు. కర్ణాటకలో ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రకటించి బిజెపి ఆ ఎన్నికల్లో చిత్తుచిత్తు ఓడిన విషయాన్ని గుర్తుంచుకోలని ఈనెల 11న మోదీసభను వ్యతిరేకిస్తూ ఇందిరాపార్క్ వద్ద మాలల యుద్ధభేరి బహిరంగసభను నిర్వహిస్తున్నామని చెన్నయ్య పేర్కొన్నారు.

# జనసేన తెలంగాణ విభాగంలో చేరికలు

## పార్టీలో చేరిన టిపి, సినీ నటులు, స్థిరాస్థి వ్యాపారులు

## దేశంలో ఒపిఎస్ అమలు చేయాల్సిందే!

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** జనసేన తెలంగాణ విభాగంలో చేరికలు జరిగాయి. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ నాయకత్వంపై విశ్వాసంతో తెలంగాణకు చెందిన పలు వర్గాలు పార్టీలో చేరారు. సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని పార్టీ తెలంగాణ కార్యాలయంలో పవన్ సమక్షంలో చేరికలు సాగాయి. హైదరాబాద్ నగరానికి చెందిన స్థిరాస్థి వ్యాపారి, గ్రేటర్ హైదరాబాద్ వెస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ జనసేనలో చేరారు. వారికి పవన్ కళ్యాణ్ పార్టీ కండువా కప్పి జనసేనలోకి ఆహ్వానించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన వ్యాపారవేత్త, రాజకీయ నాయకుడు లక్కినేని సురేందర్‌రావు ఆయన అనుచరులతో జనసేనలో చేరారు. అదే జిల్లాకు చెందిన ముయ్యబోయిన ఉమాదేవి, ఆమె భర్త నాగబాబు కూడా జనసేన పార్టీలో చేరారు. పలు దారావాహికల్లో నటించి కుటుంబ ప్రేక్షకులకు చేరువైన నటుడు సాగర్ జనసేనలో చేరారు. జనసేన పార్టీ ప్రజల కోసం నిలబడుతోందని.. ఆయన ప్రజా పోరాటాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని.. పార్టీకి చిత్తశుద్ధిలో పనిచేస్తానని సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు మి మహేందర్‌రెడ్డి, తెలంగాణ ఇన్‌ఛార్జ్ నేమూరి శంకర్‌గౌడ్, పార్టీ నేతలు రామ్ తాళ్లూరి, రాధారాం రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి టిఎస్ సెట్ ప్రాథమిక కీపై

# అభ్యంతరాలు స్వీకరణ

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ల ఉద్యోగాలకు అర్హత సాధించడం కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఎస్ సెట్) పరీక్షలు ప్రశాంతంగా ముగిసిన విషయం తెలిసిందే. అయితే టీఎస్ సెట్‌కు సంబంధించిన ప్రాథమిక కీని విడుదల చేసిన నేపథ్యంలో అభ్యర్థులకు ఉన్న అభ్యంతరాలను నేటి నుంచి స్వీకరించనున్నారు. నేడు(మంగళవారం) మధ్యాహ్నం 1 గంట నుంచి 9వ తేది మధ్యాహ్నం 1 గంటల వరకు స్వీకరించనున్నట్టు సెట్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ మురళీ కృష్ణ సోమవారం ఒక ప్రటనలో తెలిపారు. టీఎస్ సెట్ పరీక్షలకు 40,838 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో మూడు రోజుల్లో 181 పరీక్షా కేంద్రాల్లో 29 సబ్జెక్టులకు పరీక్షలను నిర్వహించగా.. దరఖాస్తు చేసుకున్న వారిలో 31,866 మంది హాజరైనట్టు తెలిపారు.

# షెడ్యూల్‌కు ముందే.. వైన్ షాపులకు భారీగా మద్యం సరఫరా

## అధికారులకు తలనొప్పిగా మారిన క్రెడిట్ వ్యవహారం

## ప్రభుత్వ లక్ష్యాన్ని అధిగమించేందుకే : ఆబ్కారీ శాఖ

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే ఆబ్కారీ శాఖ రాష్ట్రంలోని వైన్స్ షాపులకు పెద్ద ఎత్తున మద్యం సరఫరా చేసింది. ఎన్నికల షెడ్యూల్ విడుదలైతే వైన్స్ షాపుల నిర్వాహకులు ఎక్కువ మొత్తంలో డబ్బులు చెల్లించడం ఇబ్బందికరంగా మారుతుందన్న విషయాన్ని ముందే పసిగట్టిన ఆబ్కారీ శాఖ అధికారులు ఆమేరకు మద్యాన్ని బేవరేజెస్ కార్పొరేషన్ ద్వారా అరువుగా సరఫరా చేశారు. ఇప్పుడు వ్యాపారులకు అరువుపై చేసిన మద్యం సరఫరా ఆబ్కారీ శాఖకు తలనొప్పులు తెచ్చి పెడుతోంది. మద్యం వ్యాపారుల నుంచి ముందస్తు డేట్ల (అడ్వాన్స్‌డ్) మీద చెక్కులు తీసుకుని ఆబ్కారీ శాఖ అధికారులు మద్యం సరఫరా చేశారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఓ డిపో నుంచి మద్యం వ్యాపారులు రూ.26 కోట్ల విలువైన మద్యాన్ని అరువుగా తీసుకున్నారు. అలాగే, హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యాపారి రూ.9 కోట్లు ఇలా మొత్తంగా దాదాపు రూ.50 కోట్లకు పైగా మద్యాన్ని పలు మద్యం వ్యాపారులకు క్రెడిట్‌పై సరఫరా చేశారు. అయితే, ఇప్పుడు ఆ క్రెడిట్‌పై ఇచ్చిన డబ్బుల వసూలు వ్యవహారం అధికారులకు కొత్త చిక్కులు తెచ్చి పెడుతోంది. రాష్ట్రంలో ఎన్నికల నిబంధనలు అమలులో ఉండటంతో మద్యం వ్యాపారులు బ్యాంకులో మద్యం విక్రయాలకు సంబంధించిన మొత్తాన్ని బ్యాంకులో జమ చేయడానికి నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

రూ.50 వేలకు మించి నగదును రవాణా చేయడానికి వీలు కాకపోవడంతో ఆ మొత్తాన్ని రాబట్టుకునేందుకు ముప్పు తిప్పలు పడాల్సి వస్తోంది. అప్పుగా ఇచ్చిన మొత్తానికి సంబంధించి దాదాపు సగం మొత్తాన్ని అధికారులు వసూలు చేసుకోగలిగినా మిగతా డబ్బును ఎలా వసూలు చేయాలో అర్థం కాక ఏం చేయాలోఅర్థం కాని పరిస్థితిలో పడిపోయారు. మరోవైపు, ఎన్నికల కమిషన్ సైతం రాష్ట్రంలోని వైన్స్ షాపుల నుంచి విక్రయించే ప్రతీ మద్యం చుక్కకూ లెక్క చెప్పాల్సిందేనని స్పష్టం చేస్తుండటంతో నిల్వ ఉన్న స్టాకుకు అరువు తెచ్చిన మద్యానికి పొంతన కుదరడం లేదు. మరోవైపు, తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త మద్యం పాలసీ 2023 25ను ప్రకటించింది.

రాష్ట్రంలో మొత్తం 2620 వైన్స్ షాపులు ఉండగా, కొత్త మద్యం పాలసీలో భాగంగా కేవలం మద్యం షాపుల నిర్వహణకు సంబంధించి దరఖాస్తుల ద్వారానే రూ.2000 కోట్ల ఆదాయం రాబట్టాలని ప్రభుత్వం ఎక్సైజ్ శాఖకు టార్గెట్ విధించింది. అలాగే, గత ఏడాది మద్యం విక్రయాల ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.35 వేల కోట్లకు పైగా ఆదాయం లభించింది. 70 శాతం అమ్మకాలు కేవలం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, నల్గొండ, మెదక్ జిల్లాల్లోనే జరిగాయి. అయితే, కొత్త మద్యం పాలసీలో భాగంగా గత ఏడాదికి మించి మద్యం విక్రయాలు జరిపి అంతకంటే ఎక్కువ ఆదాయాన్ని ఖజానాకు జమ చేయాలని ప్రభుత్వం అబ్కారీ శాఖకు లక్ష్యంగా నిర్దేశించింది.

అయితే, లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని షెడ్యూల్ వెలువడకముందే పెద్ద ఎత్తున దుకాణాలకు మద్యం సరఫరా చేసినట్లు ఆబ్కారీ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

ఇది కూడా ఎన్నికల నిబంధనల ఉల్లంఘున కిందికే వస్తుందనీ, ఆబ్కారీ శాఖ డైరెక్టర్‌గా కొనసాగిన ముషారఫ్ అలీపై ఎన్నికల సంఘం వేటు వేయడానికి కూడా ఇదే ప్రధాన కారణమన్న చర్చ ఆబ్కారీ శాఖలో జరుగుతోంది.

# అసెంబ్లీ ఎన్నికలవేళ బ్యూరోక్రాట్స్ అప్రమత్తం

## రిస్కులకు దూరంగా అధికారులు.. ఇసి ఆగ్రహాలకు గురికాకుండా జాగ్రత్త

## ఆచి తూచి వ్యవహరిస్తున్న అఖిల భారత సర్వీసు అధికారులు

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు, సవాళ్లను ఎదుర్కోవడంలో బ్యూరోక్రాట్లు అప్రమత్తమయ్యారు. ఎన్నికల కమిషన్ ఆగ్రహాలకు గురికాకుండా జాగ్రత్తలు పడుతున్నారు. వివాదాస్పద నిర్ణయాల జోలికి వెళ్లకుండా దూరంగా ఉంటున్నారు. విధి నిర్వహణలో రాజకీయ పార్టీలు, నేతలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న వారి పట్ల ఎన్నికల కమిషన్ కొరఢా ఝుళిపిస్తోంది. దీంతో ఎన్నికల బాధ్యతలను నిర్వర్తించడంలో రిస్క్ చేసేందుకు ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు ముందుకు రావడం లేదు. ఇతర విషయాల్లో అధికారులు తల దూర్చేందుకు ఆసక్తి కనపరచడం లేదు. ఎన్నికల విధి నిర్వహణలో ఏదైనా సమస్యలు, ఏర్పడితే ఎటువంటి సొంత నిర్ణయాలు తీసుకోకుండా తమపై అధికారులు, ఎన్నికల కమిషన్‌ను సంప్రదిస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు ఎన్నికలు సంబంధిచిన పనులు మినహా మరే ఇతర కార్యక్రమాలను ముట్టుకోవడం లేదు. అక్టోబరు మొదటి వారంలో తెలంగాణ పర్యటనకు వచ్చిన కేంద్ర ఎన్నికల అధికారుల బృందం తెలంగాణలో ఎన్నికల విషయమై విస్తృత స్థాయి సంప్రదింపులు జరిపింది. ఓటరు నమోదులో వ్యత్యాసాలు, ఓటు జాబితాలో పలుమార్లు నమోదు కావడం, మద్యం, డబ్బు, బంగారం అక్రమ ప్రవాహాలు, కొందరు అధికారుల కక్ష సాధింపు చర్యలపై వచ్చిన ఫిర్యాదులను కేంద్ర ఎన్నికల బృందం సీరియస్‌గా తీసుకుంది. ఢిల్లీ వెళ్లిన తదుపరి నలుగురు కలెక్టర్లతో పాటు, ముగ్గురు పోలీస్ కమిషనర్లు, డీజీపీ ర్యాంక్ అధికారితో సహా 13 మంది అధికారులను అకస్మికంగా బదిలీ చేసింది. అంతేకాకుండా ఆశ్చర్యకరంగా ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, రవాణా కమిషనర్లు సైతం ఎన్నికల కమిషన్ ఆగ్రహానికి గురయ్యారు. ఈ క్రమంలోనే గత నెలాఖరు సమయంలో కరీంనగర్ కలెక్టరు, పోలీస్ కమిషనర్‌ను బదిలీ చేస్తూ మరోమారు ఉత్తర్వులు జారీ అయ్యాయి. వీరందరినీ ఎన్నికల విధుల నుండి తప్పించింది. అకస్మిక బదిలీల కారణంగా ఏర్పడిన ఖాళీల్లో కీలక పోస్టులకు కొత్త ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులను నియ మించింది. ఎన్నికల నోటి ఫికేషన్ విడుదలైనప్పటి నుండి అచల భారత సర్వీసు అధికారులను బదలీ చేస్తూ ఎన్నికల కమిషన్ మూడు విడతలుగా ఉత్తర్వులు జారీ చేసి ఎన్నికల విధుల నుండి తప్పించడం, ఎన్నికల నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఆ వెనువెంటనే వారి స్థానంలో నియమించేందుకు ప్యానెల్‌ను పంపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించడం సీనియర్ ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లను సైతం కలవర పెట్టిందని సీనియర్ ఐఏఎస్ అధికారికి ఒకరు వెల్లడించారు. ఇసి తీసుకునే కఠిన నిర్ణయాలతో మిగిలిన వారు అప్రమత్తమై, తమకెందుకు రిస్క్ అనేవిధంగా ఎన్నికల విధుల నిర్వహణలో ఆచి తూచి వ్యవహరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### విద్యార్థినిపై లైంగిక వేధింపుల కేసు

# ఇఫ్లూ విద్యార్థుల ఆందోళన, పలువురి అరెస్టు

**హైదరాబాద్ (తార్నాక), నవంబరు 6, ప్రభాతవార్త:** ఇటీవల లైంగిక వేదింపులకు గురైన విధ్యార్థినికి తగిన న్యాయం చేసి భాధ్యుడిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం సాయంత్రం ఇఫ్లూ ప్రదాన గేటు ముందు ఆందోళన చేశారు.

ఈ సందర్భంగా ఇఫ్లూ వైస్ చాన్సలర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఇఫ్లూ గేట్ బయట ఆందోళన చస్తున్న విధ్యార్థులను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. వీరికి మద్దతుగా పలువురు ఎన్ఎస్‌యూఐ విద్యార్థులు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. మరికొందరు విద్యార్థులు ఇఫ్లూ గేట్‌లోపలనే న్యాయం చేయాలని డిమాండ్ చేసి నిరసన వ్యక్తం చేశారు. ముందస్తుగా 15 మందిని అరెస్టు చేశామని, మరో 31 మందిపై ఎఫ్ఆర్ నమోదు చేశామని ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు పేర్కొన్నారు.



ఆందోళన చేస్తున్న విద్యార్థులను ఆరెస్టు చేస్తున్న ఒయు పోలీసులు

# సూసైడ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా తెలంగాణ


## ఎఐసిసి మీడియా కమిటీ చైర్మన్ పవన్ ఖేరా

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆత్మహత్యల రాజధానిగా మారిందని ఏఐసిసి మీడియా కమిటీ చైర్మన్ పవన్ ఖేరా అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశాలో మాట్లాడారు. తొమ్మిది సంవత్సరాలుగా మోసం చేస్తున్న కెసిఆర్‌కు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు .రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీసం పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించలేని స్థితికి దిగజారిందన్నారు. ప్రభుత్వం వైఫల్యం కారణంగానే ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంటే ఆమె క్యారెక్టర్‌పై బురద చల్లే ప్రయత్నం చేశారన్నారు.

# కర్ణాటకలో మహిళా అధికారి హత్యపై వీడిన మిస్టరీ

## ● మాజీ డ్రైవర్ ఈ ఘాతుకానికి పాల్పడినట్లు నిర్ధారణ

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** కర్ణాటకలో సంచలనం రేపిన గనులు, భూ విజ్ఞాన శాఖ డిప్యూటీ డైరక్టర్ కె.ఎస్ ప్రతిమ (43) హత్య కేసులో మిస్టరీ వీడిం ది. ఆమె వద్ద గతంలో డ్రైవర్‌గా పనిచేసిన డ్రైవర్ కిరణ్ ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు తేల్చారు. నిందితుడిని ఆదివారం రాత్రి అరెస్టు చేసి విచారిస్తున్నారు. కర్ణాటక రాష్ట్ర పరిపాలన సర్వీస్ (కెఎఎస్)లో సీనియర్ అధికారిణిగా వున్న ప్రతిమ శనివారం రాత్రి బెంగళూరులోని తన నివాసంలోనే ప్రతిమ దారుణ హత్యకు గురవడం తెలిసిందే. కర్నాటక గనులు, భూ విజ్ఞానంలో డిప్యూటీ డైరక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆమె బెంగళూరు నగరంలో ఓ అపార్ట్‌మెంట్‌లో ఒంటరిగా వుంటు న్నారు. ఆమె భర్త మరోచోట ఉపాధ్యాయుడుగా పనిచేస్తుండగా కుమారుడు రెసెడెన్సీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. ఎప్పటిలాగే శనివారం రాత్రి ఎని మిదిన్నర గంటల ప్రాంతంలో ప్రతిమ తానుండే ఇంటికి కారులో వచ్చారు. ఆమెను దించేసిన తరువాత డ్రైవర్ వెళ్లిపోగా ఆమె నేరుగా తన అపార్ట్‌మెంట్‌లో వెళ్లారు. అయితే శనివారం రాత్రితో పాటు ఆదివారం ఉదయం కూడా ప్రతిమకు బెంగళూరులోనే వుండే ఆమె సోదరుడు ఫోన్ చేయగా సమాధానం రాకపోవడంతో అనుమానం వచ్చి మొదట పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఆ తరువాత ఆయన నేరుగా ఇంటికి వచ్చి చూడగా తన ఇంట్లో ప్రతిమ హత్యకు గురై వుండడం గమనించి పోలీసు లకు ఫిర్యాదు చేశాడు. ప్రతిమ సోదరుడి ఫిర్యాదు ఆఆధారంగా విచారణ చేబట్టిన బెంగళూరు పోలీసులు దీనిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేశారు. విధి నిర్వహణలో నిక్కచ్చిగా వుండే అధికారిగా ప్రతిమకు పేరుంది. ఈ క్రమంలో గనుల తవ్వకాలలో అక్రమాలకు పాల్పడిన కొందరి విషయంలో ఆమె ఆగ్రహంగా వుండి వారిపై చర్యలకు సర్కారుకు సిఫార్సు చేసినట్లుగా వార్తలు వచ్చాయి. ఈ కోణంలో విచారించగా పోలీసులకు ఎలాంటి క్లూ లభించలేదు. కుటుంబ కలహాల కోణంలోనూ విచారిం చగా ఎలాంటి సమాచారం అందలేదు. ప్రతిమ హత్య కర్నాటకలో సంచలనం రేపగా దీనిపై స్పందించిన సిఎం సిద్దిరామయ్య నిందితుల అరెస్టుకు ప్రత్యేక బృందా న్ని నియమించడంతో పాటు కేసు విచారణ వేగంగా జరగాలని ఆదేశించారు. దీంతో ప్రతిమ ఇంటి ఆవరణలోని సిసి కెమెరాలను పరిశీలించగా ఆమె ఇంట్లోకి ఓ అపరిచి తుడు వచ్చినట్లు తేలింది. దీని ఆధారంగా విచారణ చేబట్టిన పోలీసులకు ఒక క్లూ లభించింది. ప్రతిమ ఇంటికి వచ్చిన వ్యక్తి గురించి ఆరా తీయగా అతని పేరు కిరణ్ (30)గా తేలింది. గతంలో ప్రతిమ వద్ద డ్రైవర్‌గా పనిచేసినట్లు తేలింది. అయితే ఉద్యోగంలో నిర్లక్ష్యంగా వుండడంతో అతన్ని తనకు డ్రైవర్‌గా పంపవద్దని ప్రతిమ కోర డంతో గనుల శాఖ మరో డ్రైవర్‌ను కేటాయించింది. అవుట్ సోర్సింగ్ ఉద్యోగం కావడంతో కిరణను గనుల శాఖ ఉద్యోగం నుంచి తొలగించింది. తన ఉద్యోగం పోవడా నికి ప్రతిమ కారణమని కక్ష పెంచుకున్న కిరణ్ పక్కా ప్రణాళికతో వ్యవహరించి ఆమెను హత్య చేసినట్లు పోలీసులు తేల్చారు. ప్రతిమ రాకపోకల వివరాలు పూర్తిగా తె లిసివున్న కిరణ్ శనివారం రాత్రి ఆమె ఇంటికి వచ్చిన వెంటనే ఆమెతో మాట్లాడేందుకు బలవంతంగా ఇంట్లోకి వెళ్లగా ఆమె వారించారు. అయితే వీటిని వినిపించుకోని కిరణ్ ఆమె గొంతు నులిమి, స్పృహ కోల్పోయేలా చేశాడు. అనంతరం కత్తితో గొంతుకోసి హత్య చేసి వెంటనే పారిపోయాడు. అయితే ఇంట్లోని ఏ వస్తువులను కూడా కిరణ్ దొంగిలించలేదు. ప్రతిమను హత్య చేశాక డ్రైవర్ కిరణ్ బెంగళూరుకు 200 కిలోమీటర్ల దూరంలో గల చామరాజనగర్‌కు పారిపోయాడు. అయితే పోలీసులు కిరణ్ గురించి తెలుసుకుని ఆదివారంరాత్రి అతని చామ రాజనగర్‌లో పట్టుకుని బెంగళూరు తరలించి విచా రించగా అతను తన నేరాన్ని అంగీక రించాడు. తనను ఉద్యోగం నుంచి తొలగించి నందుకే ప్రతిమపై కక్షగట్టి చంపినట్లు కిరణ్ చెప్పాడు. కాగా కిరణ్‌ను పోలీసులు రహస్య ప్రాంతంలో వుంచి విచారిస్తున్నారు.





సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల

# బిజెపి, బిఆర్ఎస్ తోడుదొంగలు

## 'కాళేశ్వరం'పై సిబిఐ విచారణకు మోడీ ఆదేశించాలి

## మా గురించి మాట్లాడటానికి సజ్జలకేం సంబంధం?: షర్మిల

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐతో విచారణ జరిపించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కోరారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇటీవల కాలంలో రేవంత్‌రెడ్డి రేటెంతరెడ్డి అని ఆరోపిస్తున్నది తాను కాదని, వాళ్లు వేరే ఉన్నారన్నారు. అన్ని పార్టీల్లో దొంగలుంటారని, ఆ దొంగలు ముఖ్యమంత్రి కాకూడదా అంటూ ప్రశ్నించారు. తారె పార్టీ పెట్టింది తెలంగాణ ప్రజల కోసం అన్నారు. నా నిర్ణయాలు తెలంగాణ ప్రజల కోసమే అన్నారు. మా పార్టీలో కూడా ఎంతోమంది ఈ విషయాన్ని జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. పాదయాత్రలో ప్రతి చోట ప్రజల సమస్యల గురించి మాట్లాడాన్నారు. మీరు ఇచ్చిన వాగ్దానాలు ఎందుకు నిలబెట్టుకోవడం లేదు అన్ని ప్రశ్నించినందుకా మేము తెలంగాణ ద్రోహులం అన్నారు. కెసిఆర్ గడ్డాలు పెంచుకుని దొంగ దీక్షలు చేశారన్నారు. మీరు అసలైన తెలంగాణ ద్రోహులు అన్నారు. తాను ఏదీ ఆశించి చేయడం లన్నారు. తెలంగాణ ప్రజలకు సర్కారు మారాలన్నారు. మళ్లీ ఈ సిఎం కెసిఆర్ ముఖ్యమంత్రి అయితే ఇంకెన్ని దారుణాలు చూడాల్సి వస్తుందో అన్నారు. సజ్జల రామకృష్ణరెడ్డికి ఏం సంబందం ఉందని నా గురించి ఈ రోజు మాట్లాడుతున్నారు. మేం అయితే సంబంధం లేదని అనుకుంటున్నాం. ఈరోజు మీరు మాట్లాడుతున్నారంటే మళ్లీ మీరు సంబంధం కలుపుకోవాలనుకుంటున్నారా? ఏం అనుకోవాలని ప్రశ్నించారు. కెసిఆర్ బహిరంగగానే సింగిల్ రోడ్ అయితే ఆంధ్రా, డబుల్ రోడ్ అయితే తెలంగాణ అని చెబుతున్నారు. చీకటి అయితే ఆంధ్ర, వెలుతులు అయితే తెలంగాణ చెబుతున్నారు. మరి దానికి ఏం సమాధానం చెప్తారు సజ్జల గారూ అంటూ ప్రశ్నించారు. దమ్ముంటే కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ విచారణ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆదేశించాలని అన్నారు. ఇక్కడి గెలిచిన బిజెపి ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌కు మద్దతు ఇస్తారు. ఇక్కడ గెలిచిన బిఆర్ఎస్ ఎంపిలు కేంద్రంలో బిజెపికి మద్దతు ఇస్తారన్నారు. కాళేశ్వరం అవినీతి గురించి మాట్లాడిన ఒకే ఒక్క పార్టీ మా పార్టీ అన్నారు. ఆ రోజు తప్పుపట్టిన వారు ఇప్పుడేం మాట్లాడతారన్నారు. ఇంత జరుగుతుంటే కేంద్రం ఏం చేస్తోంది, ఎందుకు విచారణ కమిటీ వేయడం లేదన్నారు.

# పశువులకు సమగ్ర బీమా

## పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫారసు

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** పశువులకు సమగ్ర బీమా పథకాన్ని అమలు చేయాలని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫారసు చేసింది. దేశంలోని పశువుల జనాభాలో 1 శాతం కంటే తక్కువ వాటికి బీమా ఉందని, 2022-23లో అది కూడా లేదని తెలిపింది. ఈ కాలంలో ఒక్క పశువుకు కూడా బీమా చేయలేదని, 2021-22లో కేవలం 1,74,061 జంతువులకు బీమా చేసినట్లు కమిటీ తన నివేదికలో పేర్కొంది. పశువుల యజమానులు వాటికి బీమా చేయించుకోవడంలో ఎదుర్కొనే కష్టాలను వెల్లడిస్తూ, బీమా ప్రక్రియను సులభతరం చేయడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి కమిటీ పలు సూచనలు చేసింది. అంతేకాకుండా పశువుల యజమానుల కోసం యాప్ ఆధారిత లైవ్ స్టాక్ ఇన్సూరెన్స్ సదుపాయాన్ని అభివృద్ధి చేసే అవకాశాన్ని కూడా అన్వేషించాలని స్పష్టం చేసింది.



# పోల్ తెలంగాణ

## ఎవరి సర్వేలు వారివి .. గెలుపు ధీమాలో ఎవరికి వారు

**హైదరాబాద్, ప్రభాతవార్త నెట్‌వర్క్**

ఈ సారి ఎన్నికల షెడ్యూల్‌కు ముందే సర్వేల హంగామా కొనసాగింది. ఒక్కొక్క సర్వే ఒక్కొక్క విధమైన ఫలితాలను వెల్లడించాయి. ఈ సర్వే సంస్థలను పరిశీలిస్తే చాలా వరకు వివిధ పార్టీలకు మద్దతుగా కొనసాగినట్లు స్పష్టం అవుతోంది. సర్వే లు ఏ ప్రాతిపదికన జరిగాయి? ఏయే అంశాలను పరిగణనలోకి తీసుకున్నాయి? ఏ వర్గం వారిని... వయస్సు వారితో వివరాలు రాబట్టారన్న విషయా లు వెల్లడి చేయలేదు. పైగా అభ్యర్థుల ఎంపిక పూర్తి కాకమునుపే సర్వేలు వెలువడ్డాయి. దీనితో ఈ సర్వేలపై విశ్వసనీయత లేకుండా పోయింది. పార్టీలు ఏ విధంగా ఉన్నా ఆయా ప్రాంతాల అభ్యర్థుల పనితీరు, వ్యక్తిత్వ ధోరణి, అనుభవం వంటివి కూడా సహకరిస్తాయి. అందుకే ఒకపార్టీకి బలమైన గాలులు వీచి మెజారిటీ స్థానాలు గెలు పొందినా కొన్ని స్థానాల్లో ప్రత్యర్థులు అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారు. దీనికి కారణం స్థానిక అభ్యర్థి పనితీరును బట్టి పోలింగ్ జరిగిందన అర్థం చేసుకోవచ్చు. అదేవిధంగా సిట్టింగ్ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉన్నాడా లేదా అన్న విషయంపై కూడా గెలుపోటములు ఆధారపడి ఉంటాయి. కొన్ని సందర్భాల్లో కీలక మైన అంశాలు చోటు చేసుకున్నప్పుడు ముందుగా అనుకున్న అంచనాలు కూడా తారు మారు అవుతాయి.

అయితే వీటన్నింటినీ పక్కన పెట్టి కొన్ని సర్వే సంస్థలు తమ పనికానిచ్చాయి. ఒక పార్టీని దృష్టిలో పెట్టుకుని ఆ పార్టీ విజయానికి అనుకూలంగానో, వ్యతిరేకంగానో ఇవ్వాలన్న తపన కొన్ని సర్వేల్లో స్పష్టంగా కనిపించింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితిని పరిశీలిస్తే బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిల మధ్యే పోటీ ఉంది. మైనారిటీ ఓట్లు అధికంగా ఉన్న హైదరాబాద్ పాతబస్తీలో ఎంఐఎం తిరిగి తన పట్టును కాపాడుకుంటుందన్న అభిప్రాయం ఉంది. అయితే ఆ పార్టీ అదనంగా మరో స్థానాల్లో పోటీకి సిద్ధమైంది. అక్కడి పరిస్థితి ఎలా ఉంటుంది. మైనారిటీ ఓట్లు ఎంఐఎంకు వస్తాయా లేక ఎప్పటిలా ఏదో ఒక పార్టీ మద్దతుగా ఉంటాయన్నది ఇంకా తేలాల్సి ఉంది. జూబ్లీహిల్స్, రాజేంద్రనగర్‌లలో ఈసారి ఎంఐఎం అభ్యర్థులు రంగంలోకి దిగుతున్నారు. రాజేంద్రనగర్‌లో ఎక్కువ సంఖ్యలో మైనారిటీల ఓట్లు ఉన్నాయి. ఇక జూబ్లీహిల్స్ లో క్రికెటర్ అజరుద్దీన్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. జూబ్లీ హిల్స్‌లో కూడా మైనారిటీలు ఎక్కువ సంఖ్యలోనే ఉన్నారు. ఈ నియోజకవర్గం గెలుపోటములను శాసించే స్థాయిలో ఓట్లు ఉన్నాయి. దీనితో ఈ రెండు స్థానాలపై ఉత్కంఠ నెలకొంది. ఇదే పరిస్థితి చాలా నియోజకవర్గాల్లో ఉంది. టికెట్ రాని ప్రముఖులు ఈసారి పార్టీ అభ్యర్థికి సహకరిస్తారా, లేక తమ సత్తా ఏమిటో చూపేందుకు ప్రత్యర్థికి గెలిపిస్తారా అన్నది కూడా అనుమానస్పదంగానే ఉంది. ఇలాంటి అనేక సమస్యలు, ఇబ్బందులు నియోజకవర్గాల్లో ఉన్న సమయంలో సర్వే సంస్థలు తమ పనికానిచ్చాయి. ఇప్పటి వరకు వెల్లడైన సర్వేల్లో కొన్ని బిఆర్ఎస్‌కు, కాంగ్రెస్‌కు ప్రభుత్వం ఏర్పాటుచేసే స్థానాలు దక్కించుకుంటాయని పేర్కొన్నాయి. మరికొన్ని హంగ్ ఏర్పడుతుందని, ఏ పార్టీకీ పూర్తి మెజారిటీ రాదని, ఆ సమయంలో ఎంఐఎం కీలకంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశాయి. కర్నాటక ఎన్నికల ఫలితాల ప్రభావం ఎక్కువగా ఉందని ఈ కారణంగా ఇక్కడ కూడా బిజెపి బలహీన పడిందని మెజారిటీ సర్వేలు స్పష్టం చేశాయి. అయితే తాము చాపకింద నీరులా వ్యవహరించి మెజారిటీ స్థానాలు దక్కించు కుంటామని కమలనాధులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మూడోసారి అందలం ఎక్కిస్తాయని గులాబీదళం నేతలు విశ్వసిస్తున్నారు. బిఆర్ఎస్ హయాంలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని, ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతి చోటు చేసుకుందని, ఈ కారణాలతో తాము గద్దెనెక్కుతామని కాంగ్రెస్ వర్గాలు భరోసాతో ఉన్నాయి. ఈ నెలాఖరులో జరిగే పోలింగ్‌లో ఓటర్లు ఎటువైపు తీర్పు చెబుతారో అన్నది అన్ని పార్టీల్లో గుబులుగానే ఉంది.

## రాజకీయ చరిత్ర పుటల్లో వికారాబాద్..

**సిఎం, గవర్నర్ వంటి ఉన్నత పదవులు చేపట్టిన మర్రి చెన్నారెడ్డి**

**తొలి తెలంగాణ ఉద్యమం పురుడు పోసుకున్న ప్రాంతం ఇదే**

**వికారాబాద్ ప్రభాతవార్త :**

రాజకీయ చరిత్ర పుటల్లో వికారాబాద్ నియోజకవర్గం పేరు లిఖించబడింది. ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా గెలు పొంది, ముఖ్యమంత్రిగా, నాలుగు రాష్ట్రాలకు గవర్నర్ గా ఉన్నత పదవులు చేపట్టిన స్వర్గీయ డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఈ ప్రాంతవాసియేనని వికారాబాద్ నియోజకవర్గ ప్రజలు సగర్వంగా చెప్పు కుంటారు. తొలి తెలంగాణ ఉద్యమం సైతం ఈ గడ్డ నుంచి పురుడు పోసుకుంది. స్వర్గీయ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ప్రజా సమితికి అధ్యక్షుడిగా పని చేసి తెలంగాణ ఉద్యమాన్ని నడిపాడు. రాజకీయంగాను, ఉద్యమ పరంగాను ఉన్నత పదవులు అధిరోహించి వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన నాయకులు చిరస్థాయిగా ప్రజల మనస్సుల్లో నిలిచిపోయారు. ఈ విధంగా వికారాబాద్ నియోజకవర్గం పేరు చరిత్ర పుటల్లో స్థానం సంపాదించుకుంది. 1952 లో వికారాబాద్ నియోజకవర్గం ఏర్పడింది. ఇప్పటి వరకు 15 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరుగగా, 7 సార్లు కాంగ్రెస్ అభ్యర్థులు, 4 సార్లు టీడీపీ అభ్యర్థులు 3 సార్లు టీఆర్ఎస్ అభ్యర్థులు గెలు పొందారు. 1952 లో వికారాబాద్ నియోజకవర్గం ఏర్పడినప్పుడు 1952, 1957లలో అసెంబ్లీ ఎన్నికలు జరుగగా, మర్పల్లి మండలం సిరిపురం గ్రామానికి చెందిన స్వర్గీయ మర్రి చెన్నారెడ్డి, స్థానికేతరుడైన ఎ.రామస్వామిలను కాంగ్రెస్ పార్టీ నామినేట్ చేసి ఏక గ్రీవంగా గెలపించింది. ద్వి శాసన సభ్యులు ఉన్న అసెంబ్లీ నియోజకవర్గంగా వికారాబాద్ నియోజకవర్గం చరిత్రకెక్కింది. 1962, 1967లో కాంగ్రెస్ అభ్యర్థి ఏ.రామస్వామి గెలుపొందగా, 1972 వికారాబాద్ మండలానికి చెందిన స్వతంత్ర్య అభ్యర్థి స్వర్గీయ వి.బి.తిరుమలయ్య, ప్రత్యర్థి సదాలక్ష్మిపై గెలు పొందారు. 1978లో కాంగ్రెస్ అభ్యర్థిగా స్వర్గీయ వి.బి.తిరుమలయ్య కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేసి సదాలక్ష్మిపై గెలు పొందారు. 1983లో వి.బి.తిరుమలయ్య పై కాంగ్రెస్ అభ్యర్థి కెఆర్‌కె.స్వామి విజయం సాదించారు. 1985 లో వచ్చిన మధ్యంతర ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ తిరుమలయ్యపై విజ యం సాధించారు. 1989లో, 1994 లో తిరుమలయ్య పై టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఎ.చంద్రశేఖర్ గెలు పొందారు. 1999లో సంజీవరావు సతీమణి మదురవేణి పై టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఎ.చంద్ర శేఖర్ గెలుపొందారు. 2004లో సంజీవరావు పై టీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఎ.చంద్రశేఖర్ గెలుపొందారు. వరుసగా 4 సార్లు టీడీపీ తరపునా, ఒకసారి టీఆర్ఎస్ తరఫున డాక్టర్ ఎ.చంద్రశేఖర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందారు. రెండు సార్లు మంత్రి పదవులు సైతం డాక్టర్ ఎ.చంద్రశేఖర్ చేపట్టారు. 2008 ఉప ఎన్నికల్లో, 2009 సార్వత్రిక ఎన్నికల్లో డాక్టర్ ఎ.చంద్రశేఖర్ పై కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్ ఎమ్మెల్యేగా గెలుపొంది, మంత్రి పదవి సైతం చేపట్టారు. 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో



కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్ పై టీఆర్ఎస్ అభ్యర్థి స్వర్గీయ బి.సంజీవరావు గెలుపొందారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్ పై టీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ గెలుపొందారు. వికారాబాద్ నియోజకవర్గం ఏర్పడిన తొలి నాళ్లలో వికారాబాద్, మర్పల్లి, ధారూరు, నవాబుపేట్, మోమిన్‌పేట్ మండలాలు ఉండేవి. 2009 నియోజకవర్గ పునర్విభజనలో తాండూరు నియోజకవర్గంలో ఉన్న బంట్వా రం మండలానికి వికారాబాద్‌లో కలుపగా, నవాబుపేట్ మండలానికి చేవెళ్ళ నియోజకవర్గంలో విలీనం చేశారు. ప్రస్తు తం నియోజకవర్గంలోని మొత్తం ఓటర్లు 2,23,681 మంది ఉండగా, వారిలో పురుషులు 1,11,734 మంది, మహిళలు 1,11,934 మంది, ట్రాన్స్‌జెండర్స్ 13 మంది ఉన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మళ్లీ తన అదృష్టాన్ని పరిశీలించుకోనున్నారు. 2004లో ఎంబిబిఎస్ పూర్తి చేసిన ఆనంద్ ఇక్కడే డాక్టర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ అధ్యక్షుడిగా ఉన్న మాజీ ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు అతి సమీప బంధువు. 2018లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రోద్బలంతో టిఆర్ఎస్ టికెట్ పొందిన ఆనంద్ ఆ ఎన్నికల్లో విజయం సాధిం చారు. స్థానికంగా పలువురు నేతలతో విభేదాలు చవిచూడటంతో వారు కొందరు దూరం కాగా మరికొం దరు పార్టీని వీడారు. మున్సిపల్ చైర్మన్ కూడా పార్టీకి వీడ్కోలు పలికారు. కాగా కాంగ్రెస్ అభ్యర్తిగా మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ పోటీలో ఉన్నారు. తాండూరుకు చెందిన ప్రసాద్ కుమార్ మర్పల్లి లో స్థిరపడ్డారు. 2001లో మర్పల్లి ఎంపిపిగా విజయం సాదించి అప్పటి నుంచి చురుకైన రాజకీయ పాత్రపోషించడం ప్రారంభించారు. 2004లో టికెట్ కోసం ప్రయత్నించినా టిఆర్ఎస్‌తో కాంగ్రెస్ పొత్తు కారణంగా పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. 2008 ఉప ఎన్నికల్లో ప్రసాద్‌కుమార్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2009లో జరిగిన సాధారణ ఎన్నికల్లో మళ్లీ గెలుపొందారు. రాష్ట్ర మంత్రివర్గంలో చేనేత జౌళి శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2014లో జరిగిన ఎన్నికల్లో పరాజయం చవిచూశారు. మరోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించడానికి ఆయన గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.



## బిసిలకు కలిసిరాని పరిగి

**ప్రభాతవార్త**
**వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

రాజధాని హైదరాబాద్‌కు సమీపాన గల పరిగి అసెంబ్లీ నియోజకవర్గాన్ని రెండు కుటుంబాలు అప్రతిహాతంగా పాలించాయి. వారిలో కమతం రాంరెడ్డి, కొప్పుల హరీశ్వర్‌రెడ్డి దాదాపు 45 ఏండ్లు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. వారి మధ్యనే ప్రధాన పోటీ ఏర్పడి పరిగి ప్రజల తీర్పును గౌరవించారు. కమతం మూడుసార్లు ఎమ్మెల్యేగా పరిగి నుంచి ప్రాతినిధ్యం వహిం చారు. 1989లో కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి కేబినేట్‌లో రెవెన్యూ మంత్రిగా సేవలు అందించారు. అప్ప ట్లో ప్రతి మండల కేంద్రానికి రోడ్లు, పుట్టపహాడ్‌లో 132 కేవీ సబ్‌స్టే షన్ నెలకొల్పి విద్యుత్ సమస్యలు తీర్చారు. అయితే, కమతం శిష్యు లుగా పేరొందిన కొప్పుల హరీశ్వర్‌రెడ్డి 1983లో తొలి ప్రయత్నంలోనే ఇండిపెండెంట్‌గా పోటీ చేసి కేవలం 85 ఓట్ల తేడాతో విజయాన్ని చేజార్చుకున్నారు. కానీ ఆయన పోరాట పటిమను చూసి సర్వత్రా అభినందనలు వ్యక్తమైనాయి. తెలుగుదేశం అధినేత ఎన్టీ రామారావు పిలుపు మేరకు పార్టీలో చేరి 1985లో విజయాన్ని చేజిక్కించుకు న్నారు. మొత్తం ఐదుసార్లు విజయం సాధించిన హరీశ్వర్‌రెడ్డి 1989, 2014 లో ఓడిపోయారు. 2018లో ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన తనయుడు కొప్పుల మహేష్‌రెడ్డి ఈసారి కూడా బీఆర్ఎస్ తరపున పోటీ పడుతున్నారు. పరిగిపై చెరగని ముద్ర వేసి రెండు నెలల క్రితం కన్నుమూసిన హరీశ్వర్‌రెడ్డి తన ప్రస్థానంలో డిప్యూటీ స్పీకర్‌గా, కార్పొరేషన్ చైర్మన్‌గా సేవలు అందించి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించారు. పరిగి పట్టణ ఆధునీకరణ, మౌళిక సదుపాయాల కల్పనలో తనదైన శైలిలో నిధులు రాబట్టారు. అయితే, విద్యాపరంగా ఇప్పటికీ పరిగి వెనకబాటుకు గురవుతోంది. ఉన్నత చదువుల కోసం యువత మహబూబ్‌నగర్, హైదరాబాద్‌కు వెళతారు.

**హ్యాట్రిక్ కింగ్ ..హరీశ్వర్**

ఉమ్మడి జిల్లాలో హ్యాట్రిక్ విజయాలు సాధించిన వారిలో చాలా తక్కువ మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఎం.మాణిక్‌రావు (తాండూరు), టీ.దేవేందర్ గౌడ్ (మేడ్చల్), డాక్టర్ ఏ.చంద్రశేఖర్ (వికారాబాద్), పీ.సబితారెడ్డి(చేవెళ్ల, మహేశ్వరం) తర్వాత స్థానం కొప్పు ల హరీశ్వర్‌రెడ్డి ఆక్రమించి హ్యాట్రిక్ విజయాలను తన ఖాతాలో వేసు కున్నారు. తెలుగుదేశంపార్టీ తరపున 1994, 1999, 2004, 2009 ఎన్నికల్లో వరస విజయాలు సాధించారు. అందులో రెండుసార్లు కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు పోటీ చేయడం వల్ల ఆయన విజయాలు సునాయాసమైనాయని విశ్లేషకులు చెబుతుంటారు. మొత్తానికి హరీశ్వర్‌రెడ్డి ఐదుసార్లు ఎమ్మెల్యేగా సేవలు అందించారు.



**విలక్షణ లీడర్..టీఆర్ఆర్**

2004 తర్వాత పరిగి తెరపైకి కొత్త లీడర్ వచ్చారు. విద్యావేత్తగా గుర్తింపు పొందిన టీ.రామ్మోహన్‌రెడ్డి ఒక్కసారిగా జనానికి చేరువై నారు. దోమ మండలానికి చెందిన టీఆర్ఆర్ మెదక్ జిల్లాలో పలు విద్యాసంస్థలు నెలకొల్పి సేవలు అందిస్తున్నారు. 2009లో కాంగ్రెస్ టిక్కెట్ ఆశించారు. చివరకు సీనియర్ నేత కమతం రాంరెడ్డికి టిక్కెట్ ఇవ్వడంతో రెబల్‌గా పోటీ చేసిన టీఆర్ఆర్ తన సత్తా చాటుకున్నారు. అదే ఊపుతో 2014 ఎన్నికల్లో కొప్పుల హరీశ్వర్‌రెడ్డిని ఓడించిన టీఆర్ఆర్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అసెంబ్లీలో తనదైన శైలిలో వాగ్ధాటి కనబరిచారు. ఎమ్మెల్యేగా గెలువకంటే ముందే ఆయన కాంగ్రెస్ హయాంలో రైల్వే సహాయ మంత్రి మునియప్ప ద్వారా కృష్ణా రైల్వేలైన్ కోసం సర్వే చేయించారు. అంతేకాకుండా ఈ ప్రాంతానికి కృష్ణా జలాల ఆవశ్యకతను గుర్తించి ప్రభుత్వానికి తెలియజేవారు. కృష్ణా జలాల కోసం అంకురార్పణ అప్పుడే జరిగింది. ప్రస్తుతం డీసీసీ అధ్యక్షుడుగా ఉన్న రామ్మోహన్ 2018 ఎన్నికల్లో కొప్పుల మహేష్ చేతి లో ఓడిపోయినా ఈసారి టిక్కెట్ సాధించారు. నియోజకవర్గం ఏర్పడిన ఆరంభంలో స్థానికేత రులు పాగా వేసే ప్రయత్నం చేశారు. కానీ కమతం రూపంలో వచ్చిన స్థానిక నేతలు ఇతరుల కు ఛాన్స్ ఇవ్వలేదు. ఈ నియోజకవర్గం ప్రత్యేకత ఏమిటంటే ఇండిపెండెంట్ అభ్యర్థిలకూ నిరాజనాలు పలికారు. అంతేకాకుండా ఎమ్మెల్యేను ఏకగ్రీవం చేయడం విశేషం. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో పరిగి, దోమ, గండ్వీడ్ మండలాలకు చెందిన వారికి అవకాశం లభించినా కులకచర్ల నుంచి మాత్రం ఎమ్మెల్యేలు కాలేకపోయారు. ఇటీవల డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి టిక్కెట్ కోసం యత్నించారు. చివరకు ఈసారి ఆయన తాండూరు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆయన వర్గీయులు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు.

**బీసీలు ఓటర్లు..ఓసీలు రూలర్లు**

నియోజకవర్గంలో బీసీ జనాభా, ఓటర్ల సంఖ్య అధికంగా ఉంది. ముదిరాజ్ సామాజికవర్గం వారే సుమారు 40 వేల పైచిలుకు ఉన్నారు. కానీ ప్రధాన రాజకీయపార్టీలు మాత్రం బీసీలకు అవకాశం కల్పించలేకపోయారు. కేవలం ఓటర్లుగానే వారు మిగిలిపోతున్నారు. అన్ని పార్టీలూ టిక్కెట్ ఇవ్వడంలో మొండిచేయి చూపించాయని వారు వాపోతున్నారు. ఇటీవల జడ్పీ మాజీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ మరోసారి పరిగిపై కన్నేసినా తెదెపా అధిష్టానం నుంచి ప్రతికూల సమాచారం రావడంతో ఆయన బీఆర్ఎస్‌లో చేరారు. దాదాపు ఇరవై ఏండ్లుగా పరిగి రెడ్ల కోటకు బీటలు తీసుకురావాలని చేస్తున్న ప్రయత్నాలు విఫలమైనాయి. ఈసారి తనయుడు కాసాని వీరేష్ తెదెపా తరపున బరిలో దించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. కానీ అధిష్టానం తెలంగాణలో ఎవరినీ పోటీ చేయించడం లేదని ప్రకటించింది. గతంలో గండ్వీడ్ ఎంపీపీ కొమిరె లక్ష్మయ్యకు టిక్కెట్ ఇస్తామని టీడీపీ అధిష్టానం ఆశచూపించి మోసం చేసిందని బీసీలు మండిపడుతున్నారు. తమకు కలిసి రాని పరిగిలో ఓసీలే రూలర్లు అవుతున్నారని అంటున్నారు.

**అదృశ్య శక్తుల కూటమి.. కమతం ఓటమి!**

2004లో కాంగ్రెస్ పార్టీ టీఆర్ఎస్‌తో పొత్తు కుదుర్చుకుంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పరిగిలో పెద్దాయనను ఓడించేందుకు కొన్ని అదృశ్య శక్తులు అప్పట్లో కుట్ర పన్నాయనే విమర్శలు వచ్చాయి. కమతం రాంరెడ్డికి టిక్కెట్ దక్కరాదనే ఉద్దేశ్యంతో మిత్రపక్షమైన టీఆర్ఎస్ తరపున స్థానికేతరుడైన సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డికి టిక్కెట్ ఇప్పించారు. దాంతో రగిలిపోయిన కమతం రాంరెడ్డి రెబల్‌గా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. టీఆర్ఎస్ అప్పట్లో మూడోప్లేస్‌లో నిలిచింది. సుమారు 20 ఏండ్లుగా కమతం రాంరెడ్డి రాజకీయ భవితవ్యంపై నీలినీడలు కమ్ముకోవడానికి కొంతమంది అదృశ్య శక్తులే కారణ మనే విమర్శలు కూడా వచ్చాయి. కొంతకాలం క్రితం ఆయన కన్నుమూశారు. జనాకర్షణ గల నేతగా గుర్తింపు పొందిన కమతం 2004 వరకు జిల్లా రాజకీయాలను శాసించారు. ఆయన తనయుడు కమతం శ్రీనివాస్‌రెడ్డి డీసీసీబీ చైర్మన్‌గా, జడ్పీటీసీగా సేవలు అందించారు. అసెంబ్లీ టిక్కెట్ సాధించే వరకు మాత్రం రాలేకపోయారు. ఈ నియోజకవర్గంలో పరిగి, కులకచర్ల, చౌడాపూర్, గండీడ్, దోమ, పూడూరు, మహ్మదాబాద్ మండలాలు ఉన్నాయి.

మొత్తం 2,52,379 ఓటర్లు ఉండగా పురుషులు 127835, మహిళలు 124537 ఉన్నారు.

**మండలాల వారీగా ఓటర్ల వివరాలు**

| | |
|---|---|
| దోమ | : 40777 |
| గండీడ్ | : 30252 |
| మహ్మదాబాద్ | : 28205 |
| కులకచర్ల | : 35390 |
| చౌడాపూర్ | : 23069 |
| పరిగి | : 53748 |
| పూడూరు | : 40938 |




**నియోజవర్గం ఏర్పడినప్పటి నుంచి ఎమ్మెల్యేలు, ఓటమి చెందిన అభ్యర్థుల వివరాలు**

2018 కే.మహేష్‌రెడ్డి (టీఆర్ఎస్) 82941 ఓట్లు ఓడిన అభ్యర్థి టీ.రామ్మోహన్‌రెడ్డి (కాంగ్రెస్) 66541 మెజార్టీ 16400

2014 టీ.రామ్మోహన్‌రెడ్డి (కాంగ్రెస్) 68098 ఓట్లు ఓడిన అభ్యర్థి కే.హరీశ్వర్‌రెడ్డి (టీఆర్ఎస్) 62935 మెజార్టీ 5163

2009 కే.హరీశ్వర్‌రెడ్డి (టీడీపీ) 53099 ఓట్లు ఓడిన అభ్యర్థి టీ.రామ్మోహన్‌రెడ్డి (స్వతంత్ర) 38655 మెజార్టీ 14444

2004 కే.హరీశ్వర్‌రెడ్డి (టీడీపీ) 59809 ఓట్లు ఓడిన అభ్యర్థి కమతం రాంరెడ్డి (కాంగ్రెస్) 52161 మెజార్టీ 7648

1999 కే.హరీశ్వర్‌రెడ్డి (టీడీపీ) 60360 ఓట్లు ఓడిన అభ్యర్థి కమతం రాంరెడ్డి (కాంగ్రెస్) 51744 మెజార్టీ 8616

1994 కే.హరీశ్వర్‌రెడ్డి (టీడీపీ) 67433 ఓట్లు ఓడిన అభ్యర్థి కమతం రాంరెడ్డి (కాంగ్రెస్) 32918 మెజార్టీ 4089

1989 కమతం రాంరెడ్డి (కాంగ్రెస్) 52368 ఓట్లు ఓడిన అభ్యర్థి కే.హరీశ్వర్‌రెడ్డి (టీడీపీ) 48179 మెజార్టీ 4089

1985 కే.హరీశ్వర్‌రెడ్డి (టీడీపీ) 53920 ఓట్లు ఓడిన అభ్యర్థి ఆహ్మద్ షరీఫ్ (కాంగ్రెస్) 21408 మెజార్టీ 32160

1983 ఆహ్మద్ షరీఫ్ (కాంగ్రెస్) 25751 ఓట్లు ఓడిన అభ్యర్థి కే.హరీశ్వర్‌రెడ్డి (స్వతంత్ర) 25666 మెజార్టీ 85

1978 ఆహ్మద్ షరీఫ్ (కాంగ్రెస్) 32488 ఓట్లు ఓడిన అభ్యర్థి కే.రాంరెడ్డి 23915 మెజార్టీ 8573

1972 కమతం రాంరెడ్డి (కాంగ్రెస్) 31007 ఓట్లు ఓడిన అభ్యర్థి రాందేవ్‌రెడ్డి (స్వతంత్ర) 18278 మెజార్టీ 12729

1967 కమతం రాంరెడ్డి (స్వతంత్ర) 21087 ఓట్లు ఓడిన అభ్యర్థి ఆహ్మద్ షరీఫ్ (కాంగ్రెస్) 20237 మెజార్టీ 850

1962 ఎంఆర్ రెడ్డి (కాంగ్రెస్) 16494 ఓట్లు ఓడిన అభ్యర్థి కే.సుదర్శన్ (స్వతంత్ర) 9520 మెజార్టీ 6974

1957 కేజే రెడ్డి (స్వతంత్ర) 10676 ఓట్లు ఓడిన అభ్యర్థి వెంకటస్వామి (కాంగ్రెస్) 6167 మెజార్టీ 4529


1952 ఎస్‌జే బేగం కాంగ్రెస్ ఏకగ్రీవం

## సింహం గుర్తుతో గల్ఫ్ నేతల గర్జన

**ఇప్పటి వరకు నలుగురి పేర్లు ఖరారు**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

ఈ సారి ఎన్నికల్లో తమ సత్తా చూపించేం దుకు గల్ఫ్ సంఘాల నేతలు సిద్ధపడుతున్నారు. బతుకుదెరువు కోసం గల్ఫ్‌కు వెళ్లి నానా అగచాట్లు పడుతున్న వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తులు చేసినా ఫలితం ఉండటం లేదని, దీనితో ఈసారి ఎన్నికల్లో పోటీ చేస్తామని ఎప్పటి నుంచో వారు ప్రకటిస్తున్నారు. అనుకున్న ప్రకారమే ఇప్పటి వరకు నలుగురు నాయకులు నామినేషన్లు వేయడానికి సిద్ధ పడ్డారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. సారనాథ్‌లోని అశోకుని స్థూపంలో నాలుగు సింహాల స్ఫూర్తిగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ ఇచ్చిన ధైర్య సాహసాలతో రాబోయే తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని గల్ఫ్ సంఘాల నేతలు స్పష్టం చేస్తున్నారు.



జగిత్యాల కోరుట్ల, సిరిసిల్ల, నిర్మల్ తదితర ప్రాంతల నుంచి పెద్ద సంఖ్యలో గల్ఫ్ వలస కార్మికుల కుటుంబాలు ఉన్నాయి. వీరిలో చాలా మంది అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఏదైనా కారణాల వల్ల అక్కడ తమ కుటుంబీకులు మృతి చెందితే కనీసం మృతదేహం కూడా తీసుకురాలేని పరిస్థితి ఉంది. ఈ తరుణంలో వీరి తరపున రంగంలో దిగడానికి సంఘ నేతలు సిద్ధపడ్డారు. అశోకుని సారనాథ్ స్థూపంలో నాలుగు సింహాలు వీపు వీపు కలుపుకొని వృత్తా కారంలో నిలుచుండి ముందుకు చూస్తు ఉంటాయి. వెనుకవైపు ఉన్న నాలుగో సింహాన్ని చూడలేము భారత స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ స్థాపించిన ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థులుగా గుగ్గిల్ల రవిగౌడ్, (వేములవాడ), చెన్నమనేని శ్రీనివాస్‌రావు (కోరుట్ల), స్వదేశ్ పరికిపండ్ల(నిర్మల్), ముగ్గురు ఇప్పటికే బీ-ఫారాలు పొంది సింహం గుర్తుతో అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్నా రు. సిరిసిల్ల నుండి కృష్ణ దొనికెని అభ్య ర్థిత్వాన్ని ఫార్వర్డ్ బ్లాక్‌పార్టీ పరి శీలిస్తోంది. కాగా కొన్ని సమీకరణాల వలన టికెట్‌ను పార్టీ అధిష్టానం పెండింగ్‌లో ఉంచింది. టికెట్ వచ్చి నా రాకున్నా సిరిసిల్ల నుంచి కృష్ణ దొనికెని ఇండిపెండెంట్‌గా కనిపించని నాలుగో సింహంవలె రంగంలో నిలుస్తున్నట్లు గల్ఫ్ సంఘాల ప్రతినిధులు తెలిపారు.





# బంగ్లాదేశ్ చేతిలో చిత్తుగా ఓడిన లంక

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** ఇటీవల ఇండియాతో తలపడి చిత్తుగా ఓడిన లంక బంగ్లాతో జరిగిన మ్యాచ్‌లో కూడా పరాజయం పాలైంది. బాంగ్లాదేవ్‌తో మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో పర్వాలేదనిపించినా, బౌలింగ్‌లో మాత్రం తేలిపోయింది. లంక నిర్దేశించిన 280 పరుగుల లక్ష్యాన్ని బంగ్లా ఏడు వికెట్లు కోల్పోయి మరో తొమ్మిది ఓవర్లు మిగిలి ఉండగానే ఛేదించింది. బంగ్లాదేశ్‌కు ఏడు వికెట్లతో 282 పరుగులు చేయగా, శ్రీలంక 10 వికెట్లతో 279 పరుగులు చేసింది. ఢిల్లీ వేదికగా బంగ్లాదేశ్, శ్రీలంక మధ్య జరుగుతున్న వన్డే ప్రపంచ కప్‌లో భాగంగా సోమవారం 38వ లీగ్ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత శ్రీలంక బ్యాటింగ్ చేసింది. అయితే లంక నిర్దేశించిన లక్ష్యానినఇంకా తొమ్మిది ఓవర్లు మిగిలి ఉండగానే బంగ్లాదేశ విజయం కైవసం చేసుకుంది. ఆ జట్టులో నజ్మల్ హొసెస్ శాంతో 101 బంతుల్లో 90, 12 ఫోర్లు చేసి తృటిలో సెంచరీని మిస్ చేసుకున్నాడు. సారధి షకిబ్ అల్ హసన్ 65 బంతుల్లో 90, 12 ఫోర్లు, 2 సిక్సర్లతో ధాటిగా ఆడి బంగ్లాకు ఎట్టకేలకు ఈ టోర్నీలో రెండో విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించాడు. లక్ష్య సాధణలో బంగ్లాదేశ్ మధుశంక వేసిన మూడో ఓవర్లోనే ఓపెనర్ తాంజిద్ హసన్ (9) వికెట్‌ను కోల్పోయింది. 22 బంతుల్లో రెండు భారీ సిక్సర్లు, రెండు సిక్సర్ల సాయంతో 23 పరుగులు చేసిన లిటన్ దాస్ కూగ మధుశంక వేసిన ఏడో ఓవర్లో వికెట్ల ముందు దొరికిపోయాడు. 41 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన బంగ్లాదేశ్‌ను కెప్టెన్ షకిబ్, శాంతోలు ఆదుకున్నారు. 49 బంతుల్లో శాంతో అర్థ సెంచరీ పూర్తవగా, షకిబ్ 47 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. రజిత వేసిన 30వ ఓవర్లో 6, 4, 4 బాది 80లోకి వచ్చాడు. కానీ మాథ్యూస్ వేసిన 32వ ఓవర్లో షకిబ్ అసలంకకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. మాథ్యూస్ తన మరుసటి ఓవర్లో శాంతోను కూడా క్లీన్ బౌల్డ్ చేశాడు. మహ్మదుల్లా (22) ఉన్నతంత సేపూ మెరుపులు మెరిపించాడు. చమీర వేసిన 37వ ఓవర్లో మూడు ఫోర్లున కొట్టిన అతడు తీక్షణ వేసిన 39వ ఓవర్లో మూడో బంతికి బౌల్డ్ అయ్యాడు. ఆఖర్లో తౌహిద్ హ్రుదయ్ 15 నాటౌట్‌తో లాంఛనాన్ని పూర్తి చేశాడు. కాగా తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన లంక తొలి ఓవర్లలోనే వికెట్ కోల్పోయింది. ఓపెనర్ కుశాల్‌పెరీరా (4)ను షోరిపుల్ ఇస్లాం ఔట్ చేసి లంకకు తొలి షాకిచ్చాడు. రెండో వికెట్‌కు నిస్సంక, కెప్టెన్ కుశాల్‌మెండిస్ (19)తో కలిసి 61 పరుగులు జోడించాడు. కానీ ఆరు పరుగుల వ్యవధిలో లంక రెండు వికెట్లు కోల్పోయింది. మెండిస్‌ను షకిబ్ ఔట్ చేయగా, నిస్సంకను తాంజిబ్ హసన్ సకిబ్ బౌల్డ్ చేశాడు. అనంతరం సమరవిక్రమ, అసలంకలు కలిసి నాలుగో వికెట్‌కు 63 పరుగులు జోడించారు. లంక మిడిలార్డర్ బ్యాటర్ చరిత్ అసలంక సెంచరీతో పాటు, సుదీర సమరవిక్రమ, ఓపెనర్ పతుమ్ నిస్సంక రాణించడంతో బాంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక పోరాడే లక్ష్యాన్ని నిలిపింది. అసలంక 105 బంతుల్లో 108, 6 ఫోర్లు, 5 సిక్సర్లను చేసి సెంచరీతో మెరిశాడు. అసలంకతో పాటు, సుదీర సమరవిక్రమ 42 బంతుల్లో 41, 4 ఫోర్లు, ఓపెనర్ పతుమ్ నిస్సంక 36 బంతుల్లో 41, 8 ఫోర్లు చేసి రాణించడంతో లంకేయులు 49.3 ఓవర్లలో 279 పరుగులకు ఆలౌట్ అయి ప్రత్యర్థి ఎదుట పోరాడగలిగే లక్ష్యాన్ని నిలిపారు. సమరవిక్రమను 25వ ఓవర్లో రెండో బంతికి షకిబ్ ఔట్ చేశాడు. వరుసగా రెండు వికెట్లు కోల్పోయినా అసలంక ధనంజయ డిసిల్వ 36 బంతుల్లో 34, 4 ఫోర్లు, 1 సిక్సర్‌తో కలిసి లంక ఇన్నింగ్స్‌ను కుదుట పరిచాడు. ఈ ఇద్దరూ ఆరో వికెట్‌కు 78 పరుగులు జత చేశారు. ధనంజయ నిష్క్రమించాక వచ్చిన మహేశ్ తీక్షణ 31 బంతుల్లో 22, 3 ఫోర్లుతో ఎక్కువసేపు క్రీజులో నిలవ లేదు. అసలంక షోరిపుల్ ఇస్లాం వేసిన 48వ ఓవర్లో 5వ బంతికి 2 పరుగులు తీసి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. తాంజిమ్ వేసిన మరుసటి ఓవర్లో అసలంక ఓ భారీ సిక్సర్ బాదినా నాలుగో బంతికి భారీ షాట్ కొట్టబోయి లిటన్ దాస్ చేతికి చిక్కాడు.

# వాణిజ్యం


# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఇటీవలి భారీ దిద్దుబాటు నుంచి మార్కెట్లు క్రమంగా పుంజుకుంటున్నాయని నిపుణులు తెలిపారు. మరోవైపు వడ్డీరేట్ల పెంపు నిలిపివేత, సానుకూల కార్పొరేట్ ఫలితాలు మార్కెట్ల సెంటిమెంట్‌ను పెంచాయి. అంతర్జాతీయ మార్కెట్ల లోని సానుకూల ఫలితాలూ మార్కెట్లకు కలిసొచ్చాయి. ఉదయం సెన్సెక్స 64,835.23 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభం కాగా, ఇంట్రాడేలో 64,992.54 పాయింట్ల వద్ద గరిష్టాన్ని, 64,617.48 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 594.91 పాయింట్లు పెరిగి 64,958.69 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీకూడా 181.15 పాయింట్లు పెరిగి 19.411.75 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.21 వద్ద నిలిచింది. ఎస్‌బిఐ, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా మోటార్స్, టైటాన్ కంపెనీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎల్‌అండ్‌టి, యాక్సిస్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్ బజాజ్ ఫిన్‌సర్వ్, ఏసియన్ పెయింట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. స్టేషనరీ ఉత్పత్తుల సంస్థ సెల్లో వరల్డ్ షేర్లు సోమవారం స్టాక్ ఎక్చేంజీల్లో నమోదయ్యాయి. ఇష్యూ ధర రూ.648తో పోలిస్తే 28 శాతం లాభంతో రూ.831 వద్ద షేరు లిస్ట్ అయింది. చివరికి 22.18 శాతం లాభంతో రూ.791.70 వద్ద నిలిచింది. సెప్టెంబరు త్రైమాసికంలో బజాజ్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ఏకీకృత నికర లాభం 56శాతం తగ్గి రూ.27 కోట్లకు చేరింది. నికర విక్రయాలు 3.76శాతం తగ్గి రూ.1,107 కోట్లకు చేరాయి. కంపెనీ షేరు విలువ 1.84 శాతం పెరిగి రూ.1,062 పాయింట్ల వద్ద నిలిచింది. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఎక్సైడ్ ఇండస్ట్రీస్ పన్నుల తర్వాత లాభం 12.11 శాతం పెరిగి రూ.270 కోట్లకుచేరింది. కార్యకలాపాల ఆదాయం రూ.3,841 కోట్ల నుంచి రూ.4,371 కోట్లకు పెరిగింది. కంపెనీ షేరు సోమవారం 5.04 శాతం పెరిగి రూ.269 వద్ద నిలిచింది.



# ఉద్యోగాల తొలగింపును రద్దు చేసిన 'జిఎం'

**ముంబై, నవంబరు 6:** అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ భయాలు, అనిశ్చితి వాతావరణంలో కంపెనీలు తమ ఖర్చులు తగ్గించుకుంటున్నాయి. ముఖ్యంగా ఉద్యోగుల జీత భత్యాలు కంపెనీలకు భారంగా మారుతున్నాయి. ఫలితంగా ఉద్యోగాలు తొలగిస్తున్నాయి. కానీ అందుకు భిన్నంగా జనరల్ మోటార్స్ సంస్థ 1245 ఉద్యోగాల తొలగింపును రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. బ్రెజిల్ దేశంలోని సావో పాలో రాష్ట్రంలో ఉన్న సావో జోస్ డోస్ క్యాంపస్, సావో కేటానో డో సుల్, మోగి దాస్ క్రూజెస్‌లోని ఫ్యాక్టరీలో జనరల్ మోటార్స్ 1,245 ఉద్యోగుల తొలగింపును రద్దు చేయనున్నట్లు అక్కడి కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న యూనియన్ ఇటీవల తెలిపింది. ముందుగా కంపెనీ ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. అయితే అందుకు విరుద్ధంగా కార్మికులు బ్రెజిలియన్ లేబర్ కోర్టును ఆశ్రయించారు. దాంతో ఉద్యోగుల తొలింపును కొనసాగించడానికి అనుమతి కోసం సంస్థ కూడా కోర్టుకెళ్లింది. ఇరుపక్షాల వాదనలు విచారించిన కోర్టు, కంపెనీ అభ్యర్థనను తిరస్కరించింది. దాంతో మరుసటి రోజు జనరల్ మోటార్స్ ఈ ప్రకటన చేసింది. జనరల్ మోటార్స్ అమెరికాకు చెందిన వాహన తయారీ సంస్థ. కంపెనీ ప్రధాన కార్యాలయం అమెరికాలోని మిచిగాన్‌లో ఉంది. జనరల్ మోటార్స్ చెవ్రొలెట్, జిఎంసి, కాడిలాక్, బ్యూక్‌తో సహా పలు ప్రసిద్ధ ఆటోమొబైల్ బ్రాండ్‌లను తయారు చేస్తుంది. 2022 నాటికి జనరల్ మోటార్స్‌లో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1,67,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. 2016లో కంపెనీ ఉద్యోగులు 2,25,000 మంది ఉండేవారు.






# 'అలాస్కా'తో ఎయిరిండియా డీల్

**ముంబై, నవంబరు 6:** దేశీయ దిగ్గజం 'టాటా' యాజమాన్యంలోని 'ఎయిరిండియా' 'అలాస్కా ఎయిర్‌లైన్స్'తె ఇంటర్‌లైన్ భాగస్వామ్యాన్ని ఏర్పరచుకుంది. ఈ ఒప్పందం ద్వారా ఎయిరిండియా న్యూయార్క్ జెఎఫ్‌కె, నెవార్క్-న్యూజెర్సీ, వాషింగ్టన్ డిసి, చికాగో, శాన్ ఫ్రాన్సిస్కో, వాంకోవర్ గేట్‌వేల నుంచి అమెరికా, మెక్సికో, కెనడాలోని 32 గమ్యస్థానాలకు చేరుకోవడానికి సిద్ధమైంది. ద్వైపాక్షిక ఇంటర్‌లైనింగ్ ద్వారా రెండు విమానయాన సంస్థలు ఒక నెట్‌వర్క్‌లో టిక్కెట్‌లను విక్రయించనున్నాయి. అంతేకాకుండా రెండు ఎయిర్‌లైన్స్ స్పెషల్ ప్రోరేట్ ఒప్పందాన్ని కూడా నమోదు చేసుకోవడం వల్ల అలాస్కాఎయిర్‌లైన్స్ కవర్ చేసే మార్గాలలో ఎయిరిండియాను అనుమతిస్తుందని ఎయిర్‌లైన్ ప్రతినిధి వెల్లడించారు. ఈ సందర్భంగా ఎయిరిండియా చీఫ్ కమర్షియల్ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫీసర్ 'నిపున్ అగర్వాల్' మాట్లాడుతూ, అలాస్కా ఎయిర్‌తో ఏర్పరచుకున్న ఒప్పందం అమెరికా, కెనడాలో విస్తృతసేవలను అందించడానికి మాత్రమే కాకుండా నెట్‌వర్క్ విస్తరణకు అనుకూలంగా ఉంటుందని వెల్లడించారు.

# రివర్స్‌గేర్‌లో వాహన విక్రయాలు: ఫాడా

**న్యూఢిల్లీ, నవంబరు 6:** అక్టోబరు నెలలో వాహన విక్రయాలు వార్షిక ప్రాతిపదికన తగ్గాయి. క్రితం యేడాది ఇదే నెలలో 22,95,099 యూనిట్లు అమ్ముడుపోగా, ఈ సారి ఈ సంఖ్య 7.73శాతం తగ్గి 21,17,596 యూనిట్లుగా నమోదయ్యాయి. ద్విచక్ర వాహన విక్రయాల్లో తగ్గుదల వల్లే మొత్తం అమ్మకాలపై ప్రభావం చూపినట్లు 'ఆటోమొబైల్ డీలర్ల సమాఖ్య (ఫాడా)' వెల్లడించింది. ద్విచక్ర వాహన విక్రయాలు అక్టోబర్‌లో యేడాది క్రితంతో పోలిస్తే 17,25,043 యూనిట్ల నుంచి 12.60 శాతం తగ్గి 15,07,0756 యూనిట్లకు చేరాయి. ప్రయాణికుల వాహన విక్రయాల్లో 1.35 శాతం తగ్గుదల నమోదైంది. క్రితం యేడాది 3,58,884 యూనిట్ల విక్రయాలు జరగ్గా ఈ సారి ఆ సంఖ్య 3,53,990 యూనిట్లుగా నమోదయ్యాయి. త్రిచక్ర వాహన విక్ర యాలు మాత్రం అక్టోబరు నెలలో వార్షిక ప్రాతిపదికన 45.63 శాతం పెరిగి 1,04,711 యూనిట్లకు చేరాయి. ట్రాక్టర్ల రిటైల్ విక్రయాలు కూడా 6.15 శాతం పెరిగి 58,823 యూనిట్ల నుంచి 62,440 యూనిట్లకు ఎగబాకాయి. వాణిజ్య వాహన రిటైల్ విక్రయాలు అక్టోబరు యూనిట్ల నుంచి 10.26 శాతం పెరిగి 88,699 యూనిట్లకు చేరాయి. మరోవపు నవరాత్రి సమయంలో రిటైల్ విక్రయాల్లో 18శాతం వృద్ధి నమోదైనట్లు ఫాడా తెలిపింది. ఒకర్క ట్రాక్టర్లు మినహా అన్ని వాహన విభాగాల్లో విక్రయాలు పుంజుకున్నాయని పేర్కొంది. నవరాత్రి సమయంలో ద్విచక్ర వాహన విక్రయాల్లో 22శాతం, త్రిచక్ర విక్రయాల్లో 43శాతం, ప్యాసెంజర్ వాహన విక్రయాల్లో 7శాతం వృద్ధి నమోదైనట్లు వెల్లడించింది.



# విల్మర్‌తో జాయింట్ వెంచర్‌కు అదానీ గుడ్‌బై!

**న్యూఢిల్లీ, నవంబరు 6:** సింగపూర్‌కు చెందిన 'విల్మర్ ఇంటర్నేషనల్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన జాయింట్ వెంచర్ నుంచి నిష్క్రమించే యోచనలో అదానీ గ్రూప్ ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు తమ వాటాను విక్రయించేందుకు అపలు అంతర్జాతీయ స్థాయి ఎఫ్‌ఎంసిజి కంపెనీలతో అదానీ గ్రూప్ చర్చలు జరుతున్నట్లు తెలిసింది. సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న విల్మర్ ఇంటర్నేషనల్‌తో కలిసి అదానీ గ్రూప్ 'అదానీ విల్మర్ లిమిటెడ్' పేరిట జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసిన విషయం విదితమే. దీంట్లో ఇరు సంస్థకు 43.97 శాతం వాటాలున్నాయి. తమ వాటాల విక్రయం వల్ల 2.5-3 బిలియన్ డాలర్లు సమీకరించాలని అదానీగ్రూప్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఇప్పటికే పలు కంపెనీలతో చర్చలు ప్రారంభించినట్లు సమాచారం. ఈ నెలాఖరు వరకు ఒప్పందం ఖరారయ్యే అవకాశం ఉన్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు వెల్లడించారు. పోర్టుల నుంచి ఇంధనం వరకు వివిధ రంగాల్లోకి అదానీ గ్రూప్ విస్తరించి ఉన్న విషయం విదితమే. అయితే ఎఫ్‌ఎంసిజి నుంచి వైదొలగి కేవలం ఇన్‌ఫ్రా వంటి కీలక రంగాలపై దృష్టి కేంద్రీకరించే యోచనలో అదానీ గ్రూప్‌ఉన్నట్లు తెలిసింది. అదానీ విల్మర్ నుంచి నిష్క్రమించడం వల్ల వచ్చే నిధులను ఈ గ్రూప్ ఇతర వ్యాపారాల్లో ఇన్వెస్ట్ చేయనున్నట్లు తెలుస్తోంది. భారత వంట నూనెల మార్కెట్‌లో అదానీ విల్మర్‌కు గణనీయ వాటా ఉన్న విషయం విదితమే. ఫార్చ్యూన్‌బ్రాండ్ పేరిట వంట నూనెలు సహా ప్యాకేజ్డ్ వంట సరకులను ఈ కంపెనీ విక్రయిస్తోంది. క్రితం ఆర్థిక సంవత్సరంలో ఈ కంపెనీ రూ.55,262 కోట్ల ఆదాయంపై రూ.607 కోట్ల నికరలాభాలను నమోదుచేసింది. అదానీ విల్మర్ షేరు విలువ సోమవారం 0.98శాతం నష్టపోయి రూ.314.30 వద్ద కొనసాగింది.




# ప్రొటీయన్ ఈగవ్ టెక్ ఐపిఒ షురూ

**న్యూఢిల్లీ, నవంబరు 6:** ఇ-గవర్నెన్స్ సేవలు అందించే 'ప్రొటీయన్ ఈగవ్ టెక్నాలజీ' ఐపిఒ సోమవారం ప్రారంభమైంది. ఈ నెల 8వ తేదీ వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు., రూ.490 కోట్ల సమీకరణ లక్ష్యంతో ఈ కంపెనీ ఐపిఒకి వచ్చింది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి ఇప్పటికే రూ.143 కోట్లు సమీకరించింది. ఈ ఐపిఒలో ఒక్కో షేరు ధర శ్రేణిని రూ.752-792గా నిర్ణయించింది. ఇన్వెస్టర్లు కనీసం 18 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఈ లెక్కన గరిష్ట ధర వద్ద రూ.14,256 పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ప్రొటీయన్ ఈగవ్ పబ్లిక్‌ఇష్యూలో ఎలాంటి కొత్త షేర్లను జారీచేయడం లేదు. పూర్తిగా 'ఆఫర్ ఫర్ సేల్' ప్రాతిపదికన జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఐపిఒ ద్వారా సమకూరిన నిధులు, షేర్లను విక్రయించనున్న ప్రమోటర్లు, వాటాదారులకు చెందనున్నాయి. మొత్తం 61.91 లక్షల ఈక్విటీ షేర్లను ఒఎఫ్‌ఎస్‌ద్వారా విక్రయిస్తున్నారు. తొలుత 1.28 కోట్ల షేర్లు విక్రయించాలనుకున్నారు. కానీ తర్వాత ప్రణాళికల్లో మార్పులు చేశారు. కంపెనీలో అర్హత గల ఉద్యోగుల కోసం 1.5 లక్షల షేర్లను ప్రత్యేకంగా రిజర్వ్ చేశారు. వారికి ఒక్కోషేరుపై రూ.75 డిస్కౌంట్ లభించనుంది. అలాగే 'క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల' కోసం గరిష్టంగా 50శాతం, రిటైల్‌ఇన్వెస్టర్లకు 35శాతం, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15శాతం షేర్లను కేటాయించారు. ప్రొటీయన్ ఈగవ్ టెక్నాలజీస్ భారత్‌లోని కీలక ఐటి ఆధారిత సొల్యూషన్ కంపెనీలలోఒకటి. ఇది క్లిష్టమైన గ్రీన్‌ఫీల్డ్ టెక్నాలజీ సొల్యూషన్‌లను రూపొందించడం,అభివృద్ధి చేయడం, అమలుచేయడంలో నిమగ్నమై ఉంది. ఈ కంపెనీ ప్రభుత్వ సమన్వయంతో పనిచేస్తోంది. డిజిటల్ పబ్లిక్‌ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను రూపొందించడంలో, వినూత్న పౌర-కేంద్రీకృత ఇ-గవర్నెన్స్ పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఈ కంపెనీకి విస్తృతమైన అనుభవం ఉంది. 1995లో డిపాజిటరీ ప్రారంభమైన ఈ కంపెనీ, భారత్ కేపిటల్‌మార్కెట్ అభివృద్ధికి కీలకజాతీయ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసింది. ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఈక్విరస్ కేపిటల్, ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్, నొమురా ఫైనాన్షియల్ అడ్వైజరీ సెక్యూరిటీస్ ఈ ఐపిఒకి బుక్‌రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇ సూచీల్లో ఈషేర్లు ఈ నెల17న లిస్ట్‌కానున్నాయి.








VENKATARAMANA MOTORS: Gachibowli: 7506025311, Ecil, Kushaiguda: 7506025339, Vanastalipuram: 7506025358, Jubilee Hills: 8879334329, Kukatpally: 8879221046, Vikarabad, Tandur: 8879208240.
MALIK CARS: Malakpet: 7506025166, Himayathnagar: 7506025158, Bowenpally: 7506025486.
PRATHAMMALIK AUTOMATRIX: Banjara Hills: 8291058022, Boduppal: 9000979494, Financial District (Near Q City): 9167090503.
TEJASWI AUTOMOBILES: Hi Tech City, Madhapur, Sangareddy, Siddipet, Zaheerabad: 7506025271, Tolichowki: 8879186915.
JASPER INDUSTRIES: SD Road, Secunderabad: 9619024718, Narsingi: 8879152707, Chandrayangutta: 9167450755.
SELECT CARS: Nagole: 7506025176, Chandanagar: 7506025180, Begumpet: 7506025220, Bachupally: 9167413840, Karmanghat: 9619083948.
ORANGE AUTO: Kharkana, Medak: 7506025493, Attapur: 9167473372, Erragadda:7506025174, Medchal: 8291244717.
Service: Kondapur, ECIL, Tolichowki, Bowenpally, Hi-tech City, Sangareddy, Zaheerabad, Siddipet, Sanathnagar, Uppal, Kompally, Tadbund, Secunderabad, Hafeezpet.

Terms and conditions apply. *Benefits up to differs from model to model and is inclusive of consumer offer, offer valid till 30 NOV'23, exchange bonus and maximum corporate offer. ^Warranty cover for 3 years/ 1 Lakh km, whichever ends earlier. Images and illustrations are indicative and for information purposes only. All features/specifications are not available in all variants and may vary for different variants. Specifications/features are subject to change without prior information. Colours may vary due to printing limitations. Local taxes and octroi extra. *Lower EMI would only be if existing car is traded for new car and is the value given by our channel partner if agreed by the customer is used as a downpayment for new car purchase, thereby reducing the loan amount and hence EMI. ***Fair Value is a value as determined by our channel partner through a free & fair assessment of existing car given for evaluation.** The price offered is dependent on multiple factors such as condition of existing car, age, mileage, color, market dynamics, statutory taxes etc. | Punch Pure Petrol ex showroom New Delhi. 12041810


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.